Volume II

No. 2

5th March, 1963.

(Tuesday)

14th Phalguna, 1884 S. E.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Contents

	PAGES
Oral Answers to Questions ...	205—241
Business of the House. ...	241—242
Annual Financial Statement (Budget) for the year 1963-64: Voting of Demands for Grants: ...	
Demand No. I—Land Revenue—Rs. 91,93,000 ...	
Demand No. X—District Administration and Miscellaneous—Rs. 5,32,17,000 ...	
Demand No. XLII—Compensation to Zamindars—Rs. 1,55,41,000. (Not concluded) ...	242—302

PRINTED BY B. V. R. BALREDDY & Co., SECUNDERABAD,
FOR THE DIRECTOR, GOVT. PRINTING PRESS, HYDERABAD-A. P.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT.

Twenty-second day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 5th March, 1963.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

COMPLAINT AGAINST THE VILLAGE PATWARI MALAKALAPALLI

1263—

*174 (2335) *Q.: Sri P. Satyanarayana (Palvancha):*— Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether the Government have been in the receipt of the application submitted during December, 1961, by the Harijan ryots of Malakalapalli village, Kothagudem taluk, Khammam district regarding the irregular action on the part of the village patwari ;

(b) Whether it is a fact that even though the said Harijan ryots who did podu cultivation, paid the land revenue assessment to village patwari, receipts have not been issued to them ;

(c) whether pattas have been sanctioned to the said Harijan ryots who submitted the applications requesting for the lands under their cultivation ; and

(d) whether Government have held any enquiry into the conduct of the said patwari and awarded any punishment to him ?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) :-

(a) Yes. Sir, a complaint has been received by the Tahasildar, Kothagudem.

(b) and (d) The matter is under enquiry before the Revenue Divisional Officer, Kothagudem.

(c) Not yet, Sir.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డి పాలెం); ఈ కంప్లైయింట్స్ 1961 లో ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇంతవరకు విచారణ పూర్తికాకపోవటానికి కారణమేమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : ఎంక్వయిరీ చేశారుగాని పూర్తిగా సమగ్రమైన రిపోర్టు ఆర్. డి. ఓ. పంపలేదు. జరిగిన ఎంక్వయిరీ సమగ్రంగా లేదని, తిరిగి ఎంక్వయిరీ చేసి సమగ్రమైన రిపోర్టు పంపమని కలెక్టరు కోరగా ఆర్. డి. ఓ. తిరిగి ఎంక్వయిరీకి వెళ్ళినప్పుడు కంప్లయినెంట్స్ వచ్చి సాక్ష్యమివ్వలేదు. అసలు ధరఖాస్తు ఏమీ ఇవ్వలేదని చెప్పటం జరిగింది.

శ్రీ పి. సత్యనారాయణ : మొదట ఎంక్వయిరీ జరిగిన తర్వాత 15, 20 రోజులపాటు ఆ పట్వారీని సస్పెండ్ చేసి తిరిగి పనిలోకి తీసుకొన్న విషయం వాస్తవమేనా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : ఆ సమాచారం లేదు. మొదట ఎంక్వయిరీ చేసినారు. ఆ ఎంక్వయిరీ సమగ్రంగా లేదని కలెక్టరు భావించి పరిశీలించవలసిందిగా ఆర్. డి. ఓ. ను కోరటం జరిగింది.

శ్రీ ఎస్. వేమయ్య: ఆ ఇరెగ్యులారిటీస్ ఏ స్వభావము కలిగినవి ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి: వసూలు చేసిన లాండ్ రెవిన్యూకు ప్రింటెడ్ రశీదులు ఇవ్వలేదని అన్నారు. పట్వారీని అడిగితే ఒకసారి "నా దగ్గర అచ్చు రశీదులు లేనందువల్ల ఇవ్వలే" దని అన్నారు. మరల ఆర్. డి. ఓ. ఎంక్వయిరీకి వెళ్ళినపుడు కంప్లయినెంట్స్ "మాకు అతనిమీద ఏమీ కంప్లైయింట్ లేదని" చెప్పినారు.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ): అదనంగా శిస్తు వసూలు చేసిన వాటికి సక్రమంగా రశీదులు ఇవ్వటం లేదని ప్రభుత్వ దృష్టికి తెచ్చినపుడు ఎంక్వయిరీ పేరుతో సంవత్సరాల తరబడి ఆలస్యంజరుగుతున్నది. అవి ప్రూవ్ అయితే, ఆ గ్రామాధికారుల మీద చర్య తీసుకొనే అధికారం ఆర్. డి. ఓ కు ఉంది. కాబట్టి అవి ప్రూవ్ అయితే వెంటనే ఆ గ్రామ కరణం మీద ఆర్. డి. ఓ చర్యలు తీసుకోటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : తప్పకుండా ప్రయత్నం చేస్తాము. గౌరవ సభ్యులు ఒక విషయం నా దృష్టికి తీసుక వచ్చారు. వారు చెప్పినప్పుడు నేను రిపోర్టు తెప్పించుకొని పరిశీలించాను. దాదాపు 110 పేజీల రిపోర్టు ఆర్. డి. ఓ నుండి పి. ఎ. టు కలెక్టరు నుండి వచ్చింది. ఎంక్వయిరీ రిపోర్టు పంపినారుగాని, సక్రమంగా యాక్షన్ తీసుకోలేదు. నేను నిన్ననే వారికి వ్రాసి పంపించటం జరిగింది. 110 పేజీల రిపోర్టు పంపినారుగాని, అందులో ఫలానా యాక్షన్ తీసుకొన్నట్లు లేదు; ఆర్. డి. ఓ. ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? ఆర్. డి. ఓ. యొక్క explanation call for చేయవలసిందిగా నేను నిన్ననే వ్రాసి పంపించటం జరిగింది.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు) : అక్కడి పట్వారి ప్రభుత్వ భూములు ఇతరులకు అమ్మి, ఆ భూములలో పూర్వంనుండి సాగుచేస్తున్నవారిని బేదఖలు చేయించటం లాంటి సంఘటనలు జరుగుతున్నవి. అవి కొంతవరకు రుజువు చేయబడినవి. ఆ ఇన్ఫర్మేషన్ మంత్రిగారి దృష్టికి వచ్చిందా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి: ఆ ఇన్ఫర్మేషన్ లేదండి. అది ట్రయిబల్ విలేజ్. మొదట ట్రయిబల్స్ అందరికి యిచ్చిన తర్వాత (ట్రయిబల్స్ అందరూ ఎగ్జాస్ట్ అయిన తర్వాత) హరిజనులకు గాని, తదితరులకుగాని ఇవ్వటం జరుగుతుంది. ఇక భూమి ఇవ్వవలసిన ట్రయిబల్స్ ఎవరూ అక్కడ లేరని డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ చెప్పిన తర్వాత హరిజనులకు ఇచ్చే ప్రశ్న ఉద్భవిస్తుంది.

శ్రీ ఎం. పిచ్చయ్య (పాయకరావు పేట) ; ఆ భూములు సాగుచేస్తున్నవారికి ఆ భూమిలో తాత్కాలిక సాగు హక్కు లేదనే నెపంతో నోటి దగ్గరకు వచ్చిన పైర్లు గొడ్లచేత మేపించటం, కోసివేయటం జరుగుతున్నది. తాత్కాలిక హక్కు లేకుండా సాగు చేయటం పొరపాటనుకోండి. అందుకు పెనాల్టి వేయాలిగాని, చేతికి వచ్చిన పంటలో పశువులను మేపించటం, కోసివేయటం లాంటి పద్ధతులు సరైనవి కావని ప్రభుత్వం గుర్తిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి : పైరులు పశువులచేత మేపించమని ప్రభుత్వం ఆర్డర్ ఇవ్వలేదు. Illegal గా cultivate చేస్తే పెనాల్టీస్ విధిస్తుందిగాని పైరులు గొడ్లచేత మేపించమని గాని, కోసివేయమని గాని ప్రభుత్వం ఉత్తరువు ఇవ్వలేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి (భువనగిరి) : అధ్యక్షా, గ్రామాధికారులకు ప్రభుత్వము ఇంతవరకు ప్రింటెడ్ రశీదులు ఎందుకు సప్లయి చేయలేదో చెబుతారా?

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి : కావలసినన్ని ప్రింటెడ్ రశీదులు గవర్నమెంట్ సప్లయిచేసింది. ఎక్కడైనా తక్కువైతే, కలెక్టరులే ప్రింటుచేయించి గ్రామాధికారులకు ఇవ్వవలసిందిగా కలెక్టర్సుకు ఉత్తరువు చేయబడింది. ప్రింటెడ్ రశీదులు ఇవ్వని గ్రామాధికారులపైన తగిన చర్యలు తీసుకోవలసిందిగాకూడ ఆదేశాలివ్వబడినవి.

శ్రీ కె. గోవిందరావు : శ్రీకాకుళంజిల్లాలో కొన్ని గ్రామాలలో విలేజ్ ఆఫీసర్స్ ఎంబిజల్ మెంట్ చేశారన్నది బాగా రుజువైన తర్వాతకూడ వారిపైన ఏ చర్యా తీసుకోలేదు. ఎంబెజల్ మెంట్ జరిగి ఆరునెలలైనా చర్య తీసుకోకపోతే వారికి యీ ప్రభుత్వమంటే భయమెట్లా కలుగుతుంది?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అది ప్రత్యేకంగా ఏ గ్రామానికి సంబంధించిందో నాకు అర్థంకాలేదు. ఆ కేసులు గవర్నమెంట్ దగ్గరకు రావలసిన అవసరం లేదు. కలెక్టర్, ఆర్. డి. ఓ లే వారిపైన తగు చర్యలు తీసుకొనే అధికారం ఉంది.

The Collector is the final authority in the matter of appeals. If the Collector does not take action in the matter, it will come to the Government and the Government will take proper action in the matter.

Sri A. Venkateswara Rao (Narsampet) :— Is the R. D. O. competent to dismiss the Patwari. Why he has not taken action in the matter? Instead, he has sent proposals to the Collector.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అదే కలెక్టర్ అడుగుతున్నాడు. Prima facie ఉన్నదా, ఏవైనా ఎలిగేషన్స్ ఉన్నవా? ఏవైనా ప్రూవ్ అయినవా? అని కలెక్టర్ అడిగి, ఆర్. డి. ఓ ను తిరిగి ఎంక్వయిరీ చేయమన్నాడు.

REGROUPING OF THE VILLAGES

1264—

* 2089 *Q.: Sri P. Rajagopal Naidu (Narayankhed) [Put by Sri Ramachandra Rao Deshpande]:*— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Government had undertaken the regrouping of the villages; and

(b) if so, the object of regrouping the villages?

Sri N. Ramachandra Reddy :— *(a) and (b)* Government have not yet taken any decision in the matter.

శ్రీ ఎస్. వేమయ్య : గ్రామాలను రి-గ్రూపింగ్ చేసే విషయంలో ప్రభుత్వం ఎంతకాలంలో నిర్ణయం తీసుకొంటుంది? గ్రామాలను రి-గ్రూపింగ్ చేసి గ్రామాధికారులకు జీతాలు పెంచటానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఉన్నితన్ కమిటీ రిపోర్టు సమర్పించిన తర్వాత ప్రభుత్వం ఆలోచన చేసింది. వారికి కొంత interim relief ఇవ్వటం జరిగింది. తర్వాత జనరల్ ఎలక్షన్స్ వచ్చాయి; ఇప్పుడు ఎమర్జెన్సీ పరిస్థితులు రావటంవల్ల కొంతకాలంవరకు అది డిఫర్ చేయబడింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : ఈ రి-గ్రూపింగ్ ఏ బేసిస్‌మీద చేయాలనుకొంటున్నారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఉన్నితన్‌కమిటీ రిపోర్టు నేను పూర్తిగా స్టడీ చేయలేదు. అయితే ముందు 1957 లో వేయబడిన అనంతరామన్ కమిటీవారు (విలేజ్ ఆఫీసర్స్ ఎంక్వయిరీ కమిటీవారు) కొన్ని ప్రాతిపదికలమీద గ్రూపింగ్ జరగాలని రిపోర్టు ఇవ్వటం జరిగింది.

The optimum size of the village may be fixed at 8 square miles or a beriz of 5000 in respect of dry areas and 5 square miles or a beriz of 30000 in respect of wet areas. అని అనంతరామన్ కమిటీవారు రిపోర్టు ఇచ్చారు.

శ్రీ ఎస్. వేమయ్య : కొన్నిచోట్ల రి-గ్రూపింగ్ కార్యక్రమం ప్రారంభించారు. క్రిందినుండి రిపోర్ట్సు కాల్ ఫర్ చేశారు. లోయర్ లెవెల్‌నుండి రిపోర్టు తెప్పించడం జరిగింది.

Sri N. Ramachandra Reddy : But all the reports from down below—they are part and parcel of the Unnithan Committee.

శ్రీ టి. పాపారావు (నాగరికటకం) : ఆయకట్టుబట్టి రి-గ్రూపింగ్ చేస్తే కొన్ని చోట్ల ఎక్కువ విలేజస్ కలిసిపోతాయి. కొన్నిచోట్ల జనాభా ఎక్కువవుతుంది. జనాభా ప్రాతిపదికబట్టి రి-గ్రూపింగ్ చేస్తారా ? ఆయకట్టుబట్టి రి-గ్రూపింగ్ చేస్తారా ? ఏ ప్రాతిపదికబట్టి చేస్తారు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అవన్నీ ఆలోచనలో ఉన్నవి.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : రి-గ్రూపింగ్ ప్రపోజల్స్ డిఫర్ చేయటం జరిగిందని చెప్పారు. ఎంతకాలంవరకు డిఫర్ చేయటం జరిగింది ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ఎమర్జెన్సీ పరిస్థితు లున్నంతవరకు.

Soon after the emergency is over - as long as the emergency continues.

శ్రీ కె. పున్నయ్య (పొందూరు) : Re-grouping proposal take up చేయవద్దని village officers ప్రభుత్వానికి తెలియజేసారా ? ఆ విషయం ప్రభుత్వం పరిశీలన చేసినదా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : ఇవన్నీ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) : అనంతరామన్ గారి report తరువాత మునసబు కరణాలకు జీతాలు హెచ్చించారు. తలవరికి 5 రూపాయలు మునసబుకు 8 రూపాయలు కరణానికి 10 రూపాయలు యిచ్చారు. మా జిల్లాలో అయిదారు తాలూకాలలో ఆ విధంగా జరుగుతున్నది. బొబ్బిలితాలూకాలో మునసబు కరణం ఒకరే చేస్తున్నారు. Truine officer అంటారు, అతనికి 8 రూపాయలు యిస్తున్నారు. వాళ్ళు సంవత్సరమునుంచి ఆందోళన చేస్తున్నారు. 8 రూపాయలు మాకు వస్తున్నాయి. కరణము, మునసబు ఒకరమే చేస్తున్నాము. 10 రూపాయలు రావాలని మాకు rules లోనే ఉన్నది. మాకు యిప్పిస్తారా అంటున్నారు. అందుకు ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటుందా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి : అనంతరామన్ కమిటీ report తరువాత యివ్వలేదు. ఉన్నితన్ కమిటీ report తరువాత యిచ్చాము. ఇప్పుడు వారు చెప్పినదానికి clarification కూడ యివ్వడం జరిగింది. రెండు ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ ఏదో ఒక ఉద్యోగము ననుసరించి interim relief యివ్వడం జరుగుతుంది గాని రెండు ఉద్యోగాలకు interim relief యివ్వడం జరగదు అని మనవిచేస్తున్నాను. అది clarification కూడ యివ్వడం జరిగింది.

UNINHABITED VILLAGES

1265—

*2090 Q—*Sri P. Rajagopal Naidu [Put by Sri Ramachandra Rao Dehpande]:* Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Government issued orders to remove the names of uninhabited villages from the list of the villages in the District; and

(b) if not, the reasons therefor?

Sri N. Ramachandra Reddy: (a) The answer is in the negative.

(b) The necessity for such a course of action did not arise.

Sri Ramachandra Rao Deshpande: What is the total number of villages uninhabited–the number of uninhabited villages?

Sri N. Ramachandra Reddy: A separate question may be put, Sir.

BANJAR LAND IN VAYALPAD TALUK

1266—

*2162 Q—*Sri N. Amarnath Reddy [Put by Sri Bh. Nagabhushana Rao (Warangal)]:* Will the hon. Minister for Revenue be pleased to state:

(a) how many acres of banjar lands is still left in Vayalpad taluk, Chittor district for giving pattas to landless poor: and

(b) the steps taken by the Government for their distribution?

Sri N. Ramachandra Reddy: (a) Acres 5,480·66.

(b) In accordance with the present assignment policy of Government all assignments are generally banned. Hence the question of distribution of the extent shown in (a) above does not arise now.

ఒక గౌరవ సభ్యుడు : సాగు చేయకుండా ఉండే బంజరు భూములను సైనికులకు reserve చేసి మిగతా భూములు పట్టాలు యిచ్చేదానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ? G. O.ను మార్పించే దానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి : దానిని మార్పించడానికి ప్రభుత్వం యిప్పుడు ఏమీ ఆలోచన చెయడంలేదు. కాని సేద్యం చేసుకోవడంలో ఏమీ యిబ్బందులు రావడంలేదు. ఎవరినీ తొలగించడం లేదు. సేద్యం సక్రమంగా చేసికుంటున్నారు. కనుక ప్రస్తుతం వచ్చిన యిబ్బంది ఏమీ లేదు.

శ్రీ ఎమ్. పిచ్చయ్య : కృష్ణా బ్యారేజి భూములు యిప్పటికి B ఫారాలు ఉన్నటువంటి భూములను ఏ పరిస్థితులలో కూడ జవాన్స్‌కు యివ్వడం జరగదని ఆర్థిక మంత్రిగారు గత సమావేశంలో తెలవిచ్చారు. ఆలాంటి భూములు 1962–63 సంవత్సరం ముగిసే లోపల nominal market rateకు సాగుదారులకు అమ్మడంలో ప్రభుత్వానికి ఉన్నటువంటి యిబ్బంది ఏమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : కృష్ణా బ్యారేజి విషయంలో కొన్ని relaxations ఇవ్వడం జరిగింది. నేను యిచ్చిన speechలో ఆ details అన్నీ mention చేయడం జరిగింది. Assignmentకు ఏవి ban చేసినారో, ఎక్కడెక్కడ మినహాయింపులు జరిగినాయో ఆ వివరాలన్నీ దానిలో యివ్వడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) : మంత్రిగారు చెపుతూ సాగుచేసుకుంటున్నారు. వారికి ఏమీ యిబ్బంది లేదు. చేసుకుంటూ ఉండవచ్చునన్నారు. సైనికులకు యివ్వాలనే టటువంటి ప్రభుత్వ ఉత్తరువుల ద్వారాగాని అది వరకు ఉన్నటువంటి ban వల్లగాని యిప్పుడు అనేకచోట్ల evictions penalties వస్తున్నాయి. బహుశః వారు మహాసభలో జరిపిన తీర్మానాలు, మెమొరాండములుకూడ ప్రభుత్వానికివచ్చి ఉంటాయి. కనీసం సాగుచేసేటటువంటి భూముల విషయంలో eviction లేకుండా penalties లేకుండా సాగును అట్లాగే కొనసాగించడానికి ప్రత్యేకమైన ఉత్తరువు ఏమైనా ప్రభుత్వం పంపిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Evictions, Penalties objectionable lands పైని ఉంటాయి. unobjectionable lands వారు సేద్యం చేసుకున్నట్లయితే వాటిపైన penaltiesకు, evictionకు అవకాశం ఉండదు.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (గూటి) : రాజకీయ బాధితులు యిచ్చిన applications యింతకు ముందువి consider చేస్తాము అన్నారు. ఆలాగే అనేక మంది గత 5 ఏండ్లుగా 8 ఏండ్లుగా సంవత్సరంనుంచి యిచ్చిన applications, శివాయిజమా భూములు సాగుచేసుకుంటున్నవారు యిచ్చిన applications consider చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇదివరకు చాల disposal జరిగినాయి. కొన్ని ఉన్నాయి. ఈలోగా ban ఉండడంనుంచి కొంత పంపిణీ జరుగలేదు. వాళ్ళు సేద్యం చేసుకుంటూనే ఉన్నారు. ఇప్పుడు పట్టాలు యిచ్చే విషయం ఉద్భవించదు. Ban remove చేసిన తరువాత పట్టాలు యివ్వడం జరుగుతుంది.

SHIFTING OF CHINTAPALLI BLOCK HEADQUARTERS TO NAMPALLI

1267—

*1255 (2226) Q—*Sri P. Parvatha Reddy (Peddavoora)*: Will the hon. Minister for Planning be pleased to state:

(a) whether it is a fact that the Chintapalli Panchayat Samithi, Deverkonda taluk, Nalgonda District passed a resolution in favour of shifting of the headquarters of the said Block to Nampalli and sent it to Government;

(b) if so, the reason why it has not been shifted so far;

(c) whether the construction of Panchayat Samithi buildings has been held up because of the intended transfer to Nampalli; and

(d) the reason why the Government buildings have not been constructed in Chintapalli Block as has been done in the other Blocks?

The Minister for Planning (Dr. M. Chenna Reddy): (a) Yes Sir.

(b) The proposal was not accepted as the conditions laid down for shifting were not satisfied.

(c) Pending a decision on the proposal, the work was held up.

(d) The Samithi did not utilise the funds given for this purpose even within the extended period of operation of the Block.

ఎ) అవునండి.

బి) కార్యాలయాన్ని మార్చడానికిగాను విధించిన షరతులను నెరవేర్చని కారణంగా ఆ ప్రతిపాదనకు ఆమోదించడం జరిగింది.

సి) ఈ ప్రతిపాదనను గురించిన నిర్ణయం pendingలో ఉన్న కారణంగా భవనాల పని ఆపివేయబడింది.

డి) ఇందుకోసం యివ్వబడిన నిధులను Block కార్యకలాపాల తాలుకు పొడిగించబడిన కాలంలో సమితి వినియోగించలేక పోయిడిది.

శ్రీ పి. పర్వతరెడ్డి: షరతులు చెల్లించని కారణంగానే అని చెప్పారు. షరతులు ఏమి పెట్టారు? మార్చక పోవడానికి కారణం ఏమిటి ?

డా. ఎమ్. చెన్నారెడ్డి. షరతులు ఏ చోటనైనా ఒకవేళ గవర్నమెంటు acquisition చేసుకొని భూమి సిద్ధంగా ఉండక పని contractorsకు ఒప్పగింపబడితే అటువంటప్పుడు Block headquarters మార్చే సమస్య ప్రభుత్వం అంగీకరించదు. ఆ విధంగా బ్లాకులో భూమి నిర్ణయం జరగడం, Contractorకు పని ఒప్పగించిన తరువాత పంచాయితీ సమితివారు తమ అభిప్రాయాన్ని మార్చడంవల్ల ప్రభుత్వం 1960లో అంగీకరించ లేదు.

RE-ALLOCATION OF PLAN AMOUNTS FOR 1962-63

1268—

*2352 *Q.—Sri S. Vemayya* :—Will the hon. Minister for Planning be pleased to state :

whether it is a fact that there are proposals now with the Government to re-allocate the allotments already made for the year 1962-63 in the Planning under various Heads?

Dr. M. Chenna Reddy :— Yes, Sir.

శ్రీ ఎస్. వేమయ్య : Allocations ఏ విధంగా ఉన్నాయి ?

డా. ఎమ్. చెన్నారెడ్డి : Allocations లో కొంత readjustment National emergency రాకపూర్వం కూడ year after year allocations లో కొన్ని changes — departmental demands యొక్క precious ను బట్టి, priorities ను బట్టి change చేసుకునేటటువంటి పద్ధతి జరిగింది. ఈ సంవత్సరం emergency వల్ల మార్పులు, తగ్గించుకోవనసిన అగత్యం పడకుండా మొదలు అనుకున్నటువంటి planning తాలుకు మొత్తం షుమారు రు. 50,50,73,00.000 ఈ సంవత్సరం ప్లానింగ్ కోటా ఆ విధంగానే ఉంచబడ్డది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : ceiling quota ను పెంచినట్లుగా మంత్రిగారు చెప్తున్నారు. Social Welfare Department కు సంబంధించినంతవరకు కొన్ని cut చేసినట్లుగా చెప్పడం జరిగింది. cut చేస్తే ఎంత cut చేశారు?

డా. ఎమ్, చెన్నారెడ్డి : ఈ సంవత్సరం వరకు annual planning ceiling గురించి నేను యిప్పుడు మనవి చేశాను. Total annual ceiling వరకు 50.73 వరకు పెరిగింది. అది తగ్గించబడలేదు. ప్రతి department లో కొంత readjustment జరిగింది. వారు ప్రత్యేకంగా ఏ పద్దును గురించి అడుగుతున్నారో నేను చెప్పలేనుగాని Social Welfare కు 13.22 lakhs ఉంటే 9.68 lakhs చేయబడింది. అది నిజం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Industries, Agriculture మొదలైనవి 5,6 ఉన్నాయి. వేటిల్లో మార్పు చేశారో చెప్పగలరా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి : 62-63 వరకు Agriculture లో 641.77 lakhs కు బదులు 585.91 lakhs చేయడం జరిగింది.

Cooperation Rs. 605 lakhs బదులు Rs. 889 lakhs Irrigation projects Rs. 21crores 441 lakhs బదులు Rs. 23·54 lakhs హెచ్చించబడ్డది.

Industries లో Rs. 478 lakhs బదులు Rs. 343 lakhs చేయబడ్డది.

Road Transport లో Rs. 276 lakhs బదులు Rs. 315 lakhs చేయబడ్డది.

Education, Social Welfare అన్ని కలసి Rs. 808 lakhs. Rs. 840 lakhs చేయబడ్డది.

Statistics including Agriculture, Assistance, Zilla Parishad Panchayat Samithi యివన్నీ Rs. 41·95 lakhs ఉంటే Rs. 40·29 lakhs చేయబడ్డది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మంత్రిగారు చదివిన సమాధానమును బట్టి ప్రధానంగా పరిశ్రమలకు ఎక్కువగా తగ్గించినట్లు కనబడుతున్నది. అదేవిధంగా సోషల్ వెల్ ఫేర్ పద్దులో హాన్ స్టైట్స్ కొరకు కేటాయింపు కూడ తగ్గించబడినట్లు తెలుస్తున్నది. ఈ రెండు కూడ చాలా ముఖ్యమైనవి, అవసరమైనవి. ప్రభుత్వం అవసరం కాదని యీ విధంగా తగ్గించినదా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఇవి ముఖ్యమైనవి కాదనడంలేదు. కాని, అంతకుముందు ఎస్టిమేట్సు తయారయి సిద్ధంగానున్న స్కీములు కొన్ని వున్నాయి. వాటిని పూర్తి చేసే నిమిత్తం యీ సంవత్సరం వీటిలో కొంత తగ్గింపులు జరిగాయి. Absolute గా వీటికి ప్రయారిటీ లేదని కాదు, రెలెటివ్ ప్రియారిటి పరిస్థితులను బట్టి యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య : అసలు మనం పరిశ్రమల కొరకు కేటాయించిందే చాలా తక్కువ. అందులో నుండి ఒకేసారి 1 తగ్గించడం వలన దానిని తిరిగి పూడ్చుకోగలగడం అసంభవ మవుతుంది. పరిశ్రమల పద్దులో ఏ ఐటమ్స్ క్రింద యీ తగ్గింపు జరిగిందో మంత్రిగారు వివరంగా చెబుతారా ?

డా॥ యం. చెన్నారెడ్డి : లార్జ్ స్కేల్ ఇండస్ట్రీస్, మీడియం స్కేల్, ఇండస్ట్రీస్ కు సంబంధించి 232 లక్షలకు 138 లక్షలు చేయడం జరిగింది, లార్జి స్కేల్ ఇండస్ట్రీస్ కు సంబంధించి యీ సంవత్సరం ఎక్కువ డబ్బు కేటాయించ వలసిన అవసరం లేనందువలన దానిని మార్చి వేరే ఐటమ్స్ క్రిందకు మార్చడం జరిగింది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : కొన్ని పద్దులకు సంబంధించి తగ్గింపులు జరిగినట్లు మంత్రిగారు చెప్పారు. ప్లాను సీలింగులో ఏ సంవత్సరానికి ఎంత ఖర్చు పెట్టేది మొదటే నిర్ణయం అయిపోతుంది గదా. అటువంటప్పుడు యీ విధంగా ఆ సీలింగులో హెచ్చుతగ్గులు జరుగుతూ వుండవచ్చునా ?

డా॥ యం. చెన్నారెడ్డి : ఆయా సెక్టర్సులో యీ విధమైన మార్పులు అప్పుడప్పుడు అవసరమవుతూ వుంటాయి. ఎలక్ట్రిసిటీలో గాని, యితరంగా జనరేషన్ ఆఫ్ పవర్ కు సంబంధించిగాని యీవిధమైన మార్పులు అప్పుడప్పుడు సంభవమవుతూవుంటుంది. ఎంత మార్పువచ్చినప్పటికి, జనరల్ ప్రపోర్షన్ మాత్రం maintain చేస్తూ వుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ : వెనుకబడిన జాతుల అభివృద్ధికి, సంఘములో నున్న అసమానతని తగ్గించడానికి గాను ఎక్కువగా ఖర్చు పెట్టవలయునని ప్రణాళికలో రచించుకున్నాం. అదేవిధంగా పరిశ్రమల అధివృద్ధి విషయం కూడ. మరి, ఆచరణలో యీ విధంగా చేయడం ప్రణాళికలో మనం రచించుకున్న ఫిలాసఫీకి సోషలిస్టు తరహా సమాజ స్థాపన సూత్రానికే విరుద్ధముగా, దెబ్బకలిగించే విధముగా నున్నదిగదా. ఈ విషయమై ప్రభుత్వం తిరిగి ఆలోచిస్తుందా ?

డా॥ యం. చెన్నారెడ్డి : అంత ఆందోళన కలిగించే ధోరణిలో ఏమీ యీ తగ్గింపులు జరగలేదని మనవి జేస్తున్నాము. వీరి అభివృద్ధికి యితర రంగాలలో కూడ అనేక విధాలుగ కృషి జరుగుతున్నది.

శ్రీ యన్. ఆర్. దాట్ల (అత్తిలి) : ఎలక్ట్రిసిటీ పద్దులో తగ్గించడం జరిగిందా హెచ్చించడం జరిగిందా ? అయితే ఎంత ?

డా॥ యం. చెన్నారెడ్డి : 909 లక్షల నుండి 1026 లక్షలకు పెంచడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : పరిశ్రమలకు సంబంధిచి 478 లక్షల నుండి 130 లక్షలకు ఒక్కసారి తగ్గించి వేస్తే దానిని వచ్చే సంవత్సరం మనమేవిధంగా పూర్తి చేసుకోగలము. అసలు పరిశ్రమలలో ఏ ఐటమ్స్ క్రింద యీ తగ్గింపులు జరిగాయో మంత్రిగారు వివరంగా చెప్పగలరా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఇప్పటికే నేను చాలా వివరాలు యిచ్చాను. ఇంకా పరిశ్రమలకు సంబంధించి వారికి వివరాలు కావలయునంటే పరిశ్రమల పద్దు వచ్చినపుడు చర్చలో అడిగినా, లేక ప్రశ్న రూపంగానే మరల అడిగినా యివ్వడానికి అవకాశముంటుందని మనవి జేస్తున్నాను.

శ్రీ బి. శ్రీ రామమూర్తి : వ్యవసాయానికి సంబంధించి 641 నుండి 548 లక్షలకు తగ్గించారు. దేశంలో యీనాడున్న ఆత్యవసర పరిస్థితిలో, అధికోత్పత్తి ఎంతో అవసరమైన యీ తరుణములో, ఎందువలన యీ విధంగా చేశారు ? దీనికి ప్రత్యేక కారణాలేమైనా వున్నాయా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : కొన్నిస్కీమ్సు రెడీ కాకపోవడంవలన కొంతవరకు ఈవిధంగాజరిగింది. ప్రొడక్షన్స్‌కు సంబంధించిన విభాగం గాకుండ, స్టాటిస్టికల్ స్కీమ్సు, మార్కెటింగ్ స్కీమ్సుకు సంబంధించి 131 లక్షల నుండి 115 లక్షలకు తగ్గించడం జరిగింది. మైనర్ ఇర్రిగేషన్ స్కీమ్సులో కూడ కొంతవరకు ఆ విధంగా జరిగింది. వెంటనే రిజల్ట్సు వచ్చే వాటిలో మాత్రం ఏమీ తగ్గించలేదు. లాంగ్ రేంజ్‌లో వాటికి సంబంధించి మాత్రం అక్కడక్కడ యీ మార్పులు జరిగాయి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) : పరిశ్రమలకు సంబంధించి 174 లక్షల తగ్గించారుగదా. అందులో ఆంధ్ర పేపర్ మిల్సుకు సంబంధించి ఏమైనా తగ్గించారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : 174 లక్షలు తగ్గించలేదు. ఆ స్టేట్ మెంట్‌ను నేను అంగీకరించను. మొత్తం 134 లక్షలు తగ్గించబడింది. ఏ సెక్టర్సులో ఆ తగ్గింపులు జరిగాయనే వివరాలు మాత్రం ప్రస్తుతం నేను చెప్పజాలను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : 174 లక్షలు తగ్గించామనే విషయముతో ఏకీభవించమన్నారు. బడ్జెటు స్పీచ్‌లో అయిదవ పేజి చూడవలసినదిగా కోరుతున్నాను.

డాక్టర్ యం. చెన్నారెడ్డి : అది 1963-64 సంవత్సరానికి సంబంధించినది. ఇప్పుడు మనం చర్చిస్తున్నది 62-63 వ సంవత్సరానికి సంబంధించినది.

శ్రీ వి. రామారావు : (చేవెళ్ళ) రెండవ ప్రణాళికలో మొత్తం సోషల్ వెల్ ఫేర్ పద్దు క్రింద 15 కోట్ల చిల్లర ఖర్చు అయినది. అందులో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో 2:1 పద్ధతిగా మాత్రం ఖర్చు కాలేదు. ఆ విషయం తెలంగాణా రీజియనల్ కమిటీలో కూడ చర్చించడం జరిగింది. కనుక ఇకనుండి అయినా ఆ నిష్పత్తితో ఖర్చు అయ్యే విధంగా మంత్రిగారు చూస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : ఈ శాఖకు సంబంధించిన మంత్రిగారికి తెలియజేస్తే వారు విచారణ చేస్తారు.

శ్రీ కె. పున్నయ్య : సోషల్ వేల్ ఫేర్ పద్దు క్రింద తగ్గించామని మంత్రిగారు చెప్పారు. ఇది పెద్ద ప్రమాదకరంగా కూడ లేదని కూడ వారు చెబుతున్నారు. ఒక లక్ష రూపాయలు యీ పద్దు క్రింద హెచ్చుచేయమంటే ప్రభుత్వం డబ్బులేదు అంటుంది. నాలుగు లక్షల రూపాయలు ఒక్కసారి తగ్గించి వేసి పెద్ద ప్రమాదం ఏమీ లేదంటున్నారు. ఈ విషయమై ప్రభుత్వం తిరిగి యోచిస్తుందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : మిగతా విభాగాలతో యీ పద్దు క్రింద ఖర్చు అవుతున్నది. అందుచేత వీరి అభివృద్ధికి ఏ ఆటంకం కలిగే విధంగా యీ తగ్గింపులు జరుగలేదని నేను మనవిజేశాను. అదే నా ఉద్దేశం. అంతకంటే మరేమీ లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ : ఎలక్ట్రిసిటీకి సంబంధించిన రివలోకేషన్‌లో పది కోట్లకు పైన చేశాము అన్నారు. ఇప్పుడు శాంక్షన్ అయిన స్కీము యొక్క మొత్తం ఎంత? దానికి సరిపోయే ఎలాట్ మెంట్ జరిగిందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : శాంక్షను అయినవాటికి పూర్తిగా యిస్తున్నాం.

నిన్న ముఖ్యమంత్రిగారు వీటికి సంబంధించిన వివరాలు చాలవరకు తెలియజేశారు. డబ్బు కొరత ఉన్నప్పటికి, ఎలక్ట్రిసిటీకి సంబంధించి నంతవరకు శాంక్షను అయిన స్కీము లకు అవసరమైన మొత్తాలను పూర్తిగా యిస్తున్నామని మనవి జేస్తున్నాము.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ): సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటు క్రింద పేదవారికి ఏ విధమైన ఆసిపాస్థులు లేనివారికి సహాయం జరుగ వలయుననేది మన ఉద్దేశం, అవసరమైన యీ పద్దుల క్రింద నే తగ్గించడం జరుగుతున్నది. వచ్చే సంవత్స రమైనా యితోధికంగా యీ పద్దు క్రింద కేటాయించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటాము.

శ్రీ ఎస్, వేమయ్య : Emergency దృష్ట్యా కొంత తగ్గినా ముఖ్యంగా social services లో తగ్గకుండా drastic cut వున్న పద్దులలో యితర విధాలుగా scope increase చేసుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : Re-adjustment తప్పని సరిగా అవసరం. మొత్తం plan రివైజు చేయాలను కున్నప్పుడు 23 కోట్ల రూపాయలు తగ్గిస్తే డిపార్టు మెంటు వారు 45 కోట్లు అధికంగా కావాలని అన్నారు. static గా యీ allo-cations వుంచ డానికి వీలులేదు. priorities ను దృష్టిలో పెట్టుకొని అవసరాల ను బట్టి చేసుకోవలసి వుంటుందని మొదటనే మనవి జేశాను.

LIFT IRRIGATION SCHEMES IN AGRICULTURAL BACKWARD AREAS.

1269—

*2614 Q—*Sarvasri S. Vemayya and P. V. Ramana :* Will the hon. Minister for Planning be pleased to state :

(a) whether it is a fact that the Government propose to implement the lift irrigation schemes in the agriculturally backward areas of 10 Districts of the State without any reference to the Plans ;

(b) whether the Central Government have sanctioned any amount for the said purpose; and

(c) the names of the areas where the said schemes are intended to be implemented?

Dr. M. Chenna Reddy : (a) Yes; sir, provided necessary funds are provided by the Government of India as proposed in the Pilot Plan.

(b) No, Sir, so far.

(c) The Pilot Programme, if approved by the Government of India, would be implemented in the following taluks:

District	*Taluk*
Nalgonda	Devarkonda
Medak	Andhole
Karimnagar	Manthani
Mahabubnagar	Gadwal
Hyderabad	Vicarabad
Kurnool	Dronachalam
Cuddapah	Rayachoti
Anantapur	Dharmavaram & Kalyandurg
Chittoor	Voylpad & Madanapalli
Nellore	Podili

శ్రీ ఎస్. వేమయ్య : Lift Irrigation అనేసరికి ఎంత చిన్న స్కీము అయినా ప్రభుత్వానికే రావలసి వస్తోంది. రెవిన్యూ, పి. డబ్ల్యు. డి. ప్లానింగ్ యీ మూడు శాఖలు చూడాలంటే చాలా జాప్యం అవుతోంది. ఈ Procedure ను cut short చేయడానికి క్రింది లెవల్‌లో Executive Engineer కు గాని, Superindent Engineer కు గాని, powers యివ్వడానికి ఆలోచిస్తున్నారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : Procedural details వేమయ్యగారు అందచేస్తే తప్పకుండా examine చేయిస్తాం.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి (కమలాపూర్) : అసలు Lift Irrigation అంటే ఏమిటి?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : Ordinary definition లో following water లోంచి pump చేసినీరివ్వడం. Pilot Project లో tube wells

irrigation కు సంబంధించిన ordinary wells వున్నాయి. Minor Irrigation కు చిన్న చిన్న స్కీములున్నాయి. వీటన్నిటికీ 5,73,000 రు.లకు scheme తయారు చేయబడ్డది.

శ్రీ జి. సి. వెంకన్న : అనంతపురం జిల్లాలో ఉరవకొండ నియోజకవర్గానికి నీటి వనర్లు లేవని చెప్పారు. బడ్జెటు కేటాయింపు వుంటుంది కాని ఖర్చు చేయడానికి అవకాశం లేదు. ఉరవకొండ సబ్-తాలూకాకు ప్రయారిటీ యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : ఇది ఒక గోలగా వుంది. కేంద్రప్రభుత్వంవారు పత్రికలో ఏమి చెప్పారో గాని, డబ్బు యివ్వకుండా స్కీము పెట్టామని పత్రికలో వ్రాయడంవల్ల యీ బాధ వచ్చింది. ఈ ఏరియా అని, ఆ ఏరియా అని తిరిగి revise చేసే సందర్భం రాలేదు. అది వస్తే ఉరవకొండ సంగతి చూస్తాము.

PANCHAYAT JOURNAL

1270—

*2708 Q—*Sri P. O. Satyanarayana Raju (Kosgi)*: Will the hon. Minister for Planning be pleased to state:

(a) whether it is a fact that the village Panchayats are not getting the Panchayat Journal regularly though the subscriptions are paid regularly; and

(b) if so, the reasons?

Dr. M. Chenna Reddy : (a) Yes, Sir.

(b) Due to difficulties and delay in printing the Journal has been abandoned temporarily.

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు : ఇదివరలో కట్టిన subscriptions రిఫండు చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : ఇదివరకు కొన్ని పత్రికలు అచ్చువేయించి చందాదారులకు పంపడం జరిగింది. డబ్బు ఎంతవుందో డిపార్టుమెంటువారు చూస్తున్నారు. ఈ పత్రిక మార్చి 26నుంచి regularగా ప్రింట్ చేయించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి.

ఉగాదినుంచి State Chember of Panchayats ద్వారా ప్రకటించబడుతుంది. ఇదివరకున్నవారికి ఉచితంగా యివ్వడమా అన్న విషయం డిపార్టుమెంటు ఆలోచిస్తుంది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ప్రత్యేకంగా యీ Journal Printing వ్యవహారంలో వచ్చిన ఇబ్బంది ఏమిటి? చందాలు కట్టినవారికి భవిష్యత్తులో పత్రికలు పంపడానికి ఏర్పాట్లు ఆలోచిస్తున్నారన్నారు. ప్రత్యేకంగా దీనికి వచ్చిన ఇబ్బంది ఏమిటి?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : Printing విషయాలు శ్రీ నర్సింహారావుగారికి బాగా తెలిసివుంటుంది. వారు ఎస్టిమేట్సు కమిటీలో examine చేశారు. ప్రభుత్వ ప్రెస్సు capacity limited గా వున్నది. ఎంత పెంచినా పని అంతకంటే పెరిగి పోవటంవల్ల cope up కావడంలేదు. మొదటి issue నుంచి ప్రభుత్వ ప్రెస్సులో print చేయడం ప్రారంభించారు. మార్చి 1958, ఏప్రెల్ 58, మే 58 అక్కడ ప్రింట్ అయినాయి. అక్కడి అనుభవం సంతృప్తికరంగా లేనందువల్ల జూన్ 59 నుంచి మే 61 వరకు ప్రయివేటు ప్రెస్సులో print చేశారు. మే 61లో ప్రభుత్వ ప్రెస్సులో second shift పెట్టుతున్నారని తిరిగి ప్రభుత్వ ప్రెస్సుకు యివ్వాలన్నారు. మళ్ళీ సమయానికి రాలేదు. అనేక విషయాలు అర్జంటుగా ప్రింటు చేయవలసిరావడం వల్ల యీ పత్రికకు priority దొరకక ఆలస్యం అయింది. చివరి issue ఆగష్టు 1962ది. అది 26 నవంబరులో ప్రింటు అయింది. అట్లాగాక సమయానికి ఒకటవ తేదీ అంటే ఒకటవ తేదీకి అందించాలనే ఉద్దేశంతో యిట్లా ఆలోచించబడింది. డబ్బుకట్టిన వారి కెంతమందికియివ్వాలో చూచి యిప్పించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ పి. పర్వతరెడ్డి : పంచాయితీ పత్రికకోసం పంచాయితీ ఇన్‌స్పెక్టర్లు రాష్ట్రం అంతటా అన్ని పంచాయితీలనుంచీ డబ్బు కట్టించారు. అందరికీ I, 2 పత్రికలుమాత్రమే వచ్చాయి. అసలు రాని పంచాయితీలుకూడ కొన్ని వున్నాయి. ప్రయివేటు ప్రెస్సుకైనా యిచ్చి సకాలంలో అందచేయటానికి అవకాశం వుంటుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : అన్ని పంచాయితీల చేత కట్టించే పుణ్యాపుపని Inspectors అంతా చేయలేదు. చందాదారులకు చేరవలసిన పుస్తకాలన్నీ జిల్లా పంచాయితీ ఆఫీసరుకు పంపించడంవల్ల యిబ్బంది కలుగుతోందని ప్రభుత్వం గుర్తించింది. అట్లాగాక, private press లో ప్రింటుచేయడం, State Chamber of Panchayats ఆధ్వర్యాన జరుగుతుంది. కనుక నేరుగా individual చందాదారులకు, పంచాయితీ కమిటీకి నేరుగా పంపించగలమని యిప్పుడున్నపరిస్థితిలో సక్రమంగా సమయానికి అందించగలమని హామీ యివ్వడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ యం. పిచ్చయ్య : పంచాయతి పత్రిక useful purpose serve చేయడం లేదని, అందువల్లనే ప్రభుత్వంకూడ neglect చేసిందని అనుకొంటున్నారు. అది ఎంతవరకు నిజం?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : కారణాలు యిదివరకే మనవి చేశాను. Useful purpose లేదనీ inferiority complex ప్రభుత్వానికి గాని, గౌరవ సభ్యులకు గాని వుండవలసిన అవసరంలేదు. నేను మనవిచేసిన యిబ్బందులవల్ల ఆలస్యం అయింది గాని usefulness లేదనిగాదు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : Information మంత్రిగారు ఆంధ్రప్రదేశ్ పత్రిక క్రిందవున్న Information Officers కు పంపించడంవల్ల బాగా అందుతుందన్నారు. పంచాయితి అఫీసర్లకు పంపించేటంత చెడ్డపద్ధతి లేదని వీరంటున్నారు ఈ contradiction ఎట్లావచ్చింది?

డాక్టర్ యం. చెన్నారెడ్డి ; ఒక జిల్లాలో ఆ జిల్లాకుచెందిన 200 సభ్యులకు circulate చేయుమని ఆ జిల్లా ఆఫీసరుకు పంపించే పద్ధతి మంచిదికాదు. అది పంచాయితీకి చందాదారుకూ యిక్కడనుంచే నేరుగా post చేస్తే కొంత డబ్బు అదనంగా ఖర్చు అయినా సమయానికి అందించడానికి వీలవుతుందని చెప్పాను. ఇందులో పరస్పర విరుద్ధం ఏమీ లేదు.

ARAGONDA POWER SUB-STATION IN CHITTOOR DISTRICT

1271—

*1025Q—*Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Deshpande*): Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) the capacity of Aragonda sub-station in Chittoor District;

(b) the total horse-power under the sub-station serving agriculture purposes; and

(c) whether the Government is contemplating to increase the capacity of the above sub-station ?

The Minister for Irrigation and Power (Sri A. C. Subba Reddy : (a) It has been reported that the present installed capacity is 2500 KVA.

(b) 3818 Horse-power.

(c) It is proposed to energise another 500 KVA transformer at Aragonda sub-station shortly.

ELECTRICITY FOR AGRICULTURAL PURPOSES.

1272—

*1045 Q—*Sri P. Rajagopal Naidu* : (*Put by Ramachandra Rao Deshpande*) Will the Hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether there is any proposal with the Government to enhance the charges for the electricity utilised for agricultural purposes; and

(b) if so, the reasons therefor ?

Sri A. C. Subba Reddy : (a) It has been reported that the charge for agricultural purposes in Andhra and Telangana areas in the State is proposed to be uniformly reduced to 8 N. P. per K.V. H. with effect from 1-3-1963.

(b) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య : Uniformity ఉండాలనే పేరుతో హెచ్చు చేయడం కంటే వ్యవసాయం అభివృద్ధి అయి పంటలు అభివృద్ధి చేయాలి కాబట్టి ఇంకా రేటు తగ్గిస్తేనే రైతులకు encouragement గా ఉంటుంది. కాబట్టి ఆ విషయం పరిశీలిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : లేదు.

శ్రీ ఎమ్. వి. రాఘవరావు (పత్తిపాడు) : రైతులకు ఇచ్చే విద్యుచ్ఛక్తి సప్లయి రేట్లు తగ్గించడానికి వీలు లేదు అన్నారు. రైతులకు కిట్టుబాటు కాని పరిస్థితులలో రైతులు ప్రభుత్వంతో enter అయిన agreement ను రద్దు చేసుకోడానికి ఒప్పుకుంటారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: అటువంటి అగ్రిమెంటులో రద్దు చేసుకునే రైతు లెవరూ ఉండరని నా ఉద్దేశం, Horse power కు రు. 45 లు కట్టుకోవడం విషయమై మాత్రమే రైతులు కొంత ఆందోళన కరంగా ఉన్నారు. కాని ఈ రేటు గురించి ఏమీ ఆందోళన లేదు. దానిని గురించి ఆలోచించబడుతుంది.

శ్రీ ఎ. కమలాదేవి: (ఆలేరు) Minimum charges కూడా రు. 25 లు నుంచి రు. 45 లకు పెంచారు. దానివల్ల రైతులకు చాలా ఇబ్బంది కలుగుతోంది. చాలా మంది రైతులు గ్యారంటీ ఇచ్చినదానికంటె తక్కువ horse power వాడుకుంటున్నారు. రు. 45 లు నుంచి తగ్గించడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: Minimum charges రు. 45 లు నుంచి తగ్గించడానికి ఏమైనా వీలుంటుందా అనేది పరిశీలన చేస్తున్నామని చెప్పాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: యూనిటుకు 8 నయా పైసలు కట్టుకోవాలనేది పరిశీలన చేసిన తరువాత కూడా గిట్టదు అని రైతులు అనుకుంటే unilateral గా వారు enter అయిన agreement ను రద్దు చేసుకోడానికి రైతులకు పర్మిషన్ యిస్తారా ?

శ్రీ ఎ. సుబ్బారెడ్డి: ఎవరూ చేసుకోరనే నా అభిప్రాయం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: చేసుకుంటే పర్మిషన్ ఇస్తారా ? ప్రభుత్వం అంగీకరిస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: ఇది బోర్డుకు సంబంధించిన విషయం కాబట్టి బోర్డుచే ఆలోచించబడుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: మంత్రిగారు ఇది బోర్డుకు సంబంధించినది అని చెప్పడం న్యాయం కాదు. బోర్డుకూడా ప్రభుత్వంచేత నియమించ బడినదే. పాలసీలను ప్రభుత్వమే నిర్ణయం చేస్తుంది. Entrance చేయడం కూడా ప్రభుత్వ అంగీకారంతోనే జరిగింది. పాలసీలను నిర్ణయించి ఫలానా విధంగా ఉండాలని ప్రభుత్వం చెప్పడంలో తప్పు లేదు. మంత్రిగారు ఈ విషయమై చెబుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: బోర్డు సలహా తీసుకోవిదే చెప్పలేను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు: నిన్ననే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ మనం ఒకసారి చేసుకున్న అగ్రిమెంటుకు విలువ లేకపోతే అది జరగడం వృధా అగ్రిమెంటులపై విశ్వాసం ఉంచడం వృధా అని అన్నారు. ప్రభుత్వం రైతులతో horse power కు minimum rate fix చేసుకుని కొన్ని అగ్రిమెంటులను

చేసుకున్నది, ఆ minimum rate కే వారికి power ఇవ్వడానికి ఒప్పుకుని సప్లయి చేస్తున్నారు. దానిని కాదని అదనంగా పెంచడంవల్ల వారిపై అదనంగా burden మోపడం కాకుండా unilateral గా withdraw చేసుకుందామనుకున్నా accept చేయక పోవడం ఎంతవరకు సబబు, enter అయిన అగ్రిమెంటును పాటించ వలసిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఈ మాదిరి change చేస్తే కోర్టుకు పోకుండా rights లేకుండా చేయడానికి గత సమావేశంలోనే ఒక Act మనమే unanimous గా pass చేశాము. దానిని బట్టి ఈ power ప్రభుత్వానికి వచ్చింది. లేక పోతె చేయడానికి వీలు లేదు.

శ్రీ వి. కె. నాయక్ : రేట్లు తగ్గించడానికి వీలు లేదని ప్రభుత్వం చెబుతున్నారు. సమయం లోపల Bills కట్టినట్లయితే రిబేటు ఇచ్చే పద్ధతి తెలంగాణాలో ఉన్నది, ఆంధ్రనుంచి 8 నయాపైసలు చేసి uniformity తెచ్చినప్పుడు రిబేటుకూడా లేకుండా చేయడంలో ఎక్కువ అవుతోందని ఏదైనా ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : రిబేటు ఏమో నాకు తెలియదు. తెలంగాణాలో 12.5 నయా పైసలు యూనిటుకు కట్టేవారు 8 నయాపైసలకు వచ్చారు అంటే తక్కువ కాలేదని ఎట్లా అనుకోగలము ? వారు ఇండ్ల గురించి చెబుతున్నారేమో ; రైతులకు సంబంధించి కాదు.

శ్రీ వి. కె. నాయక్ : ఇండ్లలో consumption కోసం కాదు. Agriculture consumption గురించే చెబుతున్నాను. సమయంలో బిల్లు కడితే రిబేటు ఉండేది. 8 నయాపైసలలో రిబేటు లేకుండా చేయడంవల్ల లాభం అనేది లేదు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : రిబేటు గురించి నా వద్ద information లేదు. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత 6 నయాపైసల రిబేటు వారికి ఉండదనుకుంటాను. నవాబు గారి regime లో ఉంటె చెప్పలేను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : రేట్లు మార్చినప్పుడు అగ్రిమెంట్లు వారు మరల ఇచ్చుకో నక్కర లేదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అక్కర లేదు.

శ్రీ జె. మల్లారెడ్డి (సుల్తానాబాద్) : అగ్రిమెంట్లు ఇచ్చినపుడు horse-power ఆ ప్రకారం వాడుతున్నారో లేదో చూసుకోడం మంచిది కదా, తరువాత ఈ చిక్కుల కంటె.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి : రైతుల తప్పు కాదను కుంటాను, Remunerative కాదనుకున్నపుడు స్కీము తెచ్చుకోవాలని horse power పెంచి ప్రయత్నం చేస్తారు. డబ్బు కట్టవలసి వచ్చినపుడు కష్టపడుతుంటారు. ఎప్పుడూ ఉండే అలవాటే.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : క్రిందటిసారి Essential comodities Act pass చేసారు. unanimous గా. దానిని బట్టి ఇవి పెంచే అవకాశం కలిగిందని మంత్రిగారు అన్నారు. ఆ విధంగా పాస్ చేసిన మాట యధార్థమే. అయితే ఈ విధంగా పెంచబోతున్నారని శాసన సభ్యులకు సస్పష్టంగా తెలియదు ప్రభుత్వం అప్పు తీసు కోడానికి అవకాశం కలుగచేయాలని చేశాము. అగ్రిమెంటు క్రిందనున్న రేటును 25 నుంచి రు. 45 లకు పెంచడానికి అవకాశం లేదనుకుంటాను, యూనిట్ రేటును పెంచవచ్చును. అగ్రిమెంటులోని minimum ను పెంచడానికి అవకాశం లేదు. రైతులు మానివేస్తామంటే అగ్రిమెంటు రద్దు చేసుకునే అవకాశం రైతులకు కలుగ జేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : హెచ్చించడంవల్ల ప్రభుత్వానికి సంతోషం అనుకో కండి. ఇంచు మించు ప్రతి సంవత్సరం 180 లక్షలు నష్టం వస్తోంది. నష్టం లేకుండా చేయాలనే ఉద్దేశంతో చేసినదే తప్ప హెచ్చించి లాభం తీసుకోవాలనే ఉద్దేశం కాదు. విద్యుచ్ఛక్తి ప్రజలందరూ ఉపయోగించేది కాదు. ఒక section of people ఉప యోగించేది. ఆ section of people కోసం ప్రభుత్వంలో నుంచి సబ్సిడీ ఇవ్వడం మంచిది కాదేమో అని ఆలోచించి రైతులకు ఎలాంటి కష్టం లేకుండా చేయాలని ఇలా చేసాము. రైతులకు కష్టం ఉండదనే నా అభిప్రాయం. రు. 45 లు అనడం వల్ల రైతులకు కొంతకష్టం కావచ్చు ఆ విషయమై ఆలోచిస్తున్నామని చెప్పాను. Remunerative కావడానికి ఎక్కువ horse power వేసి తక్కువ వాడుకుంటున్నా మంటే ఇంకొక స్కీము రాకుండా చేస్తున్నారేమో అనే అభిప్రాయం వస్తుంది.

POWER AND HYDRO-ELECTRIC SURVEY WORKS

1273—

*2072 *Q. Sri P. Rajagopal Naidu : (Put by Sri Ramachandra Rao Deshpande)* : Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the State Electricity Board carried out any Power and Hydro-electric survey work during 1961–62 and

(b) if so, the details of the survey ?

Sir A. C. Subba Reddy : (a) No sir, It has been reported that the State Electricity Board has not carried out any power and Hydro Electric survey work.

(b) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మనకు ఉన్న electricity potentialition ఏమిటి ? దానిని గురించి తయారైయే Master plan ఏ స్థితిలో ఉన్నది ?

Sri A. C. Subba Reddy : Separate question, Sir

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Point of order, Sir, Separate quetion ఏమీలేదు. నిన్నటి వరకు ప్రభుత్వం నడపుతోంది. కొన్ని అంశాలకు మేము ఆలోచిస్తామన్నారు. కొన్ని బోర్డువారు ఆలోచిస్తారన్నారు. ఎడమచేయి. కుడిచేయి చెరిసగం అంటే ఎట్లా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: ప్రశ్నలో ఎలక్ట్రిసిటీ బోర్డు తయారు చేస్తున్నదా అంటే లేదన్నాము. గవర్నమెంటు తయారు చేసినదా అంటే తప్పకుండా భోగట్టా తీసుకు వచ్చి ముందుపెడతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఎలక్ట్రిసిటీ బోర్డుకి గవర్నమెంటుకీ తేడాలేదు. మంత్రిగారు బోర్డుకి అధ్యక్షులు మొదటి తారీఖునుంచి separate చేస్తారు. అప్పటి వరకు దాదాపు కలిసే ఉంది. ప్రభుత్వాన్నడిగితే బోర్డు నడగమంటారు. వారినడిగితే ప్రభుత్వాన్నడగ మంటారు. బోర్డు ఆటోనమస్ బాడీగా అన్నప్పటికి దానిపైన complete control ప్రభుత్వానికే ఉంది. డబ్బు యిస్తున్నాం. అజమాయిషి ఉంది separate బోర్డు ఏర్పడలేదు. నామినల్ బోర్డుగా ఉన్నది, దానికి అధ్యక్షులు ఎలక్ట్రిసిటీ మంత్రిగారు, సెక్రటరి చీఫ్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీగారు. అందుచేత మాకు కావలసిన భోగట్టా యివ్వించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఎలక్ట్రిసిటీ బోర్డుకి ఇప్పటికికూడా distribution and transmission lines వారి చేతులలో ఉన్నాయి. ఇంతవరకు స్కీమ్సు అన్ని గవర్నమెంటు చేస్తున్నది. స్కీమ్సు అన్నిచేసి ఎలక్ట్రిసిటీ బోర్డుచేతికి యిస్తుంది. ఎలక్ట్రిసిటిబోర్డు చేసినదా అంటే లేదన్నాను. ప్రభుత్వము ఆ సర్వేచేసినది, టైముయిచ్చి ప్రశ్నవేస్తే జవాబు చెప్పడానికి ఆక్షేపణ లేదు,

శ్రీ జి. లచ్చన్న : (సోంపేట) ఎలక్ట్రిసిటీ బోర్డు చేసినదాలేదా అంటే లేద న్నారు. గవర్నమెంటు చేసినదా అని అడిగి ఉంటే చెబుతాను అన్నారు. గవర్నమెంటు చేసినది, బోర్డుచేయలేదని చెబితే. వివరాలు తరువాత కనుక్కోవచ్చు.

మిస్టర్ స్పీకర్ : వారు చెప్పారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : చేశాము అని చెప్పాను. మాస్టరు ప్లాను గురించి అడిగితే నా దగ్గర లేదన్నాను. ఆ సంవత్సరం ఏమి చేశారంటే తప్పకుండా చెబుతాను.

ELECTRICITY SUPPLY TO THE VILLAGES IN KANIGIRI TALUK

1274—

*2145 Q—*Sri P. Venkata Reddy (Udayagiri) :* Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether estimates have been prepared for the supply of electricity to Velgandla and its surrounding villages in Kanigiri Taluk of Nellor District;

(b) if so, whether the estimates have been sanctioned by the Government ; and

(c) whether the Government propose to take up the scheme for execution in the year 1962-63 ?

Sri A. C. Subba Reddy : (a) It has been reported that no scheme has been finalised for the supply of electricity to the villages referred to ;

(b) No, Sir.

(c) Does not arise.

EXTENSION OF ELECTRICITY LINE FROM VINJAMUR TO UDAYAGIRI

1275—

*2146 Q—*Sri P. Venkata Reddy*: Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether fhe Government proposed to take up the work of extension of electricity line from Vinjamur Udayagiri in Nellor District for execution in the year 1962–63 ;and

(b) if so, the time that will be taken for its completion ?

Sri A. C. Subba Reddy : (a) It has been reported that the scheme for extension of supply to Vinjamuru Udayagiri and certain other villages in Nellore District is under execution.

(b) In view of the limitations of funds and the need for execution in stages of this major scheme, it is difficult to sepecify the time that will be taken for its completion.

ELECTRIC SCHEME IN VAYALPAD TALUK

1276—

*2160 Q—*Sri N. Amarnath Reddy (Vayalpad) :* Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the Kaliki Mahal Electric Scheme in Vayalpad Taluk, Chittoor District has been given technical sanction; and

(b) if so, when the work is going to be commenced ?

Sri A. C. Subba Reddy : (a) It has been reported that no scheme by name Kaliki Mahal has been received by the Chief Engineer for Electricity (Board). A scheme covering Mahal and 9 other villages in Vayalpad Taluk was however, accorded technical sanction by the Chief Engineer for Electricity (Board).

(b) The commencement of the scheme covering Mahal etc., villages, depends on the availability of adequate funds and is subject to priorities in force.

శ్రీ సి. కె నారాయణరెడ్డి : (పిలేరు): వాయల్పాడు తాలూకాలోని పైలటు స్కీము ప్రభుత్వం funds యిచ్చి పూర్తి చేయడానికి పూనుకుంటుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : పైలటు స్కీములో ఫండు దీనికి కేటాయిస్తే తప్పకుండా చేస్తాం.

BRIDGE ACROSS THAMMILERU STREAM

1277—

*586 (2358)-Q—*Sri A. Sarveswara Rao* : Will the hon. Minister for Buildings and High ways be pleased to state :

(a) whether any proposal is under consideration of the Government for the construction of a bridge across the Thammileru stream in order to enable the public of 25 to 30 villages to have the full benefit of the new bus route provided between Eluru to Nuzvid *via* Sanivarapet throughout the year : and

(b) whether the Government are in receipt of any representation from the public of Sanivarapet village, Eluru Taluk. West Godavari District in this regard ?

The Minister for Buildings and High ways (Sri Mir Ahmed Ali Khan) : (a) No Sir.

(b) Yes Sir.

Sri A. Sarveswara Rao (Eluru): The bridge may cost only a few thousands of rupees and not lakhs. So, will the hon. Minister be pleased to reconsider this in view of the emergency and maintain good communications ?

Sri Mir Ahmed Ali Khan: The estimate for this bridge is Rs. 5.0 lakhs. This comes under O. D. R. Therefore it is to be done by the Zilla Parishad or the Panchayat Samithi, and the Highways cannot do it.

SUGAR - CANE PRICE

.1278—

* 1020 *Q.—Sri P. Rajagopal Naidu. (Put by Sri Ramachandra Rao Deshpande)*:—Will the hon. Minister for Agriculture be pleased to state :

Whether the Government are implementing Tariff Body proposals on sugar-cane price during 1962—63 ?

The Minister for Agriculture (Sri A. Balrami Reddy):

The Honourable Member is presumably referring to the decision taken by the Government of India, on the advice of the Tariff Commission, to link sugar cane price with recovery, as announced by them through their press Note dated 2-7-1962. Based on this decision, the Government of India have already fixed the minimum prices for sugarcane payable by individual sugar factories in the State during the 1962—63 season. The Government of India have informed that the factories are being advised individually of the sugarcane price payable by them during 1962—63 season.

శ్రీ ఏ. విశ్వేశ్వరరావు : Price ను fix చేశారు. కాని దానితోపాటు రైతులు మిల్లు యజమానులు కలిసి బోనసు యివ్వడానికి అవకాశముందని చెప్పారు బోనసు విషయంలో ఏమిల్లు యజమానులయినా రైతులతో ఒడంబడిక చేసుకొనడానికి

ముందుకు వచ్చారా ? Extra to pay చేయడానికి మిల్లు యజమానులు అంగీకరించారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఈ స్కీము ప్రారంభించింది. దీని ప్రకారం 9.8 రికవరీ వచ్చిన దానికి రు. 1.62 నయాపైసలు ఒక maund కి యివ్వమని చెప్పారు. ఆ తరువాత వచ్చినదానిమీద రు. 1% అదనంగా యివ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసినది. దానికిగాను రికవరీ 62—63 సంవత్సరంలో డిసెంబరు నుంచి మార్చి వరకు ఎంత రికవరీ వస్తుంది ? ఏనెల ఎంత రికవరీ వస్తుంది అనే విషయాలు సేకరించమని కేంద్ర ప్రభుత్వం ఉత్తరువులు యిచ్చింది. ఆ ప్రకారం ఫ్యాక్టరీలు వివరాలు సేకరిస్తున్నాయి. అవి సేకరించిన తరువాత వాటిపైన ఆధారపడి పై సీజను యొక్క ధర నిర్ణయిస్తారు.

PAYMENT TO THE SUGARCANE GROWERS

1279—

* 1867 Q.—*Sri P. Rajagopala Naidu [Put by Sri Ramachandra Rao Deshpande]:* Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the number and names of sugar factories in the State which are yet to pay to the sugar-cane growers for their sugar-cane ;

(b) the amount to be paid ; and

(c) the action taken by the Government for the disbursement of the amount due by the sugar factories to the sugar-cane growers ?

Sri A. Balarami Reddy : (a) and (b) A statement furnishing the particulars is placed on the Table of the House.

(c) Except in the case of the sugar factories at Bobbili, Seethanagaram and Pithapuram, the dues in respect of the other factories are negligible and as such no action is contemplated to be taken against the factory managements concerned.

In the case of the Bobbili and Seethanagaram factories, the managements are reported to have entered into an agreement with the growers for payment at the convenience of the factories. As this is permissible according to the Sugarcane Control Order, no action is contemplated to be taken against them.

In respect of the sugar factory at Pithapuram, the Department is taking action to collect the dues of cane price as arrears of land revenue. Besides, prosecution is also being launched against the factory for violation of the statutory provisions.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

STATEMENT INDICATING PROGRESS OF CANE PRICE PAYMENTS AS ON 1—12—1962 DURING THE CRUSHING SEASON 1961-62.

S. No.	Name of the Sugar Factory.	Total quantity of cane crushed.	Total value of cane purchased.	Total amount of cane price paid upto 15—11—62.	Balance out standing.
(1)	(2)	(3)	(4)	(5)	(6)
			Rs.		Rs.
1.	Sri Rama Sugars and Industries Limited, Bobbili ...	92,946	40,31,970	38,60,200	1,71,770
2.	Sri Rama Sugars and Industries Limited, Sithanagaram	63,799	27,68,862	24,42,718	3,26,144
3.	The Amadalavalasa Co-operative Agricultural and Industrial Society Limited, Amadalavalasa.	8,256	3,52,418	3,52,418	Nil
4.	The Anakapalli Co-operative Agricultural and Industrial Society Limited, Anakapalli	68,845	29,34,854	29,34,014	840

(1)	(2)	(3)	(4)	(5)	(6)
			Rs.		Rs.
5.	The Etikoppaka Co-operatve Agricultu al a n d Industirial Society Limited, Etikoppaka	90,078	40,56,253	40,52,373	3,881
6.	The Payakaraopeta Co-operative Agricultural a n d Industrial Society Limited, Payakaraopeta.	15,444	6,70,276	6,48,755	21,521 as on 15-11-62.
7.	The Kirlampudi Sugar Mills Limited, Pithapuram	1,05,147	45,63,393	33,99,185	11,64,208
8.	The Deccan Sugars and Abkari Company Limited, Samalkot ...	1,12,320	47,83,891	47,83,234	657
9.	Messrs Sri Sarvaraya Sugars Limited, Chellur ...	1,02,755	44,58,808	44,56,293	2,515
10.	Messrs V. V. S. Sugars Limited, Chagallu ...	68,588	29,75,441	29,75,441	Nil
11.	Messrs The Andhra Sugars Limited, Tanuku ...	1,65,979	72,03,454	71,96,361	7,092

(1)	(2)	(3)	(4)	(5)	(6)
			Rs.		Rs.
12.	Messrs The K. C. P. Limited, Vuyyur	2,90,240	1,25,96,402	1,25,82,020	14,382
13.	Messrs The Challapalli Sugars Limited, Challapalli	1,10,433	47,92,796	47,92,796	Nil
14.	Messrs The Nizam Sugar Factory, Shakkarnagar	6,00,258	6,98,088	6,95,211	2,877
					17,15,888

శ్రీ జి. లచ్చన్న : అధ్యక్షా, బొబ్బిలిఫ్యాక్టరీవారు అగ్రిమెంటు చేసుకొంటున్నాము అని అన్నారు. ఆ అగ్రిమెంటుగురించి రైతులనుంచి ఏమీ అభ్యంతరము ప్రభుత్వానికి రాలేదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఆ రెండు ఫ్యాక్టరీలగురించి ఎటువంటి అభ్యంతరము రాలేదు. పిఠాపురం ఫ్యాక్టరీగురించి తగాదా వుంది. రైతులకు ఇవ్వవలసిన డబ్బు వసూలు చేసేదానికి ప్రభుత్వము చర్య తీసుకొంటున్నది. తొందరగా చేస్తాము అని మనవి చేస్తున్నాను.

KIRLAMPUDI SUGAR MILLS LIMITED, PITHAPURAM.

1280—

* 2334 Q.—*Sri M. Veera Raghava Rao*: Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Kirlampudi Sugar Mills Limited, Pithapuram, East Godavari District, have paid the carting charges and cost of Sugarcane completely to the ryots who supplied sugar-cane during 1960–61 ; 1961–62 ;

(b) if not, the amount due to the ryots from the Kirlampudi Sugar Mills Limited, upto-date ; and

(c) whether the Government propose to take necessary action now and issue orders for the disbursement of the arrears to the ryots?

Sri A. Balrami Reddy : (a) The answer is in the negative.

(b) The amount due up to 26—11—1962 is as follows:

	Season.	Dues of cartage charges.	Dues of cane price.
	1	2	3
		Rs.	Rs.
(i)	1959–60	28,200	—
(ii)	1960–61	1,03,019	422.96
(iii)	1961–62	77,709	11,90,536.96
	Total	2,08,928	11,90,959.92

(c) So far as cartage charges are concerned, it is reported that there is no written agreement between growers and factory management and that it is only gentlemen's agreement. As the payment of cartage charges is not covered either by the provisions of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Act, 1961, and the Rules made thereunder or by the Sugarcane Control Order, and is dependent only on the goodwill of the parties concerned, no steps could be taken by Government to effect payment in this regard to the ryots.

So far as arrears of cane price is concerned, the factory tendered payment of the arrears for 1960-61 season but the cane growers are reported to have not received the amount.

For 1961-62 season, the factory has not paid the cane price to the growers and the Department is taking steps to launch prosecution against the Mills for violating the statutory provisions.

ఇది చాల lengthy answer. ఒక్క నిముషములో చెప్తాను. ఈ cartage ప్రభుత్వానికి ఏమీ సంబంధము లేదు. Cane Prices Act ప్రకారము వసూలుచేసి రైతులకు ఇవ్వవచ్చు. Cartage విషయములో రైతు, ఆ ఫ్యాక్టరీ వారు చేసుకొనే అగ్రిమెంటు. దానికి Act లో provision లేదు.

శ్రీ యం. వీరరాఘవరావు : గత 2 సంవత్సరాలనుంచి పిఠాపురం షుగర్ ఫ్యాక్టరీవారు. రైతులకు 13½ లక్షల రూపాయలు బాకీవుండి చాల బాధపెట్టారు. దరిమిలా ప్రభుత్వము చర్య తీసుకొన్నది. రైతాంగము strike చేసి ఆ ఫ్యాక్టరీకి చెరుకు 18 నెలలు సప్లయి చేయకుండా ఆపుచేసినందువల్ల payment కొంతవరకు సాగినది. కాని ఈ సంవత్సరం రైతులు సప్లయిచేసే చెరుకు మరల బకాయి పెడతారనే భయం రైతులకు వున్నది కనుక రైతులు చెరుకు సప్లయిచేసిన దినమునుంచి 15 రోజుల లోపల payment జరుగకపోతే నూటికి ఇంత వడ్డీ ఇవ్వాలనే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. బలరామరెడ్డి : వారు చెప్పినది అంతా యథార్థము. గత సీజనుకు ఇవ్వవలసిన డబ్బు వసూలుచేసి ఇవ్వడం జరిగింది. Present season కు 22—2—63 తేది నాటికి రు. 12,15,894·50 నయాపైసలు ఫ్యాక్టరీవారు ఇవ్వాలని లెక్క తేలినది. ఈ amount ను తక్షణమే వసూలు చేసేదానికి ఆ ఫ్యాక్టరీని వేలము వేయబోతున్నాము.

SUGARCANE RESEARCH STATION IN CHITTOOR DISTRICT

1281—

*2581 Q.—*Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)* :— Will the hon· Minister for Agriculture be pleased to state :

(a) whether any staff has been appointed to start sugarcane research station in Chittoor District;

(b) the number of officials posted for that purpose;

(c) the date from which the staff is working; and

(d) the amount of expenditure incurred for the staff since that date?

Sri A. Balrami Reddy :— (a) The answer is in the affirmative.

(b) The Superintendent, Sugarcane Liaison Farm, is in additional charge of the post of Assistant Sugarcane Specialist. The Assistant Sugarcane Specialist is assisted by one Agricultural Assistant, one fieldman, one Upper Division Clerk and one Lower Division Clerk.

(c) 5th November, 1959.

(d) Rs· 28,637—06 nP· from 1959—60 to 1961—62·

CANE CULTIVATION

1282—

*2582 Q.—*Sri P· Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)* :— Will the hon· Minister for Agriculture be pleased to state :

(a) whether peasants are being deputed from Andhra Pradesh to study the cane cultivation in other States in India; and

(b) if so, the number and names of peasants selected for the above purpose?

Sri A. Balarami Reddy :— (a) Yes Sir,

(b) Two growers have been selected for the purpose. They are :

(i) Sri Y. Venkatachalam of Boddapadu Village, Krishna District.

(ii) Sri K. Sreeramulu Reddy of Thavanampalli, Chittoor District.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker: Sri Vavilala Gopala Krishnayya has given notice of a call attention motion under Rule 74 regarding slow down or dropping of the construction of the Heavy Electricals at Ramachandrapuram by the Government of India.

We will take this up tomorrow as the Hon. Chief Minister is not here. He is busy in the Legislative Council.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : Point of order, Sir. మంత్రులు సమాధానాలు చెప్పేటప్పుడు కొన్ని కొన్ని సందర్భాలలో ఇవి బోర్డుకు సంబంధించినవనీ మాకు తెలియదు అంటున్నాను. ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానము చెపుతూ ఇది Electricity Board కు సంబంధించినది. వారు తయారు చేసిన plans వారి దగ్గరే వుంటాయి. నాకు సంబంధము లేదు అని చెప్పారు. అలాగే R.T.C. కి సంబంధించి కూడ చెప్పడము జరుగుతోంది. ఇవన్నీ గవర్నమెంటు sponsored కార్పొరేషన్ లే. బోర్డులే. బోర్డుగా పని చేస్తున్నప్పటికి మంత్రిగారి డిపార్టుమెంటు క్రింద వుండి పని చేయడము జరుగుతున్నది. వాటికి సంబంధించిన accounts ను

శాసన సభలో చర్చకు రావడము జరుగుతున్నది. వారి పాలసీలను వారే నిర్ణయిస్తారని చెప్పడము సమంజసము కాదు. సభ్యులు information అడిగినపుడు అది Electricity Board కు సంబంధించినది అయినా, లేక R.T.C. కి సంబంధించినది అయినా సరే తెప్పించి ఇప్పించే ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

Mr. Speaker : In all cases where these institutions are constituted by the Government I expect the Ministers to be fully ready with the information and furnish answers to the members.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64.

Voting of Demands for Grants

Demand No. I Land Revenue — Rs. 91,93,000.

Demand No. X District Administration and Miscellaneous — Rs. 5,32,17,000.

Demand No. XLII Compensation to Zamindars Rs. 1,55 41,000.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, మంత్రిగారు తమ డిమాండును ప్రవేశ పెడుతూ ఒక నోట్ ఇచ్చారు. Land revenue చాల ప్రధానమయినది అనడములో ఏమీ సందేహములేదు ఇతర రాష్ట్రాల కన్నా మన రాష్ట్రములో highest taxation వుందని చెప్పవచ్చు. Saturation point కు reach అయినది. అయినప్పటికి ప్రతి సంవత్సరము పన్నులు పెంచుతూ వస్తున్నారు. మన రాష్ట్రములో 1960—61 లో 9 కోట్ల 30 లక్షల land revenue పైన ఆదాయము వుంది. 1962—63 లో 10 కోట్ల 10 లక్షలు వుంది. అస్సాములో చూస్తే అప్పుడు రు. 270 లక్షలుంటే ఇప్పుడు 2 కోట్ల 93 లక్షలు అయినది. గుజరాత్‌లో 4 కోట్ల 39 లక్షల నుంచి 4 కోట్ల 25 లక్షలకు తగ్గినది. కేరళ రాష్ట్రములో రు. 146 లక్షల నుంచి రు. 2 కోట్లకు పెరిగినది. మధ్యప్రదేశ్‌లో రు. 4 కోట్ల 40 లక్షల నుంచి 4 కోట్ల 90 లక్షలకు పెరిగినది. ఇతర రాష్ట్రాల్లో land revenue ని పెంచలేదు. Land revenue పద్దు మన రాష్ట్రములో 27.3 శాతము ఉంది. ఇతర రాష్ట్రాలలో 24.9 శాతమువుంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే 1962—63 నాటికే విపరీతమయిన పన్నుల భారముతో వున్నట్లు తెలుస్తున్నది. ఈ సంవత్సరము 10 కోట్ల నుంచి 17 కోట్ల వరకు పన్నులు పెరిగినవి. మన ఆదాయము 1963—64 లో రు. 118 కోట్ల

36 లక్షలు అయితే అందులో land revenue వల్ల రు. 17 కోట్ల 68 లక్షలు పెరిగినది. రు. 10 కోట్లు పెంచినపుడే ఇతర రాష్ట్రాలకన్న ఎక్కువగా పెంచు కొన్నాము అనుకొంటే ఇప్పుడు చాల ఎక్కువగా పెంచినట్లు తెలుస్తున్నది. ఈ పన్నుల భారాన్ని రైతులు భరించగలిగిన స్థితిలో ఉన్నారా అనేది ఆలోచించాలని కోరుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

ఈనాడు ఒకప్రక్క శిస్తు పెరిగింది. సర్చార్జి పెరిగింది Taken over estates లో సర్వే సెటిల్ మెంట్ నిమిత్తం మాగాణి అయితే రు. 1.60 న.పై., మెట్ట అయితే రు. 2.15 న.పై. రైతు చెల్లించాలని ప్రభుత్వం వారు నిర్ణయించారు. మాగాణికి 33 రూపాయల వరకు శిస్తు పెంచారు. అంతేగాక పాత బకాయిలు కూడ గట్టిగా వసూలు చేయాలని అనుకొంటున్నారు. ఈ సంవత్సరం పంటలు చెప్పుకోతగినంత అభివృద్ధికరంగా లేవు. నేను ఇతర రిపోర్టుల గురించి చెబితే నమ్ముతారో లేదోనని కమ్మం జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి పంపిన రిపోర్టులోని విషయమే చెబుతాను. ఈ సంవత్సరం వరిపంట నష్ట పడిన కారణంగా కమ్మంజిల్లాలో మొత్తంపైన పంటల పరిస్థితి సంతృప్తికరంగా లేదని ఆ రిపోర్టులో వున్నట్లు పత్రికలలో పడింది. అంతేగాక పండిన ధాన్యాల గిరాకి మంద గించింది. అదేవిధంగా వాగన్ల సప్లయి కూడ ఎక్కువగా లేదు. గత సంవత్సరం ఇదే మాసంలో 450 వ్యాగన్లు సప్లయి అయితే ఈ సంవత్సరం 50 వ్యాగన్లకు మించిలేవు అనే విషయం కలెక్టర్ రిపోర్టులోనే చెప్పటం జరిగింది. అసలు రైతు పండించే పంటే చాలా తగ్గిపోయింది. తాను పండించిన పంటను అమ్ముకొందామనుకొంటే ధాన్యం ధర సక్రమంగా రావటం లేదు. ఉన్న సరుకును ఎగుమతి చేయటానికి తగిన సౌకర్యాలు లేవు. ఇట్టి పరిస్థితులు గ్రామసీమలలో ఉన్నప్పుడు యింకా వారిపైన అదనమైన శిస్తు పెంచ టమేగాక యింకా పాత బకాయిలను వసూలు చేయటమేగాక దేశ రక్షణ కోసం కూడ డబ్బును వసూలు చేస్తున్నారు. చైనా భారతదేశం మీద దండెత్తిందని తెలియ గానే దానిని ప్రతిఘటించాలని రైతులు, కార్మికులు తమ శక్తికొలది డబ్బును ఉత్సా హంగా ప్రభుత్వానికి పంపారు. తూర్పు గోదావరి జిల్లాలో పంచాయితీలు పోటీపడి ఒక దానికన్న ఒకటి ఎక్కువ వసూలు చేయాలన్నట్లు చేశామని నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంత వసూలు చేయాలని కలెక్టరు నిర్ణయించటం, దానిని తహసిల్దారుకు తెల్పటం, రైతులు శిస్తు కట్టటానికి వచ్చినప్పుడు వారు ఎకరానికి 5 రూపాయలు, 10 రూపాయలు రక్షణ నిధికి కడితేనేతీసుకొంటాము. రక్షణనిధికిఇవ్వకపోతే శిస్తు తీసుకోమని చెప్పి వసూలు చేయటం ఎంత శోచనీయమో ఆలోచించవలసిందని మనవి చేస్తున్నాను. ప్రజానీకాన్ని దేశ రక్షణ కార్యక్రమాల వైపు సమీకరిస్తున్నామో లేక వారిలో అసంతృప్తి కలుగచేసి ఈతిబాధలతో మనం బ్రతకలేమని నిరాశ, నిస్పృహచెందే పరిస్థి తులు కలుగచేస్తున్నామో ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు

సిమెంట్‌కు వెళ్ళినా దేశరక్షణకు డబ్బు ఇవ్వాలని, గ్రామోద్యోగులు వచ్చినా, తహసిల్దారు వచ్చినా డబ్బు ఇవ్వాలని ప్రజలు భీతి చెందుతున్నారు. దేశరక్షణకు డబ్బు వసూలు చేసినా తహసిల్దారే, $4\frac{1}{2}\%$ కమిషన్ వచ్చిందంటే దానిని వసూలు చేసేది తహసిల్దారే. రాఫిల్ టిక్కెట్స్ అమ్మవలసి వచ్చినా తహసిల్దారే. రాఫిల్ టిక్కెట్స్ అమ్మటానికి తహసిల్దారుకు పంపిస్తారు. దానికి సంబంధించిన letter నావద్ద వున్నదానిని చదివి వినిపిస్తాను.

This is a D. O. letter.

"We have allotted Raffle tickets to you. It must be completed by 23-7-1962. Please note and show good progress daily and clear off all the tickets by 23—7—62, failure of which will result in serious consequences". అని కలెక్టరు తహసిల్దారుకు instructions పంపిస్తాడు. ఇలాంటి పనులు రెవిన్యూ సిబ్బందికి కలుగజేస్తుంటే వారు తమ ప్రభుత్వ పనులను శ్రద్ధగా నిర్వహిస్తున్నారా అన్న అనుమానం కలుగుతున్నది. $4\frac{1}{2}\%$ కమిషన్ వసూలు చేయాలనే సిద్ధాంతాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నప్పుడు అది ప్రభుత్వానికి సక్రమంగా చేరుతుందో, ఇప్పటి వరకు ఎంత భాగం చేరిందో ప్రభుత్వం వద్ద లెక్కలు ఉన్నవా అని అడిగాను. దానికి వారు సమాధానం చెప్పటంలేదు. రెవిన్యూకు సంబంధించి కలెక్టర్, డిప్యూటీ కలెక్టరు, తహసిల్దారు వరకు కట్టుదిట్టంగా వ్యవహారాలు నడిపే విధంగా ప్రభుత్వ విధానం వుండాలి. అసలు పరిపాలనా వ్యవహారాలు కాకుండా దేశ రక్షణ నిధి కార్యక్రమానికి, రాఫిల్ టిక్కెట్స్ అమ్మటానికి, small savings వసూలు చేయటానికి సంవత్సరం పొడుగునా ఇలాంటి పనులే చేస్తుంటే దైనందిన కార్యక్రమములు చూడటానికి ప్రజల కష్టనిష్ఠురాలు వినటానికే సమయం వుండదు. పేద ప్రజలు సాగుచేసుకొంటున్నప్పుడు అది కరణానికి ఇష్టం లేకపోతే objectionable అని వ్రాసి వారిపై penalties వేస్తున్నారు. దానిని పరిశీలించి అది నిజంగా అభ్యంతరకరమా కాదా అనేది పరిశీలించే వారు లేరంటే అతిశయోక్తి కాదు. ఉత్సాహంగా దేశ రక్షణకే ముందుకు వస్తున్నవారి నుండి రెవిన్యూ అధికారులు నిర్బంధంగా రక్షణ నిధి వసూలు చేయటం న్యాయం కాదు. దాని గురించి గత నాల్గు రోజుల నుండి అనేక మంది శాసన సభ్యులు చెప్పారు. ప్రజలు ఉత్సాహంగా ముందుకు వచ్చి దేశభక్తిని ప్రదర్శిస్తున్నారు. అటువంటి వారిపై నిర్బంధం ప్రయోగించవద్దని, ఇకనైనా ఆపమని ఇప్పుడైనా ప్రభుత్వం ప్రకటన చేసి ప్రజలలో విశ్వాసాన్ని కలుగచేయాలని, అలా చేయకపోతే ప్రజలకు ప్రభుత్వంపై అసంతృప్తి కలుగుతుంది కనుక ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను,

ఇక మంత్రిగారు తమ ఉపన్యాసంలో పంటలు పెరుగుతున్నాయని చెప్పారు ప్రభుత్వం సప్లయి చేసిన లెక్కలు నేను మనవి చేస్తున్నాను. 1955—56వ సంవత్సరంలో 2.33.99.407 ఎకరాల భూమి ఆహార ధాన్యాల సేద్యం క్రింద వుంది. 1959—60వ సంవత్సరంలో 2.47,23.800 ఎకరాలు, 1961—62 లో 2.17.07.003 ఎకరాలు సాగయినదని, 1962—63 లో 2.48.58,600 ఎకరాలు సాగులో వుందని మంత్రిగారి ఉపన్యాసంలో చెప్పారు.

అధ్యక్షా, ఆహార పదార్థలక్రింద 1955 నుంచి ఈనాటి వరకు ఈ అంకెలు అన్నికూడా చూస్తే. అభివృద్ధి ఉన్నదా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఒక ప్రక్కన కొన్ని లక్షలు, కొన్ని కోట్లు irrigation పైన ఖర్చు పెడుతున్నామని చెప్పడం జరుగుతున్నది. కొంత localisation పని చేస్తున్నామని చెప్పడం జరుగుతున్నది. ఇవన్నీ చేసినప్పటికీ, మన యొక్క అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడికి పోతున్నాయి? ఈ ఆహారపదార్థాలకు సంబంధించినంత వరకు డబ్బు మాత్రము ఖర్చు జరుగుతున్నది. కాని దాని ఫలితాలు పొందలేక పోతున్నాము. రైతాంగమునకు ప్రభుత్వము సకాలంలో సక్రమంగా సహాయంచేయడం లేదని చెప్పకతప్పదు. ప్రభుత్వం వారు ప్రకటించిన Administrative Report, II Volume లో 28–35 pages వరకు figures ఇచ్చారు. తుంగభద్ర ప్రాజెక్టు 1 లక్ష, 30వేల ఎకరాలు సాగులోకి రావలంటే, 88 వేల ఎకరాలు మాత్రమే సాగులోకి తెచ్చారు. అదే విధంగా రాజోలు బండ diversion scheme, Upper Pennar scheme ఇంతే కాదు ప్రాజెక్టు ఇవన్నికూడా తీసుకుంటే, నేటి targetలో సగమో, లేక అంతకన్న కొద్దిగా మాత్రమే fulfil చేయడం జరిగింది. పెద్దలగండి ప్రాజెక్టుగాని, మూసీ ప్రాజెక్టుగాని ఇవన్ని తీసుకుంటే ప్రభుత్వం targetsకు reach కావడంలేదు. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చేటటువంటి నష్టము ఏమిటి? కొన్ని కోట్ల రూపాయలు ప్రాజెక్టుల కొరకు మనము ఖర్చు పెడుతున్నాము, localisation schemes చేస్తున్నాము. కాని రైతుకు కావలసినటువంటి పెట్టుబడులు, అప్పులు దొరకడం లేదు. సకాలంలో వారికి అప్పులు, వ్యవసాయానికి కావలసిన యంత్ర సామాగ్రిని ఇవ్వక పోవడంచేత, ఈ భూమి సాగులోకి రావడం లేదు, పంటలు పండడంలేదు, ప్రభుత్వానికి రావలసిన శిస్తులు రావడంలేదు. దీనివల్ల ప్రభుత్వానికి అనేక రూపాలలో నష్టాలు వస్తున్నాయి. అందువల్ల, ఆ భూమిని చదును చేయడానికి కావలసిన machinery రైతులకు చౌక పద్ధతులలో ఇవ్వవలసిందని, దీంట్లో procedural ఇబ్బందులు పెట్టవద్దని మనవి చేస్తున్నాను. Projects ఈ సాలు, ఈ భూములన్నింటిని అభివృద్ధిచేసి ఎక్కువ భూమిని సాగులోకి తీసుకురావడానికి అవకాశం ఉన్నదని, ఎక్కువ పంటలు పండించగలమని, ఇందువలన ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయంకూడా వస్తుందని మనవి

చేస్తున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఉన్న శిస్తులే చెల్లించలేనప్పుడు, ఇంకా అదనంగా చెల్లించాలని, మాగాణికి నీటి తీరువ రెట్టింపు అని, మెట్ట శిస్తు 75 per cent ఇవ్వాలని అంటున్నారు. "ఈ విధంగా పెంచుకుంటూపోతే రైతులుచాలా కష్ట నష్టాలకు గురికావలసి వస్తుంటుంది. అసలు భూమిలో పంట పండలేదు, కనీసం అటువంటి వాటిని మినహాయించండి."

కనీసం ఆ విధంగానైనా చేయుడని చెప్పడం జరిగింది. "కొత్త భూములను సాగులోకి తీసుకురావడానికి ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఇక land assignment policy విషయంలో ఇంచాకా మంత్రిగారుశాసనసభలో చెప్పుతూ మేము చాలా మార్చాము, విధానాలను, అని చెప్పారు. ఇక్కడ వారు 4వ పేజిలో land assignment గురించి కొన్ని విషయాలు స్పష్టంగా చెప్పారు. కాని, బంజరు భూములకు పట్టాలు ఇసామనిచెప్పి ఈ నాటికి అప్పుడే రెండు elections అయిపోయినాయి, ఆ విషయంలో ప్రజానీకానికి వాగ్దానాలు చేశారు. కాని ఇది వరకు ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయలేక పోయినాము" అది ప్రభుత్వము తమ మాటలను నిలబెట్టుకోవడం అవుతుందని, ఇది తమ ఆత్మగౌరవానికి తగినటువంటిదని ప్రభుత్వము భావిస్తున్నదా అని మంత్రిగారిని అడుగుతున్నాను మంత్రిగారు ఇచ్చిన figures లో 7 లక్షలు ఎకరాలు ఈనాడు బంజరుభూమి ఉన్నదని చెప్పబడింది. దానికి అనేక అడ్డంకులు చెప్పడం జరిగింది. కొన్నిసార్లు రాజకీయ బాధితుల పేరుతో కొన్నిసార్లు ప్రాజెక్టుల పేరుతో సాకులు చెప్పడం జరిగింది. రాజకీయ బాధితులకు ఇచ్చిన తరువాత మిగిలినవి పేదప్రజానీకానికి ఇస్తామని చెప్పడంజరిగింది. ఇటువంటి అనేక అడ్డంకులువచ్చి పడినాయి. ఈ అడ్డంకులన్ని అయిపోయినాయి. ఇక మేము పట్టాలు ఇస్తామని అన్నారు. దానికి గడువులు పెట్టారు, సంవత్సరాంతం అన్నారు, ఉగాది అన్నారు. ఇవన్ని కూడా అయిపోయినాయి. అట్లాగే తరువాత ఇప్పుడు సైనికులకు ముందు ఇవ్వాలని చెప్పుతున్నారు. మధ్యప్రదేశ్‌లో సైనికులకు ఒక లక్ష ఎకరాలు బహుశా వారికి కేటాయించి ఉంటారు. మన ప్రభుత్వముకూడా సైనికులకు ఇవ్వాలనే విషయంలో ఎవరూ ఏమి అభ్యంతరం చెప్పలేదు. గతములోకూడా చెప్పలేదు. వారు దేశభక్తితో దేశ రక్షణ కార్యక్రమాలలో పాల్గొన్నారు కాబట్టి వారికి తప్పకుండా ఇవ్వవలసినదే. వారిని rehabilitate చేయవలసిందే, వారికి సాగుకులాయికైనటువంటి భూములను కేటాయించవలసిందేనని చెప్పాము. క్రిష్ణా బ్యారేజ్ క్రింద కొన్ని వేల ఎకరాలు ఉన్నాయి. కృష్ణా జిల్లాలోనే సుమారు 40 వేలు, 50 వేలు ఎకరాలు, కృష్ణా బ్యారేజ్‌క్రింద సాగుకు లాయకైన భూమి ఉన్నది. అందులో ఇదివరకు ఆక్రమించుకొనిన భూమి ఉన్నది. ఆ విధంగా ఇదివరకు ఆక్రమించుకొనినటువంటి భూమిని వారికి ఇవ్వండి. అటువంటి భూమిని వారికి ఇవ్వడం న్యాయమని మేము చెప్పుతున్నాము. కాని వాటన్నింటిని పెడతారట; సాగుకు లాయకైనవాటిని, ఇదివరకు పేదవారు సాగు

చేస్తున్నటువంటి వాటిని, ఇవేమటయ్యా అంటే, పేదవారిని మీరే గుత్తకు పుచ్చుకొన్నారా, పేదవారు అంటే మాకు కూడా ప్రేమ ఉన్నదని చెప్పుతున్నారు. కాని ఈనాడు సైనికులకు ఇవ్వాలనేది తీసుకువచ్చి పేదవారికి అడ్డం పెడుతున్నారు. ఇది సరియయినది కాదు, ధర్మం కాదు అని చెప్పడం జరుగుతున్నది. దేశ రక్షణ కార్యక్రమాలలో పాల్గొనినటువంటి సైనికులకు ఇవ్వండి కాని, సాగుకు లాయకైనటువంటి భూమిని క్రిష్ణా బ్యారేజ్ క్రింద ఉన్నటువంటి ఇతర ప్రాంతాలను, వారికి కేటాయించండి. అంతే గాని, సంవత్సరముల కొలదిగా సాగుచేసి కష్టపడి పంటలు పండిస్తున్నటువంటి పేద వారిని తొలిగించకండని చెప్పుతున్నాము. నాకు తెలుసు, క్రిష్ణా జిల్లాలో, బెజవాడ తాలూకాలో అనేక గ్రామాలలో survey settlements అయిపోయినాయి, demarcations అయిపోయినాయి. చాలాచోట్ల పట్టాలు తయారుచేసి అవన్ని తాలూకాఫీసులో పెట్టారని అన్నారు. కాని వాటిని మాత్రం లేక ప్రజలకు ఇవ్వడానికి పూనుకోలేదు. ఇది ఒక విజయవాడ తాలూకాలోనే కాదు, మొత్తం ఆంధ్ర రాష్ట్రం అంతట జరుగుతున్నది. ఇప్పుడు ఈ సైనికుల పేరుతో, పేదప్రజలకు పట్టాలు ఇవ్వవలసినటువంటి విధానాన్ని మార్చవలసిన అవసరం ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడంలేదు. ఈ విధంగా దేశ భక్తిని ప్రజలలో పెంపొందిస్తున్నరో లేకపోతే ప్రభుత్వం యొక్క ఈ విధానంవల్ల ప్రజలలో అసంతృప్తిని రెచ్చగొట్టుతున్నారో తెలియడంలేదు ఎందుకు ఈ విధంగా ఈ సైనికులకు. లేక ప్రజానీకానికి మధ్య ఒక గండి పెట్టడానికి ప్రభుత్వము పూనుకొంటున్నదో నాకు అర్థంకావడం లేదు. ఇది సరి అయిన విధానం కాదు. మంత్రిగారు దీంట్లో 5వ పేజీలో ఈ విధంగా చెప్పారు. "Till the end of June 1962, 10,61,832 acres of land have been distributed. There is still about 7 lakhs of acres of land" అని చెప్పారు. కనీసం ఈ ఏడు లక్షల ఎకరాలైనా సరే సాగుచేసేటటువంటి పేదప్రజలకు ఇవ్వండి. ఈ విధంగా దేశభక్తిని పెంపొందిస్తూ, పంటలు ఎక్కువగా పండించే కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయుడని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒకప్పుడు ఇక్కడ చెప్పారు, దేశభక్తిలో పాల్గొనడమంటే, ఒక బస్తా పండించినా మనము దేశభక్తిలో పాల్గొనినట్లేనని. పడావుగా పెట్టి, ఈ భూములన్ని వృథగాష్టుంచే దానికంటే వాటిలో పంటలు పండించేటటువంటి కార్యక్రమానికి పూనుకుంటే మనము ఎంతో ముందుకు వెళ్ళగలుగుతాము. ఈ బంజర్ల సమస్యను ఈనాటికైన పరిష్కరించవలసినదని, లేకపోతే, ఇది మనలను వెంటాడే సమస్యగా తయారు అవుతుందని మాత్రం చెప్పక తప్పదు.

అదేవిధంగా లంకల సమస్య ఉన్నది. క్రిష్ణాలంకలు ఉన్నాయి. ఈ లంకలు నాలుగు జిల్లాలలో ఉన్నాయి. తూర్పుగోదావరి, క్రిష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరు, వీటిలో ఉన్నాయన్న మాట. ఈ లంక భూములను అక్కడ ఉన్న సొసైటీలకు ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. కొంత భూమి ఇచ్చారు. కాని దానిలోనుంచి one-third దానిని

పాటకు పెడతామని చెప్పారు. దీనివిషయం గురించి పచ్చిగడ్డి కొనమని ఈవిధంగా పాటకు పెడుతున్నామని చెప్పుచున్నారు. కాని పాటలో పచ్చిగడ్డి పెరుగుతున్నదో, వ్యాపార పంటలే పెరుగుతున్నాయో, వీటిని భూస్వాములు కొంటున్నారా, లేక ఇవి పేదవారికి దక్కుతున్నాయా అనే విషయం ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను. అందువల్ల ఆ పద్ధతి మానివేసి ఆ భూములన్నీ కూడా సొసైటీలకు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా కొల్లేరు సమస్య ఉన్నది. మంత్రిగారు స్వయంగా చూచారు.

కొల్లేరు భూములు సాగుదార్లకు ఇవ్వండి. ఆ పని ఎంత తొందరగా చేస్తే అంత మంచిదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం పాస్ చేసిన లాండ్ సీలింగ్ యాక్టువల్ల ప్రభుత్వానికి ఎంత భూమి పేదలకు పంచటానికి వచ్చిందనేది చూస్తే చాలా విచిత్రంగా ఉంది. ఇదివరకు తెలంగాణాలో సీలింగ్ యాక్టు ప్రకారం ఒక ఖమ్మంజిల్లాలో ఆరు వేల ఎకరాలు పేదలకు పంచటానికి ప్రభుత్వానికి వచ్చింది. కాని ఈ సీలింగ్ యాక్టు ప్రకారం ఆంధ్రలో ఒక్క ఎకరంకూడ రాలేదనేది మంత్రిగారి లెక్కలవల్ల తెలుస్తున్నది. పేదప్రజానీకానికి, భూమిలేని ప్రజానీకానికి ఒక ఎకరం ఇవ్వటానికికూడా యీ యాక్టు ఉపయోగపడలేదు. ఇటువంటి యాక్టు ప్రజల కళ్ళనీళ్ళు తుడవటానికి మాత్రమే ఉపయోగపడుతుంది. తెలంగాణాలో వేలిడేషన్ యాక్టు ఉంది. ఈ మధ్య కొత్తగా హైకోర్టు డెసిషన్ ఒకటి వచ్చింది. తెలంగాణా చట్టం ప్రకారం భూమిలో ఉన్నవారిని తొలగించే హక్కులేదని ఆర్. డి. ఒలు ఏ కేసులుకూడ తీసుకోవడంలేదు. తెలంగాణా భూములకు రిజిస్ట్రేషన్ లేదు. భూమిమీద హక్కు వచ్చినచో, అది అవకాశంగా తీసుకొని సాగుచేసుకోవటం జరుగుతున్నది. లోగడ తెలంగాణా యాక్టు 5వ షెడ్యూల్ 98వ సెక్షను ప్రకారం ఆర్.డి.ఒ ఆ కేసులు పరిష్కరించి, ఆ భూముల యొక్క యజమాని ఎవరో నిర్ణయించ వచ్చునని యీ మధ్య హైకోర్టు డెసిషన్ ఒకటి వచ్చింది. దానివల్ల ఆ భూముల యొక్క భూఖామందులెవరో ఆలోచించే అవకాశం ఆర్.డి.ఒలకు వచ్చింది. దానిననుసరించి, ఎన్నో సంవత్సరాలనుండి తన స్వాధీనంలో భూమి ఉంచుకొని సాగుచేసుకొంటున్న వారిని తొలగించమని భూఖామందులు పిటీషన్ పెట్టటం జరుగుతున్నది. అందువల్ల ఎన్నాళ్ళనుండో ఆ భూములు సాగుచేసుకొంటున్న వారు భూములనుండి తొలగించబడుతున్నారు. ఈ వేలిడేషన్ యాక్టు తీసుకురావాలనేదే మా కోరిక అని, కాని కేంద్రప్రభుత్వం పర్మిషన్ ఇవ్వనందువల్ల మేము తీసుకురాలేక పోతున్నామని చెబుతున్నారు. ఈ హైకోర్టు డెసిషన్‌వల్ల గ్రామాలలో తగాదాలు ఏర్పడి ప్రమాదకరమైన పరిస్థితులేర్పడుతున్నవి. కాబట్టి ప్రభుత్వం యీ సెషన్‌లోనే ఆ వెలిడేషన్ చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నాను. ఆ చట్టాన్ని తీసుకురాలేక పోయినా, కనీసం తెలంగాణా యాక్టులోని 5వ షెడ్యూల్ 98వ సెక్షన్‌ను రిపీల్ చేయటానికైనా ఒక చట్టం తీసుకురావాలని కోరుతున్నాను. ప్రభుత్వం అలా చేయక

పోతే, తెలంగాణాలో రిజిస్ట్రేషన్ లేకుండా భూములను స్వాధీనం చేసుకొని సాగుచేసుకొంటున్న రైతులు తమ భూములు పోగొట్టుకొనే పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల అనేక తగాదాలు, దెబ్బలాటలు గ్రామాలలో ఏర్పడే ప్రమాదం ఉంది. ఆంధ్ర ప్రాంతంలో శిస్తు మూడు మాసాలలో కట్టవచ్చును. తెలంగాణాలో శిస్తు అంతా ఒకే పర్యాయం కట్టాలని ఉంది. అందుచేత రైతులు తర్వాత తమకు అవసరమైన పంట ఉన్నదో లేదోకూడ చూసుకోకుండా, ఒకేసారి పంటంతా అమ్మి ఒకేసారి శిస్తు అంతా కట్టవలసి వస్తోంది. కాబట్టి ఆంధ్రలో మాదిరి తెలంగాణాకూడ శిస్తు మూడు పర్యాయాలు కట్టే అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను. తెలంగాణాలో లాండ్ రికార్డ్సు చాలా ప్రధానమైనవి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 8 సంవత్సరాలైనా తెలంగాణాలో ఇంకా వతందారి సిస్టమ్ ఉన్నది. ఒక పటేల్ పట్వారి 12,13 గ్రామాలపై యాజమాన్యం కలిగి ఉండటం, వారిక్రింద వతందార్లు ఉండి శిస్తు వసూలు చేయటం జరుగుతుంది. ఆ రికార్డ్సు స్పష్టంగా ఉండవని, అందువల్ల రైతులు పటేల్ పట్వారీలకు తలవొగ్గవలసిన పరిస్థితి ఉన్నదని, జిల్లా హెడ్ క్వార్టర్సులో కలెక్టరు, ఇక్కడ మంత్రులు ఉన్నప్పటికీ, గ్రామాలలో ఉన్న పటేల్ పట్వారీలు తమ రికార్డులలో ఏమి వ్రాస్తారోనని రైతులు ఆందోళనచెందే పరిస్థితి ఉంది. అందువల్ల ఈ గ్రామ రికార్డులను పర్మనెంట్ గా సక్రమమైన పద్ధతులలో ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. అందుకుతప్పకుండా ప్రయత్నిస్తామని కళా వెంకటరావుగారు వాగ్దానం చేశారు. వారుపోయి చాలా సంవత్సరాలవుతున్నది. ఇంతవరకు ఆ పద్ధతి మాత్రం మారలేదు. తెలంగాణాలో రైతులస్వాధీనంలో భూమి ఉంటుందేగాని.ఆభూమి నాదిఅని రైతులు స్పష్టంగా భావించే అవకాశంలేకుండా ఉంది. కాబట్టి ఈ పద్ధతిమార్చి, తెలంగాణా రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరుతున్నాను. ఒక ప్రక్క ప్రభుత్వం దేశరక్షణకు డబ్బులేదని పన్నులు పెంచుతున్నారు. కాని రెండవప్రక్క జమీందార్లకు జాగీర్దార్లకులక్షల రూపాయలు నష్ట పరిహారం ఇస్తూనే ఉన్నారు. ఈ అత్యవసర పరిస్థితిలో వారికి డబ్బు ఇవ్వకుండా లాండ్ ఇచ్చే విషయం ఆలోచిస్తే బాగుంటుంది.

కాని జమీందార్లకు 1 కోటి 42 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వటానికి ఈ సంవత్సరం బడ్జెట్ లో కేటాయించారు. మనం డబ్బులేక ప్లానెస్కీములు ఆపుచేస్తున్నాము. గ్రామాలకు ఎలక్ట్రిసిటీ కావాలంటే డబ్బులేదని చెబుతున్నాము. కాని జమీందార్లకు నష్టపరిహారం ఇవ్వటానికి 1 కోటి 42 లక్షల రూపాయలు ఈ సంవత్సరం బడ్జెట్ లో కేటాయించారు. దీనివల్ల ప్రజల డబ్బు ఏ విధంగా భాగ్యవంతులకు కట్టబెడుతున్నారో అర్థం అవుతుంది. బంజరు భూములను పాటకు పెడతామంటున్నారు. ఆ విధంగా ఆ భూములుకూడ భూస్వాములకు కట్టబెడుతున్నారు. అధిక పన్నులువేసి, ప్రజలనుంచి గోళ్ళూడగొట్టి డబ్బు వసూలుచేసి జాగీర్దార్లకు, జమీందార్లకు నష్టపరిహారం ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్నారు. చట్టప్రకారం వారికి నష్టపరిహారం ఇవ్వవలసి

ఉన్నప్పటికీ, నేటి అత్యవసర పరిస్థితుల దృష్ట్యా వారికిచ్చే నష్టపరిహారాన్ని కొంతకాలం వాయిదా వేయవచ్చును. ఈనాడు ప్రభుత్వానికిగాని, మంత్రిగారికిగాని, కలెక్టరు గారికిగాని ఎవరు ఎక్కడ ఏ పిటీషన్ పెట్టినా, అది గ్రామంలోకి వెళ్ళి, గ్రామమునసబు, కరణం దానిపై వ్రాస్తే, దానిమైన రెవిన్యూ ఇన్స్పెక్టరు వ్రాస్తే, అందుమీదట కలెక్టరు చర్య తీసుకోవటం జరుగుతుంది. ఈనాడు గ్రామ కరణం మునసబుల బాధ్యత పని ఎంతో పెరిగింది. ఈనాడు గ్రామోద్యోగులు 45,712 మంది ఉన్నారు. తమ జీతాలు చాలా స్వల్పంగా ఉన్నవని, జీతాలు పెంచాలని వారు ఆందోళన చేస్తున్నారు.

శ్రీ దామోదరరెడ్డి : అధ్యక్షా ! నేను రెవిన్యూ మినిష్టరు గారు ప్రవేశ పెట్టిన demand ను హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచు కున్నాను. ఇంధ్రప్రదేశ్‌లో District Administration పై ప్రతి సంవత్సరం దాదాపు 5½ కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. చాల కాలం నుంచి ఉన్న మన యొక్క administrative set up లో మార్పు తేవలసిన అవసరం ఉన్నది. దానికి గాను కొన్ని సూచనలు చేయదలచు కున్నాను. తెలంగాణాలో జమాబంది system అంత సక్రమంగా లేదు. ఈ జమాబంది system వల్ల రైతుకు ప్రతి సంవత్సరం కోర్టుకు ఎక్కవలసిన పరిస్థితి వస్తున్నది. దానిని తగ్గించేందుకు భూమి assessment ను fix చేయాలి తరువాత అతడు భూమికి నీరు తీసుకోదలచి నట్లయితే water tax collect చేసే పద్ధతి బాగా ఉంటుంది. ప్రతి సంవత్సరము కిరాయి జమాబంది ఏమి ఏక్‌సాల్ పద్ధతిలో చేయడం వల్ల రైతు కోర్టుల వెంబడి తిరగవలసి ఉంటోంది. అతడు తాను చేయవలసిన కార్యక్రమాన్ని సక్రమంగా చేయ జాలడు. అందుచేత గవర్నమెంటు శ్రద్ధ తీసుకొని land assessment fix చేసి water tax collect చేసినట్లయితే రైతుకు ఎన్నో సౌకర్యాలు కలుగుతాయి. తాసిల్దారుకు పని తక్కువై పోతుంది. తాసిల్దారుకు ఈ రోజున ఉన్న పని జమాబంది చేయడం ఆ పనిని తక్కువ చేసిన వాళ్ళ మవుతాము. తాసిల్దారుకు యింకా అనేక పనులు ఉన్నాయి. Tenancy cases చూస్తారు. Land dispute వ్యవహారాలు చూస్తారు. తాలూకాలలో ఉన్న Munsif Court లకు పని లేదు. తక్కువ కేసులు ఉన్నాయి. పంచాయితీ రాజ్ ఏర్పడిన తరువాత litigation చాల తక్కువైనది. మునిసిఫ్ కోర్టులలో కేసులు చాల తక్కువైనాయి. Land dispute cases, వాళ్ళకు అప్పచెప్పినట్లయితే తాసిల్దారు చేసే regular hearing కూడ తగ్గిపోతుంది. తక్కావి అప్పుల వసూళ్ళు, minor irrigation యిటువంటి పనులు కూడ యింతకు పూర్వం ఉండేవి. ఇప్పుడు Block leval లో తక్కావి వసూళ్ళు B. D. Os కు అప్పచెప్పినారు. Minor irrigation water పంచాయితీ సమితులకు అప్పచెప్పారు. అటుతరవాత తహసీల్‌లో చాల పని ఉండదు. Administrative unit తహసీల్ బదులుగా పంచాయితీ సమితి చేస్తే చాల

మంచిగా ఉంటుంది. దీని పైన పెడుతున్న ఖర్చును చాల తక్కువ చేసిన వాళ్ళ మవుతాము. తాసిల్దారు యింతకు పూర్వం బంజరుదొడ్ల వ్యవహారాలు చూసేవారు. ఇప్పుడు ఈ పనులను మనం గ్రామ పంచాయితీలకు అప్పజెప్పినాము ఇటువంటి పరిస్థితులలో తహసీల్‌లో ఏమాత్రం పని లేకుండా ఉంటోంది, తహసీల్ abolish చేసి administrative unit పంచాయితీ సమితి చేస్తే బాగా ఉంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మన అభివృద్ధి కార్యక్రమములకు కావలెనని, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు దాదాపు 5½ కోట్ల రూపాయలు Reserve Bank of India కు over due అయిందని, May, June, వ్యవసాయ కాలమునకు కొద్ది సమీపంలో special drive పెట్టి వసూలు చేయవలసిన అగత్యం ఏర్పడింది. దానికి గాను వ్యవసాయదారుడు ముందు సంవత్సరం వ్యవసాయం చేసుకొనేందుకు పెట్టుబడి ప్రోగు చేసుకొని ఉంటే అదంతా బకాయిలలో కట్టవలసి వచ్చింది, ఈ సంవత్సరం statistics చూసి నట్లయితే వ్యవసాయ ఉత్పత్తి చాల తగ్గిపోయింది. దానికి కారణం ఈ 5 1/2 కోట్ల రూపాయలు వ్యవసాయ సంవత్సరం ప్రారంభం అయ్యే ముందు వసూలు చేయడం వల్ల రైతులు సక్రమ పద్ధతిలో వ్యవసాయం చేయలేక ఉత్పత్తి దెబ్బ తిన్నదని మీ ద్వారా ప్రభుత్వానికి చెపుతున్నాను. ఇప్పుడు ఉన్న తక్కావి పద్ధతి అంత మంచిగా లేదు. ఇంతకు పూర్వం కాసరా అమలు అయిన తరువాత Column No. 13 లో కబ్జాదారుకు కూడ తక్కావి లభించేది. నేడు Column (8) లో పట్టేదారు కబ్జాదారు రెండు ఖానాలలో ఒక పేరు ఉన్నట్లయితేనే అతనికి తక్కావి యివ్వాలి కబ్జాదారుకు యివ్వకూడదని circular ఉండడం వల్ల ఎంతో మందికి తక్కావి అప్పు లభించ లేదు. అందుచేత యింతకు పూర్వం ఉన్న పద్ధతి ప్రకారం Column No. 13 లో ఎవరికైతే కబ్జా ఉన్నదో అతనికి తక్కావి దొరికేటట్లు చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Validation కూడ చాల తక్కువ చేస్తున్నారు. 50, 60 సంవత్సరాలకు పూర్వం ఉన్న పద్ధతినే prolong చేస్తున్నారు. నేటి పరిస్థితులలో భూమి rate హెచ్చు అయిపోయింది. Market value ప్రకారం రైతులకు తక్కావి అంద జేస్తే బాగా ఉంటుందని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రభుత్వం ఈ మధ్యనే ఒక G.O. చేసినది. ఇంతకు పూర్వం encumberance certificates ఉచితంగా యిచ్చేవారు. ఇప్పుడు దానికి fees ఏర్పాటు చేసినారు. రైతు తక్కావి కొరకు ప్రయత్నం చేస్తే ముందు రిజిష్ట్రాఫీసు నుంచి encumberance certificate తీసుకోవలసి యుంటుంది. దానికి searching fees పెట్టినారు. Co-operative Society ద్వారా loan తీసుకోదలచిన వాళ్ళకు Searching fees ఏమి లేదు. అదే విధంగా రెవిన్యూ loans, irrigation loans తీసుకొనే వాళ్ళకు కూడ encumberance certificate కొరకు ఏర్పాటు చేసిన fees ను తీసివేయ వలెనని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పుడు ఎన్నో agencies

loan యిస్తున్నాయి. రెవిన్యూ department వారు యిస్తున్నారు. Agriculture department వారు యిస్తున్నారు. Co-operative Societies యిస్తున్నాయి, Planning department వారు ఇస్తున్నారు. ఇన్ని ఏజెన్సీలు కాకుండా ఏదో ఒక agency ద్వారా యిస్తే బాగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నాను. అన్ని departments తమ తమ నిధులను పంచాయతీ సమితులకు అప్పజెప్పి, పంచాయితీ సమితుల ద్వారా యిచ్చి ఆ B. D. O. collect చేసుకునే పద్ధతి బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను. జాగీర్ గ్రామాలలో 30, 40 సంవత్సరాలకు పూర్వం settlement అయింది, వారు ఆ కాలంలో హెచ్చుగా rates ఏర్పాటు చేసినారు. Land assessment ద్వారా కుష్కీపైన 75 % ఎక్కువ చేసినాము. కనీసం రు. 1-12-0 అయింది. ఖాల్సాలో అదే తరగతి భూములకు రు. 0-4-0 ఉంటే యివ్వాళ రు. 0-8-0 చెల్లిస్తున్నారు, తాత తరాలనుంచి జాగీర్ రైతులు ఎక్కువ భారం మోసుకుంటూ వచ్చినారు. నేడు land assessment హెచ్చు అయినా అప్పుడు కూడ వాళ్ళ మీదనే ఎక్కువ భారం పడుతోంది. కనుక అటువంటి జాగీర్ గ్రామాలకు ఖాల్సా గ్రామాల ప్రకారం చేయవలెనని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను, Small savings కు సంబంధించి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ప్రతి జిల్లాకు Small savings కు targets fix చేస్తున్నారు. ఆ కలెక్టరు గారు డిప్యూటీ కలెక్టర్లకు తహసీల్దారులకు, B. D. O. లకు targets fix చేస్తున్నారు. అటు తరువాత తహసీల్దారుగారు Revenue Inspectors కు targets fix చేస్తున్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, పటేల్ పట్వారీలకు targets fix చేస్తున్నారు. ఒక రైతు Small savings certificate ఈ సంవత్సరం తీసుకున్నారు అనుకోండి. అది mature కాకముందే next year target fix అవుతుంది అప్పుడు గ్రామానికి వెళ్ళిపోయిన సంవత్సరం ఏ రైతే small savings certificate ఆ రైతు తీసుకున్నాడో దానిని post officeకు పంపించి, ఆ డబ్బు తిరిగి తీసుకొని, ఆ targets ను fill up చేసేందుకు గాను క్రొత్తగా certificate యిప్పిస్తున్నారు. ఈ విధంగా చేస్తున్నందువల్ల రైతుకు లాభం చేసిన వాళ్ళము అవడం లేదు. ప్రభుత్వం దీని విషయంలో పరిశీలించి target fix చేసినప్పుడు ఈ పద్ధతి మార్చవలసిన వలెనని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ (నాగర్ కర్నూలు) : అధ్యక్షా, గౌరవనీయులు రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన రెవెన్యూ పద్దును బలపరుస్తున్నాను. తెలంగాణా ప్రాంతంలో పట్టా pass books ను ప్రవేశపెట్టినందుకు ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని విషయాలు వారిదృష్టికి తీసుకువస్తున్నాను. ఆంధ్రలో ఉండే జమాబంది పద్ధతిని తెలంగాణాకు వర్తింపచేయనందువల్ల అనేక

అనర్థాలు జరుగుతున్నాయని దామోదరరెడ్డిగారు చెప్పారు. అంతే కాదు. శివాయి జమాదారులు దున్నేభూమిపైన రు 0-4-0, రు 0-8-0 assessment ఉంటే దానికి maximum rate 5 రూపాయలు మంచి fertile land కు విధించినా దానిపైన పదింతలు, అయిదింతలు పెనాల్టి విధించడం జరిగింది. అక్కడ వారు దున్నే భూమికి ఎకరానికి రు 0-8-0 assessment ఉంటే 20 రూపాయలవరకు తావానులు విధించడం జరుగుతున్నది. ఇది చాల అన్యాయం. ఈ విషయం మంత్రి గారు దృష్టికితీసుకొని ఆంధ్రలో ఉన్న జమాబంది పద్ధతి తెలంగాణాకు వర్తింపచేసి నట్లయితే యిటువంటి అన్యాయాలు కొన్ని తగ్గిపోతాయని నేను ఆశిస్తున్నాను.

ప్రభుత్వ భూములలో పట్టాలిచ్చే విషయం చెప్పారు, యుద్ధరంగంనుండి వచ్చే సైనికులకు భూము లివ్వకూడదని ఎవరూ అనరు. మేముకూడా సంపూర్ణంగా ఆ అభిప్రాయాన్ని బలపరుస్తున్నాము. కాని, తెలంగాణాప్రాంతములో ప్రభుత్వ భూముల కేటాయింపుకు సంబంధించి ఒక ప్రత్యేకవిధానం చాలాకాలంనుండి అమలులో వుంది. దానివలన అనేకమంది రైతులు పట్టాపొందే హక్కుకలిగి వున్నప్పటికీ, పట్టా కార్యములన్నీ ఆపివేయమని ప్రభుత్వం అనడంవలన వారు అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. ఈ సందర్భంలో యింకొకవిషయంకూడా ప్రభుత్వదృష్టికి తీసుకు రావలసి వుంది. ఈ మధ్య యింకొక క్లారిఫికేషన్‌కూడా యిచ్చారు. తెలంగాణాలో అమలులోవున్న జి. ఓ. నెం. 14 ప్రకారం ఏవైనా కేసులు పెండింగుగా వుంటే వాటిని వెంటనే పరిష్కరించవలసిందని, అదేవిధంగా ప్రభుత్వభూమి సాగులోవుండి పట్టాపొందే హక్కుకలిగిన యితర రైతులకుకూడా పట్టాయివ్వవచ్చునని కొంతవరకు వివరణ యిచ్చారు. అయితే స్పెషల్ డ్రయివ్‌లో సరిగా అవకాశం తీసుకోకుండా వెంటనే పట్టా యివ్వడమో, నిరాకరించడమో చేస్తున్నారు. కనుక తిరిగి ప్రభుత్వం మరొకసారి క్లారిఫికేషన్ పంపుతూ శివాయి జమాదార్లకు న్యాయంపొందే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. తెలంగాణాలో బలవతాయిదాందార్లుగా చాకలి, మంగలి యితర కులాలవారు అనేకమంది ఉన్నారు. ఇంతవరకు బలవతా యినాములను రద్దుచేయలేదు. ఈనాం అబాలిషన్ చట్టాన్ని యిక్కడకూడా అమలుజరిపితే వారిపేర పట్టాలువచ్చి ప్రభుత్వంయిచ్చే సౌకర్యాలు పొందడానికి అవకాశముంటుందని మనవిచేస్తున్నాను. దీనినిగూర్చి విడిగా ఆలోచింపవలసిన అవసరం లేదు. ఆంధ్ర ప్రాంతములో అమలునందున్న ఈనాం అబాలిషన్ ఆక్టు యిక్కడకూడా అమలుజరిపితే యీ సమస్య పరిష్కారం అయిపోతుందని మనవిచేస్తున్నాను.

ఈనాడు గ్రామాధికారుల విషయంలో చాలా చిక్కు సమస్యగా తయారైనది. వికేంద్రీకరణ పద్ధతి అమలు జరిపాము. దీనివలన ఒకవంక గ్రామపంచాయతీ.

మరొకవంక గ్రామాధికారుల మధ్య సంఘర్షణకలిగి గ్రామంలో పరిస్థితులు విపరీతంగా తయారవుతున్నాయి. వీరి మధ్య ఒక సమన్వయం పద్ధతి తీసుకురావలసి వున్నదని భావిస్తున్నాను. గ్రామాధికారుల గూర్చి సుప్రీంకోర్టు ఇటీవల ఒక నిర్ణయాన్ని యిచ్చినది. ఆ తరువాత వతన్‌దారీ విధానం రద్దు అయినది. ఆంధ్రప్రాంతములో సంగతి నాకు తెలియదుగాని, తెలంగాణాలో మాత్రం యింకా తహశీలులో యిప్పటికి మక్తరినామా అంగీకరించడం జరుగుతున్నది. ఇది సరియైన పద్ధతి కాదేమో. దీనిని గూర్చికూడా ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకటస్వామి (పరుచూరు): అధ్యక్షా, రెవిన్యూ డిమాండును చర్చిస్తున్న యీ సమయంలో ప్రభుత్వదృష్టికి కొన్ని విషయాలు తీసుకురావడం అవసరంగా నేను భావిస్తున్నాను. మంత్రిగారి ఉపన్యాసము జాగ్రత్తగా చదివాము. ఇతర ప్రాంతాలలో వరదలు వచ్చినవి, వాటికొరకు ప్రభుత్వము ఏమి చేసింది, చేయబోతున్నది చెప్పారుగాని, గుంటూరుజిల్లా విషయము మాత్రము వారు ఏమీ చెప్పలేదు, గుంటూరుజిల్లాలో వరదలు వచ్చినట్లు వారి దృష్టికి రాలేదా? తెనాలి డ్రెయిన్, రేపల్లె డ్రెయిన్, బకింగ్‌హామ్ కాల్వకట్ట కొట్టుకుపోయి నలభై, యాభై వేల ఎకరాలు దెబ్బతిన్న విషయం ప్రభుత్వదృష్టికి రాలేదా? ఆర్థికమంత్రిగారు వరదలువచ్చిన ప్రాంతాలగూర్చి చెబుతూ గుంటూరుజిల్లాగూర్చి కూడ చెప్పారు. జనరల్‌గా వారి దృష్టికి వచ్చిన విషయం ఆ శాఖను చూస్తున్న మంత్రిగారి దృష్టికిమాత్రం ఎందుకు రాలేదు? ఈ విషయంగూర్చి తెలియజేయ వలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ ఋణసౌకర్యం, యితర రెమిషన్ వగైరా సహాయ కార్యక్రమాన్ని చేపట్ట వలసిన అవసరం ఎంతయినా వున్నది. ప్రత్యేకంగా నేను కాల్ అటెన్షన్ నోటీసు యిస్తే స్పీకరుగారు యీ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చునని తెలియజేశారు. ఇదివరకు రెమిషన్‌కు సంబంధించి కొన్ని లెక్కలు తయారుచేశారు. బాపట్ల తాలూకాలో అప్పాపురం ప్రాజెక్టుక్రింద బేడా, పావలా అని తయారుచేశారు. పంట పండి, కోసే సమయం వచ్చేప్పటికి విపరీతంగా వరదలురావడం, అంతా కొట్టుకుపోవడం జరిగింది. మరల అన్ని ప్రాంతాలలోను లెక్కలు తయారుచేయడం కష్టమవుతుందను కుంటాను. రెండు బస్తాలుకూడ నిలవకుండా పోయినప్రాంతాలు వున్నవి అక్కడ. కనుక, యీ విషయాన్ని పరిశీలించి బేడా అని గాకుండా అరణాలవరకు పూర్తి రెమిషన్, ఆపైన యాభై శాతం ప్రకారం రెమిషన్ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. దీనికి సంబంధించి ప్రభుత్వపు ఆర్డరు ఏమీ ప్రత్యేకంగా లేకపోవడంవలన రెమిషన్ యివ్వమని యిక్కడనుండి చెబుతున్నప్పటికి, అక్కడక్కడ పూర్తిగా వసూలుచేయడం జరుగుతున్నది. దీనివలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇది సమంజస

మైన విషయం కాదు. ప్రభుత్వం యీ విషయమై వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

ఇక, బంజరుభూముల విషయమున్నది. ఇదొక ఆరనిసమస్యగా తయారైనది. ఎన్ని మంత్రివర్గాలు మారినా ఇంకా వదిలతుల ఎకరాలు పంచవలసి ఉన్నదని, లెక్కలు చెబుతూవుంటారు. అంతేగాని, ఎవరూ దీనికొక ఫుల్ స్టాపు పెట్టలేదు. పేదవాడికి యివ్వడానికి వచ్చేప్పటికి అనేక ప్రతిబంధకాలు తీసుకువస్తారు. కొంతకాలం రాజకీయ బాధితులను అడ్డంపెట్టారు. అది కొంతవరకు పోయినది. ఇప్పుడు అవాంతర పరిస్థితులు వచ్చాయి. యుద్ధమునుండి తిరిగివచ్చే సైనికులకు తప్పకుండా యివ్వ వలసినదే. సైనికులకు రిజర్వు చేసేప్పుడు ఒక విషయంమాత్రం ప్రభుత్వం గుర్తు పెట్టు కోవాలి. భూమిని సోమరిగా అట్టేపెట్టకుండా, అధికోత్పత్తికి నిరంతరం కృషిచేసే వారికి భూమిని యివ్వడం అవసరం, కాని, ఇందుకు విరుద్ధంగా జరిగిన ఉదాహరణలు ప్రభుత్వానికి వందలకొలది యివ్వవచ్చును. ఒకటి రెండు ఉదాహరణలుమాత్రం నేను యీ సమయంలో తమ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకు రాదలచుకున్నాను. మాజీ శాసనసభ్యుల శ్రీ ప్రగడ కోటయ్యగారికి నలుగురైదుగురు అన్నదమ్ము లున్నారు. వారిని రాజకీయబాధితుల లిస్టులో చేర్చారు. పేదవారికి యివ్వడంలో అన్యాయం లేదు. కాని వీరు పేదవారా ? వీరి పేరను ఎంతో భూమివున్నట్లు నా వద్ద లెక్క లున్నవి. కోటయ్యగారి సోదరులవడమే వారి క్వాలిఫికేషన్ అనుకుంటాను. గ్రామాలలో రాజకీయబాధితులు వస్తున్నారంటే గ్రామస్థులు భయపడే పరిస్థితులను ఎప్పుడూ తీసుకు రాకూడదు. అట్లాగా తిమ్మిరి వెంకటేశ్వర్లుగారనే ఒకరున్నారు. ఇటువంటి ఉదాహరణలు వందలకొలది ప్రభుత్వానికి యివ్వవచ్చును. ఇటువంటివి వెంటనే కేన్సిల్ చేయడం అవసరం. ఇది సంఘశ్రేయస్సుకు ఉపయోగించదని మనవి చేస్తున్నాను.

పోషలిజానికే అర్థం మార్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అన్నంతగా యీ కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి సరిదిద్దాలని కోరుతున్నాను. కౌలుదారీ బిల్లుకూడా **select committee stage** లో వుంది. దానిని తొందరగా తెస్తే బాగుంటుందని యిదివరకు చర్చలోకూడ అనుకున్నాము. ఇంతవరకు తేలేదు. అందులో ఒక ముఖ్యవిషయం వుంది. ఆంధ్ర ఏరియాలో కౌలుదార్లనందరినీ వెళ్ళగొట్టేశారు. దేవాలయ భూముల్లో మాత్రం కౌలుదార్లు నిలబడి వున్నారు. వారు పేద్యంచేసుకొని పొట్ట పోసుకుంటూవుంటే వాటిని మినహాయిస్తున్నారు. ఆంధ్ర ఏరియాలోవున్న యీ కాస్త సౌకర్యంకూడ ప్రభుత్వం తీసేయడానికి పూనుకుంది. దీనిని మార్చడం చాల అవసరమని కోరుతున్నాను.

శ్రీమతి ఎ. కమలాదేవి : రెవిన్యూ డిమాండు చాల ముఖ్యమైనది. ప్రతి సభ్యుడు ప్రతి డిమాండుమీద మాట్లాడే అవకాశం వుండదు. అందువల్ల 10 నిమిషాల time అయినా యివ్వాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : Repetition లేకుండా వుంటే 8 నిమిషాల వరకు చెప్పవచ్చు.

శ్రీ జి. వెంకటస్వామి : దేవాలయ భూములలో దేవుడికి రావలసిన డబ్బంతా రావడంలేదు. కరప్షను వున్నది. పిటీకికూడా యీ చట్టం వర్తింపబడేటట్లు చేయాలని కోరుతున్నాను.

Old age pensions విషయం వుంది. అది రెవిన్యూ ఆఫీసర్సు రికమెండు చేయాలి. ఇందుకు చాలకాలం పట్టుతోంది. బాపట్లతాలూకాలో తహశీల్దారు రెండవ అప్లికేషను సంతకంపెట్టి పంపించాలని ఆర్డరువేస్తే నెలా పదిహేను రోజుల తరువాత ఆ గుమాస్తా despatch చేయడం, ఆ applicant కు మరల రావడం జరిగింది దానికి ఒక time limit లేదు. మూడుమంది అప్లికేషనులు పెట్టారు. Interim period లో ఒకరు చనిపోయారుకూడ. తొందరగా చేయాలని మనం అనుకొంటున్నాము, మంత్రులుకూడా అవిధంగా అంటున్నారు కాని, machineryని accelerate చేయకపోతే లాభంలేదు.

శ్రీ కె. పున్నయ్య (పొందూరు) : అధ్యక్షా, మన రెవిన్యూమంత్రిగారు చాల చురుకుగా పనిచేస్తూ, వారి కేవైన విషయాలు చెప్పినప్పుడు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పరిశీలన చేస్తున్నందుకు వారి నభినందిస్తున్నాను. ఈ మధ్య settlements లో వచ్చిన defects విషయంలో వారు విశాఖపట్టణం, శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలకు ప్రత్యక్షంగా వెళ్ళి చూశారు. శ్రీకాకుళం జిల్లాలో అసెంబ్లీ సభ్యులను సమావేశ పరచి మా అభిప్రాయాలు తెల్సుకొని, రైతుల సలహాలుకూడ తీసుకొని ఆ defect rectify చేసినందుకు చాల సంతోషం. ఇందుకు వారి నభినందిస్తున్నాను. జనవరి నెలాఖరువరకు మాత్రమే యీ విషయాలపై పరిశీలన చేయడం జరుగుతుంది. ఆ తరువాత వచ్చిన petitions గాని, రిప్రజెంటేషన్స్‌గాని అంగీకరించడానికి వీలులేదని వారు ఒక press note issue చేసినందువల్ల సెటిల్మెంటు ఆఫీసర్సు, అసిస్టెంటు సెటిల్మెంటు ఆఫీసర్సు యీ విషయంలో శ్రద్ధ తీసుకోడానికి వీలులేక పోతున్నదని చెబుతున్నారు. వారి దగ్గర చాల petitions వున్నాయి. వేలకొలది వున్నాయి. వాటిని dispose చేయడంలేదు. కొత్తగా పిటీషన్సు తీసుకోకపోయినా

యిప్పుడున్న వాటిని dispose of చేయాలి. Abolition Act II(a) క్రింద విచారణ చేయవలసి వుంది. అవసరమైన documents వున్నా కాలయాపన చేస్తున్నారు, డైరెక్టరుగారి ఆఫీసులో పని చురుకుగానే జరుగుతోంది. తొందరగా dispose చేస్తే రైతులు అంతటితో ఆగిపోవడమో, పైకిపోవడమో జరుగుతుంది. కాబట్టి తొందరగా చేసే ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. బంజరు భూముల విషయంలో దేశ రక్షణకోసం వున్న సైనికులకు యిస్తున్నాము కాబట్టి యికమీద క్రొత్తగా దరఖాస్తులు తీసుకోము అని ఒక ban introduce చేశారు. సైనికులకు తప్పకుండా యివ్వవచ్చు ఎవ్వరికీ అభ్యంతరం లేదు. ఇదివరకు దరఖాస్తు పెట్టుకున్న అనేక కేసులు తహశీల్దారు ఆఫీసులో పడివున్నాయి. రెండు మూడు సంవత్సరాలనుంచి కొన్ని objections వచ్చి ఎంక్వయిరీలో వున్నందువల్ల ఆగిపోయినవాటిని dispose చేయాలి. అటువంటి వాటిమీద ban ఎందుకుండాలి? దీనిని మంత్రిగారు ఎందుకు ఆలోచించడంలేదో అర్థంకావడంలేదు. పట్టా సబ్-డివిజన్ వరకు జరిగిన cases కూడ కొన్ని వున్నాయి. ఇక పట్టాలు issue చేయడమే జరగాలి. ఈ కార్యక్రమమంతా stand still అయిపోయింది. శ్రీకాకుళం జిల్లాలో 100. 200 కేసులు యిటువంటివి వుంటాయి. Ban అని చెప్పి వాటినేమీ చేయడానికి వీలులేదని instructions యివ్వడం మంచిది కాదు. Individual cases లో కలెక్టరుకు అధికారం యివ్వవచ్చు. వారు merits ను బట్టి dispose చేస్తారు. లేకపోతే ప్రభుత్వంవారు తగు ఉత్తరువులు జారీచేయడానికి పూనుకోవాలి. Steam roller వలె ban చేశాముకదా యని పాత కేసులుకూడా ముట్టుకోము అని చెప్పడం మంచిదికాదు, దీనిని గురించి మంత్రిగారు సానుభూతితో ఆలోచించాలి. ఇందుగురించి రాష్ట్రం మొత్తంమైన పేదలలో ముఖ్యంగా హరిజనులలో పెద్ద ఆందోళన వచ్చింది దానిని సానుభూతితో ఆలోచించకపోతే, మరొక విధంగా వినియోగించుకోడానికి అవకాశం కల్పించినవారవుతారు.

కాలూకాలలో రెవిన్యూ అడ్మినిస్ట్రేషను బాగాలేదని చెప్పడానికి విచారిస్తున్నాను. ఇదివరకు తహశీల్దారులు గెజెటెడ్ కాదు. ఇప్పుడు వారిని గెజెటెడ్ ఆఫీసర్సుగా చేశారు. అందువల్ల రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్సు వీరి matters లో మాటిమాటికీ interfere కాని పరిస్థితు లున్నాయి. వీరికికూడా పెద్ద హోదా వచ్చింది. కాని వారు గెజెటెడ్ హోదాకు తగినట్లుగా administration నిర్వహించడం లేదని ప్రభుత్వం గమనించాలి. మా జిల్లాలో 3, 4 మంది తహశీల్దారులు తప్ప above suspicion లో వుండటంలేదు.

ఎందుకు ఆ విధంగా ఉండాలి? కలెక్టరు ఎందుకు శ్రద్ధ తీసుకోకుండా ఉండాలి? ఐ. ఏ. ఎస్. ఆఫీసర్లను కలెక్టర్లుగా వేస్తున్నాము. ఏ కలెక్టరువచ్చినా తాలూకా లెవెలులో కరప్షన్‌కు అతీతంగా ఉండేటట్లు వ్యవహారం జరగడంలేదు. కాగితాలు సంవత్సరాలతరబడి ఆగిపోతున్నాయి. ఎన్నోసార్లు మీవంటి వారు రిప్రెజెంటేషన్సు చేసినా ఉపయోగాలు కాకుండా అట్లాగే ఉండిపోతున్నాయి. కరప్షన్‌గురించి మేము చెప్పినపుడు individual cases యివ్వాలని అంటూంటారు. Individual cases చెప్పవలసిన అవసరం మాకు ఏమి ఉన్నది? జనరల్‌గా ఉన్న పరిస్థితులను

చెబుతున్నాము. It is for the Government to look into these matters and rectify the defects. అంతేకాని, individual cases తీసుకురావాలని అడగడానికి పూనుకో కూడదు. మేము చెప్పిన అభిప్రాయము సమంజసమో కాదో జిల్లాలోని శాసనసభ్యులను పిలిచి తెలుసుకోవచ్చును. ఈ విధంగా తాలూకా లెవెలులో administration improve చేయడానికి ప్రయత్నంచేసి కరప్షన్‌కు అతీతంగా ఉండేట్లు ప్రయత్నంచేయాలని కోరుతున్నాను.

శ్రీ జె. నరసింగరావు (సిర్పెల్లి) : అధ్యక్షా, రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ నా అభిప్రాయాలను తెలియజేస్తున్నాను. వారు ఇచ్చిన నోట్‌లో ఒక మాట చెప్పారు. Additional assessment సవరణచట్టంవల్ల కావలసిన relief దొరికిందని చెప్పారు. అదేమాట ఆర్థిక శాఖామాత్యులు వారి బడ్జెటుప్రసంగంలో కూడా చెప్పారు. Relief దొరికింది; లేదనడం లేదు. తెలంగాణాలో ప్రైకాలువలను కొన్నిచోట్ల "నాత్తనాలు" అని వ్రాశారు. ప్రైకాలువలు అనేదానికి "నాత్తనాలు" అనేది ఉర్దూపదం. ఎకరానికి ఒక మనిషి చొప్పున నారు తీస్తాము. ఆరు నెలలవరకు పనిచేయవలసి ఉంటుంది. రెండవపంటకు పనిచేయవలసి ఉంటుంది. కాని ఈ రెంటిని వేరువేరు sources గా పరిగణిస్తున్నారు. ఈ విధంగా భావించడం సమంజసంగాలేదని భావిస్తూ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఈ విషయం మా జిల్లాలో tour చేసినప్పుడు వారి దృష్టికి తెచ్చాము Favourable గా consider చేస్తామనికూడా అన్నారు. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. అధికపంటలు పండించాలని అందరూ ప్రభుత్వంతో సహకరించాలని మనం కోరుతున్నాము, ప్రభుత్వంనుంచి ఏ సహాయంకూడా అడుగకుండా అధిక పంటలు పండించాలని మనం అంటున్నప్పుడు కేవలం పర్మిషన్ లేదుకాబట్టి త్రవ్వకూడదనేది ఆ spirit కు వ్యతిరేకంగా భావిస్తూ ప్రభుత్వ సిబ్బంది చేసే కార్యక్రమం బాగుండలేదని వారిదృష్టికి తెస్తున్నాను. ఇక జాయింటు పట్టాల విషయం ఉంది. ప్రభుత్వంనుంచి సబ్సిడీరూపంగా కాని, అప్పులురూపంగా కాని ఏ సహాయం పొందాలన్నా ఉమ్మడిపట్టా ఉండేటప్పుడు రెండవ ఆయన కూడ ఒప్పుకుంటేనే కాని మీకు యివ్వము అని అంటున్నారు. ఇద్దరిలో ఒకాయన ఒప్పుకోకపోతే అప్పులు దొరకడం సాధ్యం కాకుండా ఉంటున్నది. ఈ సందర్భంలో ముఖ్యంగా సమితి లెవెలులో రైతులకు చాలా కష్టాలు కలుగుతున్నాయి. పట్టాలు విషయంలో తొందరగా చేస్తామని అన్నారు. అతి తొందరగా చేస్తే బాగుంటుంది. Lands exchange గురించి ఒక విషయం మనవిచేస్తున్నాను. గ్రామ పంచాయతీకి ఏ స్కూలుకైన బిల్డింగు కట్టుకోవాలంటే ప్రభుత్వభూమిగా వుండే బంజరుకాని గైరాన్‌కాని అనుకూలంగా లేకపోతే వేరేభూమిని తీసుకుని ప్రభుత్వభూమిని ఇచ్చేందుకు సుళువైన మార్గం కానూన్ ప్రకారం లేనందువల్ల చిక్కులువస్తున్నాయి. Exchange చేసే పద్ధతి కల్పిస్తె బాగుంటుందని అభిప్రాయపడుతూ ఈ అభిప్రాయాలను గమనించి త్వరలో చర్య తీసుకుంటారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

श्री रामचन्द्र राव देशपांडे (नारायणखेड) अध्यक्ष महोदय, आज मैं रेवेन्यू डिमेड के संबंध में चन्द चीजें सभा के सामने रखने का प्रयत्न करूँगा। इसके पूर्व मैं एक चीज आपकी दृष्टि में लाना चाहता हूँ। जब कभी हमारे मन्त्रियों के सामने कोई चीज लाई जाती है तो यह कहा जाता है कि स्पेसिफिक केसेस लाए जाएँ। जब हम उनकी दृष्टि में स्पेसिफिक केसेस लाते हैं तो कहा जाता है कि जनरल चीजें बतलायी जाएँ। ऐसा नहीं होना चाहिए। जब कभी हम सभा के सामने कोई चीज रखते हैं तो इनको प्रतिनिधित्व मानते हुए इस पर सहानुभूतिपूर्वक विचार करें तो अच्छा होगा।

अब मैं आपके सामने यह बतलाऊँगा कि हमारे पास जो लैंड रेवेन्यु एसेसमेंट एक्ट पास हुआ है उस पर किस प्रकार अमल हो रहा है। इस पर ध्यान दिया जाए तो अच्छा होगा। जिस समय लैंड रेवेन्यु एसेसमेंट एक्ट आया तो यह कहा गया कि हमारे पास भूमि कर की धाराएँ २५–३० साल पहले की है। आज बाजार के भाव बढ़ गये हैं, भूमि की कीमत बढ़ गई है, उनसे लाभ भी अधिक हो रहा है इसलिए भूमि कर की धाराओं को भी बढ़ाने की आवश्यकता है। लेकिन मैं इस संबंध में यह कहने पर विवश हूँ कि कुछ ऐसे एरियाज़ भी हैं जहाँ सरवे सेटलमेंट हो चुका है, धाराओं में कमी या ज्यादती भी हो चुकी है। इसके बावजूद भी उन पर अब फिर एडीशनल एसेसमेंट लगाया जाना, कोई उचित बात नहीं है। मैं आपको बताऊँगा कि नारायनखेड में ऐसे २५, ३० ग्राम हैं जहाँ सेटलमेंट हो चुका है। इसके बावजूद यह कह कर कि उनकी धाराएँ २५–३० साल पहले की हैं उनके टेक्स में आधिक्य कर दिया जाना कोई सामंजस्य की बात न होगी।

इसके बाद मैं एक और चीज़ आपको बतलाऊँगा। बजट डिसकशन के समय पर भी मैंने कहा था। अन्दोल ताल्लुके का मसला हजारों, लाखों रुपये का मसला है। यह कह कर कि यहाँ रेवेन्यु को रिवाइज करने की आवश्यकता है खुशकी भूमि पर प्रति एकड दो आने और तरी पर चार आने बंदोबस्त चारजेस के नाम से स्पेशल लेवी वसूल की गयी। लेकिन आज तक वहाँ बंदोबस्त नहीं हुआ। और दुःख की बात तो यह है कि आज तक न केवल यह स्पेशल लेवी वसूल की जा रही है बल्कि इस स्पेशल लेवी को बढ़ा कर भी सब पर एडीशनल रेवेन्यु लिया जा रहा है जो अन्याय है। मैं सम्माननीय मंत्री जी से प्रार्थना करूँगा कि वे न केवल इसको रुकवाये बल्कि इस प्रकार जो अधिक वसूल किया गया है उसको रिफंड करवाने की भी कोशिश करें ताकि किसानों को न्याय मिल सके।

इसके बाद मैं एक और चीज सभा की दृष्टि में लाना चाहता हूँ। रेवेन्यु डिमेंड पर जो नोट दिया गया है उसमें यह बतलाया गया है कि जहाँ फसलें खराब हो जाती हैं तो सरकार उनको सुविधा दे रही है। लेकिन इस संबध में एक चीज विचारणीय है। मैंने रबी और खरीफ की फसलों के ताल्लुक से कई बार प्रतिनिधित्व किया है कि अतिवृष्टि और अनावृष्टि के कारण फसलें खराब हो गई हैं, लेकिन इस पर आज तक कोई अमल नहीं होता। उदाहरणार्थ मैं आपको यह बतलाऊँ कि मैंने अपने नियोजिक वर्ग के ताल्लुक से यह बात मंत्री जी की दृष्टि में लाई थी कि हमारे पास रबी की फसलें अच्छी नहीं है और जवार की फ़सल खराब हो चुकी है। लेकिन इस पर कोई एक्शन नहीं लिया जाता। और जाहिर है कि वसूली हो चुकने के बाद एक्शन लेना या न लेना कोई अर्थ नहीं रखता। क्योंकि जो कुछ भी सुविधा मिलनी चाहिए वह समय पर मिले तो ही उसका लाभ हो सकता है।

एक और बात यह कही गई है कि हम एग्रीकलचरल प्रोडक्शन बढ़ाने का प्रयत्न कर रहे हैं। मैं यह बतलाना चाहता हूँ कि किसानों को कोई सुविधाएँ नहीं मिल रही है। मैं उदाहरणार्थ यह बतलाऊँगा, ताबी की फसल के लिए पोचारम के तालाब से जो पानी दिया जाता है वह सिर्फ जनवरी के बाद से ही दिया जाता है। आज अन्दाजा लगा सकते हैं कि इससे फसलें कैसी होंगी और इस तरह से उत्पादन कैसे बड़ेगा। वक्त पर पानी न दिया गया तो फसल का क्या हाल होगा। और यह सब होते हुए भी एडीशनल रेवेन्यु बढ़ाया जाता है आप सोच सकते हैं कि इससे किसानों को क्या उत्तेजना मिलेगी और हमारा उत्पादन किस तरह से बढ़गा।

मैं और दो चीजें यहाँ कहना जरूरी समझता हूँ। विलेज आफीशल्स के संबंध में मैं समझता हूँ कि इस बात पर कोई बहुमत न होगा कि वह हमारा मूलभूत आफीस है, उन ही पर हमारा तमाम संख्याशास्त्र अवलबित है। हम उनके लिये बजट में कुछ रूकूस भी मंजूर करते है लेकिन वह उन तक पहुँचती भी नहीं। नहीं मालूम उनमें क्या गोलमाल चलता हैं। उन्हें इनट्रीम रिलीफ के नाम से प्रति मास कुछ देना तय किया गया है। लेकिन वह भी उनको हर महीना नहीं मिलता। तीन-चार महीने का जमा होने के बाद जब वे उसको लेने के लिए जाता है तो उनसे कहा जाता है कि इस फंड में कुछ दो, उस फंड में कुछ दो। हर समय उसमें से कुछ न कुछ डिडक्शन कर लिया जाता है। यह ठीक बात नहीं हैं। उनको प्रति मास उबका पैसा मिलना चाहिए। एक और बात यह कि उनके टी० ए०

डी० ए० की योजना कर दी गई है । लेकिन सभा को यह सुन कर आश्चर्य होगा कि करीमनगर में उनके टी० ए० डी० ए० का खर्च तो डाल दिया गया है, इस पर उनकी दस्तखतें तो ले ली गई हैं लेकिन उनको आज तक पैसा भी नहीं मिला । मैं यह बात सरकार की दृष्टि में लाना चाहता हूँ । एसोसिएशन की ओर से भी यह बात दृष्टि में लाई गई है ।

नीरडी ऐसे लोग हैं जिन्हें १०–१५ रुपये महाना दिये जाते हैं । लेकिन तेलंगाना के ९ जिलों में से ६ जिले ऐसे हैं जहाँ आज तक उनको पेमेंट नहीं हुआ है । उनके लिये केवल बजेट में बड़े-बड़े आंकड़ बतलाये जाते हैं । लेकिन पैसा उन तक नहीं पहुँचता । समझ में नही आता कि उनका क्या हाल होगा । मैं आपको उदाहरण बतलाना चाहता हूं । हैदराबाद में ईस्ट, वेस्ट ताल्लुके महबूबनगर में शाद नगर, मेदक जिले में संगारेड्डी सिद्दीपेट ताल्लुके, करीमनगर में सुलतानाबाद, मंथनी ताल्लुके और नलगुण्डे में मिरियालगुडा, भोनगीर और नलगोंडा के ऐसे ताल्लुक ह, जयां नीरडियों को आज तक एक पैसा भी नही मिला है ।

व्हिलेज आफिस के बारे में यह कहा जाता है कि वह हमारा मूलभूत आफिस है जिस पर हमारे राजयंत्र का बड़ी हद तक आधार है । लेकिन उन लोगों को जिन पर यह रेकार्ड बनाने का जिम्मेदारी है यह रेकार्ड बनाने के लिए आप उन्हें क्या कानटिनजेनसीज देते हैं, उन्हें लिखन-पढ़ने के लिए कागज फार्म्स रजिस्टर्स वगैरह क्या देते हैं । तलगाना में उन्हें कागज-बहा के नाम से कुछ एमाऊंट दिया जाता था । लेकिन एक जी. ओ. एम. एस. नं० २३७१, १४ नवम्बर १९५९ जारी किया गया जिसके द्वारा यह कहा गया कि :—

With effect from the current Fasli 1369/if the froms and papers are supplied in full this amount should be stopped.

इसमें यह बतलाया गया है कि "If they are supplied in full" लेकिन देखिये कि आज क्या हो रहा है । उन्हें १०–१२ प्रकार के भिन्न-भिन्न रजिस्टर रखने पड़ते हैं । लेकिन उनको केवल एक पहानी–पत्रक दिया जाता है । दूसरे फार्म्स और रजिस्टर्स नहीं दिये जाते फिर भी उन्हें यह कागज-बहा नहीं दिया जा रहा है । मैं यह पूछना चाहता हूँ वे किस प्रकार रेकार्ड मेनटेन करेंगे जबकि उन न तो कागज, कलम, दवात, रजिस्टर, फार्म्स वगैरह देते हैं और न उनको कागज-बहा की रकम देते हैं ।

यह कहा गया है कि हम फ्लड विकटिम्स को बहुत-सी सुविधाएँ दे रहे है : लेकिन मैं यह कहूँगा कि यह सुविधाएँ सिर्फ शहर हैदराबाद और बडे-बडे शहरों की हद तक ही सीमित है । फ्लड विकटिम्स दूसरी जगहों पर भी है जिनके पास से कलेक्टर तक रिप्रजेनटेशन आये हैं । उनकी ओर भी दृष्टि की जाए तो अच्छा है इस संबंध मे मैं एक सरकूलर का कुछ हिस्सा पढ़ कर सुनाना चाहता हूँ :

In G. O. Ms. No. 2521, Revenue dated 21st Deceber 1960, there is a specil provision empoweing the local officers to incur expenditure by way of free supplying of clothing and food stuffs to the victims where they consider necessary.

फैर एक्सीडेंट्स के ताल्लुक से भी इसमें बतलाया गया है । लेकिन मैं यह बात सभा की दृष्टि में लाना चाहता हूँ कि बार-बार रिप्रजनटेशन करने के बावजूद भी कुछ नहीं होता । उन्हें जो ३० रुपये दिये जाने का प्राविजन है उसके लिये भी ६ महीने ८ महीने लग जाते हैं । फैर एक्सीडेंट की सूरत में अगर समय पर रिलीफ न मिले तो सोचने की बात हैं कि इसका लाभ क्या होगा ।

अन्त में मैं एक बात रजिस्ट्रेशन एंड स्टाम्प्स के बारे में कहूँगा । यह हमारे एडमिनिस्ट्रेशन का सबसे करप्ट डिपार्टमेंट है मैं यह कहने पर विवश हूँ । सबको यह बात मालूम है कि रजिस्ट्रेशन चारजेस ३% होते हैं । लेकिन रजिस्टार और सबरजिस्टार भी इसके सिवा ३% लिये वगैर रजिस्ट्री नहीं करते । वह खुले तौर पर यह लेते हैं और सरकार उनका कुछ नहीं कर सकती । इस संबंध में मैं एक और बात यह कहूँगा कि कोआप्रेशन के तौर पर आजकल लोगों को जो करजे दिये जा रहे हैं उनके बारे में यह कहा गया है कि उनकी रजिस्ट्री बिना मूल्य होगी लेकिन इनकी रजिस्ट्री के लिये भी तीन चार रुपये खुले तौर पर लिये जाते हैं । जब यह बात रजिस्टार और सबरजिस्टार के इल्म में लाई जाती है तब भी कोई अमल नहीं होता । इसकी ओर भी मैं दृष्टि आकर्षित करना आवश्यक समझता हूँ । मैं कहूँगा कि इस पर भी कोई योग्य अमल होना चाहिए ।

శ్రీ వి. రామారావు : అధ్యక్షా ! మన రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. భూమి సమస్య దేశంలో గొప్ప సమస్య అని అందరికీ బాగా తెలిసిన విషయమే. ప్రపంచంలో అన్ని ప్రాంతాలలో land reforms సందర్భంలో ఎంతో revolutions వచ్చిన సంగతి మనం బాగా గుర్తెరిగినాము. భూమిని ఎప్పుడైతే రిఫారం చేస్తామో అప్పుడు sociatistic pattern of society ప్రాంతం అంతా ఉంటుంది. ప్రజలందరికీ ఉంటుందని ఈ ప్రకారంగా భావించబడుతోంది. నిజంగా ఈ రాష్ట్రానికి ఉన్న భూమి ఎంత. అది ప్రజల క్రింద ఎంత ఉంది, పశువుల క్రింద ఎంత ఉంది, అడవుల క్రింద ఎంత ఉందని లెక్కకడితే 1/3 land రిఫారం కాకుండా ఉందని statistical report ప్రకారంగా చెబుతున్నాను. మన ఆంధ్రప్రదేశ్ statistical report pages 38, 39 లో Agriculture కు సంబంధించి 1959—60 లో figures చెబుతున్నాను.

The geographical area	6,74,51,693	acres
Grass cropped area	2,95,20,521	,,
Forest area	1,46,13,801	,,

cropped area, forest area ను geographical area నుంచి తీసివేస్తే మిగిలిన ఏరియా 2,33,17,304 ఎకరాలు. అయితే ఇంత భూమి ఈ ప్రకారంగా ఉందని అంచనాలు కనిపిస్తున్నాయి. Techno-economic survey, Andhra Pradesh, పేజి 254 1955—56 figures :—

Total land - area available for grazing	1,93,36,362
Total livestock	2,08,92,C00
Land available for one thousand livestock	659 acres

అయితే ఈ లెక్క చూస్తే మనుష్యుల కంటె పశువులు మేలని యీ ప్రకారంగా కనబడుతోంది. ఒక పశువుకి more than ½ area land ఉంది. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి 10 లక్షల ఎకరాల చిల్లర పంచినారని. 7 లక్షల ఎకరాలు పంచడానికి ఉందని అన్నారు. పంచిన 10 లక్షల ఎకరాలలో హరిజనులకు 50% వచ్చి ఉండవచ్చు. హరిజన జనాభా యీ రాష్ట్రంలో 50 లక్షలు. అయితే పంచిన 5 లక్షల ఎకరాల భూమిని 50 లక్షల హరిజనులకు పంచితే మనిషికి ఒక కుంట కూడా రాదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. హరిజనులకు ఇంతకు పూర్వం ఉన్న భూములు ఇనాం కుంటలు. డప్పుకి ఇన్ని కుంటలు, కొమ్ముకి ఇన్ని కుంటలు, వెట్టికి ఇన్ని కుంటలు అని ఈ ప్రకారంగా ఉంటున్నవి. ప్రభుత్వం పంచిన భూములు మనిషికి ఒక కుంట భూమి వస్తుందో రాదో

అందుకొరకు హరిజనులు పూర్తిగా landless అని ఏమాత్రం percentage భూమి లేదని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వం దగ్గర రిఫారం కాకుండా మిగిలిన భూమిని హరిజనులకు పంచితే ఆ భూమిమీద బ్రతికి జీవనం బాగుచేసుకొనడానికి మార్గం ఉంటుంది. హైదరాబాదు జిల్లా నైజాము జిల్లా సర్ఫ్-ఎ-ఖాస్ భూములు నైజాము ప్రభుత్వము 20 వేల ఎకరాల భూమిని ప్రభుత్వానికి విడుదల చేసినది. ఈ జిల్లాలో పూర్తిగా నైజాముకే భూమి ఉండడంవల్ల హరిజనులకు బీద ప్రజలకు అసలే ఏమీ దొరకలేదు. 20 వేల ఎకరాల భూమిలో 10 వేల ఎకరాల భూమినైనా హైదరాబాదు జిల్లాలోని హరిజనులకు పేద జనులకు పంచాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. షాబాద్ తాలూకాలో 30, 40 గ్రామాలున్నవి ఆ తాలూకాలోని ఒక గ్రామములో సర్ప్లస్ భూములు వున్నవి. చుట్టుప్రక్కల గ్రామాల పశువులు అక్కడకు రావడానికి చాల కష్టముగా వుంది. ఆ భూములను ఆ గ్రామములోని పేద ప్రజలకు పంచి ఇవ్వాలని ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి: (వాయల్పాడు) అధ్యక్షా! మన రెవిన్యూ డిమాండును ప్రవేశపెడుతూ land revenue 16 కోట్లు అని చెప్పారు. రైతుల పైన అధికమైన భారము పడినదని అందరికీ తెలిసినదే. అదనపు శిస్తు చట్టాన్ని రెండవ దఫా పరిశీలన చేసినపుడు కొన్ని మార్పులు చేశారు. ఆ మార్పుల సందర్భములో వర్గీకరణ ఇచ్చారు. అది శాసనము అయినది. కాని తాలూకాలలో ఈ వర్గీకరణ కార్యక్రమము పూర్తి కాలేదు. ఏయే చెరువులు ఏ వర్గీకరణ క్రిందకు వస్తాయనే పరిశీలన జరుగనందువల్ల శిస్తులకు సంబంధించి అనేక అవకతవకలు జరుగుతున్నవి. వర్గీకరణ చేసే సందర్భములో ఆయకట్టు నిర్ణయిస్తూ అనావారి ప్రకారము చేయడము జరిగింది. దాని ప్రకారము చవిటి భూములు కాలువలకు దూరముగా వున్న భూములను తొలగించబడినవి. కాని ఆ చవిటి భూములకు శిస్తు తగ్గించ బడలేదని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. దండి ప్రాజెక్టు వుంది. ఆ ప్రాజెక్టు క్రింద రెండవ కేటగిరిలోని భూములకు కూడ రు. 18/- లు శిస్తు విధించడం జరిగింది. రు. 15 నుంచి 18 ఒకటి, రు. 12 నుంచి 15 ఒకటి, రెండు కేటగిరీలు వుంటే చవిటి భూములకు కూడ ఇప్పుడు రు 18లు చెల్లించవలసి వస్తున్నది. ఆ ప్రాంతములో settlement జరగనందువల్ల ఏనాడో విధించిన రేట్లనే చెల్లించవలసి వస్తున్నది. కాబట్టి ఈ వర్గీకరణ కార్యక్రమము వెంటనే పూర్తిచేయాలని కోరుతున్నాను. జమాబందీ కాబోతున్నది. నగదిజాఫా చేయబోతున్నారు. కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వర్గీకరణలో లోపాలు రాకుండా చూడాలని మనవి చేస్తున్నాను. వాగుల నుంచి తీసుకొనే నీరుకు కూడ రు. 12/-ల చొప్పున విధించడము జరిగింది. త్రవ్వుకొన్న పర్రె కాలువ క్రింద సాగుకు రు. 7/- లు నిర్ణయము చేశాము. కాని అక్కడ రు. 12/- లే తీసుకొంటున్నారు. స్పష్టీకరణ లేనందువల్ల

అక్కడున్న అధికారులు record తయారు చేయనందువల్ల పత్రికాలువల క్రిందవున్న భూములకు కూడ రు. 12/-లే తీసుకొంటున్నారు. వర్గీకరణ పేరుతో అనేక అక్రమాలు జరుగుతున్నవి. ఒక శిస్తు వసూలుకు సంబంధించి తెలంగాణాలో ఈ సంవత్సరం మార్చి 15 వరకు టైము ఇచ్చినట్లు చెప్పారు. తెలంగాణాలో కూడా 3 సార్లు వసూలు చేసే పద్ధతి ఇదివరకే వుంది. కాని మొదటి కిస్తే డిసెంబరు 15 నుంచి ఆరంభమవుతుంది. జనవరి 21 వరకు గడువు rules లో వుంటున్నప్పటికి జనవరి రెండవ తేదీన శిస్తు కట్టకపోతే జప్తు చేయడానికి ఆర్డర్సు వుంటాయి. దానిని ఈ సంవత్సరం ఫిబ్రవరి 10 వరకు పొడిగించారు. తరువాత మార్చి వరకు పొడిగించబడినది. డిసెంబరు, జనవరి మాసాలలో రైతులకు పంటలు సరిగా చేతికి రావు. కోతలు కాగానే వెంటనే బజారులో తక్కువ ధరలకు అమ్ముకోవలసి వుంటుంది కాబట్టి ప్రతి సంవత్సరము మార్చి వరకు గడువును ఉంచాలని మనవి చేస్తున్నాను. పక్కా రసీదులు ఇవ్వాలని వుండని గ్రామాలలో పక్కా రసీదులు ఇవ్వడంలేదు. ఏ సంవత్సరానికి శిస్తు కట్టినట్లు కూడ తెలియకుండా చీటీలమీద వ్రాసి ఇస్తున్నారు. ఇక demand notice లు లేకుండా వసూలు చేయడము జరుగుతున్నది. శిస్తు వసూలు సందర్భములో demand notice ఇవ్వాలని మనవి చేస్తున్నాను. దేవరకొండ తాలూకాకు సంబంధించిన కొన్ని చీటీ కాగితాలు ఇవి. వీటిని పరిశీలించి ఆ తహసీలుదారుకు పంపాలని కోరుతున్నాను.

श्री नागनाथराव थम्मेवार (जोक्कल) अध्यक्ष महाशय जी, माननीय माल मंत्री जी ने जो डिमेंड्स पेश किये हे में उनका हृदयपूर्वक अनुमोदन करता हूँ। साथ ही मे इस डिमेंड के संबंध मे अपने कुछ विचार प्रगट करने का प्रयत्न करूँगा।

मैंने हाउस के सामने कई बार कहा है कि हमारा मदनूर ताल्लुका बहुत ही बॅकवर्ड है! यह वह इलाका है जो महाराष्ट्र से आंध्रप्रदेश में आया है। यह इलाके सरफेखास, जागीरात और पाएगाह से संबंध रखते थे जहाँ धाराएँ पहले ही से बढ़ी हुई थीं। लेकिन आज भी उनका सेटलमेट न करते हुए वसूली की जा रही है जो सही नही है। आप अन्दाजा कर सकते हैं कि दूसरो इलाकों मे तरी मालगुजारी १२ रुपये प्रति एकर है और हमारे इलाके मे डोंगली ऐसा मोजा है जहाँ खुशकीं जमीनात पर धारा १२ रुपये फी एकर है। इससे आपको मालूम होगा कि यहाँ दूसरे इलाकों के मुकाबले मे मालगुजारी तीन चार गुना बढ़ी हुई है। यहाँ की रबी और खरीफ की फसलें भी खराब हो गयी। फिर भी वहाँ के किसानों ने देश के अमरजेन्सी के हालात को देखते हुए न केवल मालगुजारी अदा किया बल्कि एन० डी० एफ० में भी आज तक ६० हजार रुपया दिया। तहसीलदार साहब के पास भी इस बात की रिपोर्ट है कि वहाँ की मौजूदा खरीफ की फसल खराब हो चुकी है। कलेक्टर साहब को भी यह बात मालूम है। ऐसी हालत में यह जरूरी है कि पहले वहाँ सेटलमेंट हो और उसके बाद रबी की हद तक कलेक्शन हो।

मैंने मंत्री महोदय से कल ही कहा था और पिछली ३ तारीख को चीफ मिनिस्टर साहब से भी कहा था कि वह हमारे ताल्लुके के बारे में सोचें। क्योंकि वह पहले सरफेखास पाएगाह और जागीरात के ग्राम थे। इसलिए उनका पहले सेटलमेंट हो जाना जरूरी है। क्योंकि वहाँ के लोगों में भी बहुत ही कवर्डनेस है। यदि सेटलमेट हो जाए तो उनको कुछ रिलीफ मिल सकता है। इससे वहाँ के लोगों की कुछ तरक्की भी होने की आशा है। इसलिए में मंत्री महोदय से बड़े नम्रतापूर्वक प्रार्थना करूँगा कि वह कलेक्टर साहब को लिख कर पहले सेटलमेंट करवाएँ और उसके बाद रेवेन्यु कलेक्शन हो तो अच्छा है।

दूसरी बात यह कि उस ताल्लुके के बैकवर्डनेस को दृष्टि में रखते हुए वहाँ तीन नाले कोलास नाला, एड़गी नाला और सत्तलवाडी विज्जलवाडी

नाले बन रहे हैं। मैं मिनिस्टर साहेब से प्रार्थना करता हूँ कि वे इन तीन नालों के डेवलपमेंट के लिए आग्रह करें। यदि वहाँ एक रेजर्वडेम तैयार हो जाए तो उससे वहाँ के लोगों का कुछ बेकवर्डनेस दूर होगा और वहाँ के लोगों में कुछ खुशहाली आएगी।

मेरी एक और प्रार्थना है कि इस वक्त मदनूर एक सब-ताल्लुका है जिसकी वजह से वहाँ स्टाफ कम है और इसके कारण काम भी बहुत कम हो रहा है। जो कुछ काम होता है वह समय पर भी नहीं हो सकता। मैं मिटिस्टर साहब से प्रार्थना करूँगा कि वह इसको पुरे तौर पर तहसील बनायें। ताकि वहाँ स्टाफ काफी रहे और काम पूरी तरह से और वक्त पर हो सके। इस बारे में मंत्री जी ने मुझसे वादा भी किया था। लेकिन उस पर आज तक अमला नहीं हुआ है। जिरकी वजह से काम में बड़ी रुकावट हो रही है। इसी तरह से मैंने उनसे मालगुजारी के बारे में भी कहा था। मैं मंत्री महोदय से प्रार्थना करता हूँ कि वह हमारे ताल्लुके के बकवर्डनेस को दृष्टि मे रखते हुए इसको एक स्पेशल केस बना कर सरकार में इसकी सिफारिश करें।

अध्यक्ष महोदय ने मुझे जो समय दिया इसके लिये उनका आभार मानते हुए मैं अपनी जगह लेता हूँ।

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, మిత్రులు పున్నయ్యగారు మాట్లాడుతూ రెవిన్యూ మంత్రిగారు ఎవరైనా వచ్చి కంప్లయింట్స్ దాఖలు చేసుకొన్నప్పుడు శ్రద్ధగా వింటున్నారని చెప్పారు. ఆ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. సాధారణంగా కంప్లయింట్స్ వచ్చినప్పుడు కనుక్కొంటారు, రికార్డ్సు తెప్పిస్తారు. అంతవరకు నా ధన్యవాదాలు. అయితే ఒక విషయం వుంది. మేము చెప్పినదానికంటె వారి రికార్డులో వున్నదే యదార్థమని, మేము చెప్పేదానిలో యదార్థం తక్కువనుకొనే అలవాటు వారిలో వున్నట్లు కన్పించింది. అది కొంచెం సరిచేసుకోవాలి, మాకు బాగా తెలిసినవే మేము చెబుతూవుంటాము. తగాదాలు వచ్చినప్పుడు సాధారణంగా ఉద్యోగస్థులు ఇచ్చే రికార్డు ఒక మోస్తరుగా వుంటుందని నాన్ అఫిషియల్‌గా వున్న రోజుల్లో ఆయనకు కూడా అనుభవం అయే వుంటుంది. మేము ఈ House నుండి చెబుతున్నప్పుడు పూచీతో చెబుతూవుంటాము కనుక ఇదివరకు చూపించే శ్రద్ధతోపాటు ఈ భావాన్ని కూడా కలిగివుంటే ప్రజలకు సౌకర్యంగా వుంటుంది. మిగిలిన ఐడియాలు, లక్ష్యాలు ఎలా ఉన్నప్పటికీ ఎడ్మినిస్ట్రేషన్‌లో మనకు కావలసింది ప్రజలుచెప్పిన మాటలు మంత్రులు శ్రద్ధగా వింటున్నారు, దర్యాప్తు చేస్తున్నారు. అంటే ప్రజలకు సంతోషంగా వుంటుంది, ఫలితం ఏమైనప్పటికీ వారు శ్రద్ధగా వుంటున్నారని చెప్పిన మాటను నేనుకూడా అంగీకరిస్తున్నాను. వినే మంచి లక్షణాన్ని వారు చూపిస్తున్నారని నేను మనవి చేశాను.

ఇక మంత్రిగారు మాకిచ్చినవారి note లో gross receipts under the head IX Land Revenue for the year 1963-64 are estimated at 16.50 crores అని అంతకుముందు మాకిచ్చిన పుస్తకాలలో 1963-64 సంవత్సరంలో 17 కోట్ల 88 లక్షలని వ్రాసివుంది. ఎందుకు ఈ వ్యత్యాసం వచ్చిందో నాకు తెలియడం లేదు. తరువాత పేరాగ్రాఫ్‌లో వారు లాండ్ రెవెన్యూ ఎన్‌హాన్స్‌మెంట్ యాక్టు విషయం ప్రస్తావించారు. క్రిందటి జూన్, జూలై నెలలలో దానిపై భారతయుద్ధం అంత యుద్ధం అయింది. అప్పుడు ఒప్పుకోకపోయినా తరువాత కొంత మార్చారు. ఆ మార్చింది కూడా ఇబ్బందులలో వుంది. మొదటవున్నంత ఇబ్బంది లేకపోయినా మొత్తానికి ఇబ్బందులలో తారతమ్యాలతో కూడుకొన్నదని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఆ విషయంపై ఇప్పటికప్పుడే ఒకటి రెండు రిట్ పిటిషనులు హైకోర్టులో పెండింగ్‌లో వున్నాయి. అవి మంత్రిగారికి notice కు వచ్చాయో లేదో రేపుకూడా ఒక రిట్ పడబోతున్నదని ఎవరో వచ్చి నాతో చెప్పారు. దాని లీగాలిటి, వేలిడిటి గురించి ఇదివరకు చెప్పినదానికంటే హెచ్చుగా చెప్పవలసిన అవసరం లేదు. కాని మంత్రిగారికి ఒక విషయం చెప్పాలి. కొత్తగా చేసిన ఎసెస్‌మెంట్ యాక్టు క్రింద East Godavari జిల్లాలో ఏలేరునది వుంది. ఆ నదిపై రిజర్వాయర్ కట్టాలని 1953-54 సంవత్సరంలో investigation జరిగింది. కాని ఇంతవరకు అది కట్టక

పోవటంవల్ల ఒక్కొక్కసారి floods రావటం, మరొకసారి అసలు సప్లయి లేకపోవటం జరుగుతూవుండటంవల్ల ప్రజలు ఎంతో బాధ పడుతున్నారు.

అయినా ఏ కారణంవల్లనో తెలియదుకాని ఈ మధ్య సర్వే డిపార్టుమెంటువారు వచ్చి నీరు సప్లయికాని భూములకు, మైలెండ్ లాండ్స్‌కు కూడ double crop అని వ్రాసి కొత్తగా చేసిన శాసనం క్రింద double crop assessment వసూలు చేసినట్లు నాకు ఫోగట్టా వచ్చింది. కొన్ని గ్రామాల పేర్లు మంత్రిగారికి మనవి చేస్తాను. ఏలేరులో మైలెండ్ లాండ్స్‌వున్న గ్రామాలు రాయవరం, దొంతమూరు, ఆర్. తిమ్మాపురం, వెందుర్తి ఇక్కడున్నవన్నీ single crop lands వాటికికూడ cess తో కలిపి 32 రూపాయలు వరకూ వసూలు చేస్తున్నారు. అనగా అది double crop assesment అయింది. అలాగే కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం, రామకృష్ణాపురం, వీరవరం గ్రామాలలో single crop lands అయినా double crop అని ఎందుకు వ్రాశారో తెలియదు. Actలో clarification లేకపోవటం వల్ల నేమోననుకొంటాను. పూర్వకాలంలో మా ప్రాంతంలోని wet lands లో సింగిల్ క్రాప్, డబుల్ క్రాప్, దో ఫసలి అనేవి వుండేవి. Sugarcane crop ను దో ఫసలి అని అనేవారు దానికి double wet rate కంటె బాగా తక్కువగా వుండేది. వుంటే single crop rates కంటే నాల్గణాలు. కొన్నిచోట్ల single crop rates వసూలు చేస్తూ వుండేవారు. ఇప్పుడు sugar cane పండిస్తే double crop కు చేసిన మాదిరి వసూలు చేస్తున్నారు. అది పొరపాటనుకొంటాను. దానిగురించి మంత్రిగారు శ్రద్ధ తీసికోవాలని మనవి చేస్తున్నాను.

ఈ additional income అంటే state welfare కోసం ఖర్చు పెడతామని చెప్పారు మంత్రిగారిచ్చిన statement చూస్తే 1961-62 సంవత్సరంలో లాండ్ రెవెన్యూ క్రింద రు. 10 కోట్ల 21 లక్షలు వుంది. 1963-64 లో రు.17కోట్ల 68 లక్షలు అయింది. అలాగా 7 కోట్ల చిల్లర హెచ్చు అయింది. ఖర్చులు చూస్తే ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌కు 1961-62 వ సంవత్సరంలో రు. 26 కోట్లు అయితే 1963-64 లో రు. 33 కోట్లు అవుతుంది. అంటే land revenue లో అదనంగా వచ్చేదంతా దీనికే ఖర్చు అవుతుంది. అందుచేత నేను మనవి చేసేది మనం ఖర్చు చేసేదంతా State welfare కోసం ఖర్చు చేస్తున్నామని భ్రమ పడితే అది తప్పని, ఇకనైనా వసూలు అయిన డబ్బును ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌కు ఖర్చు చేయడం తగ్గించి, social development schemes పై హెచ్చు ఖర్చు చేస్తే ఇప్పుడు వచ్చేటన్ని complaints రావని మనవి చేస్తున్నాను.

అందులోను మంత్రిగారు ఆ విషయం చెప్పుతూ మరొకటి కూడా చెప్పారు. క్రిందటి సంవత్సరం మేము special గా drive ఇచ్చి చాలామట్టుకు బాగా వసూలు

చేశాము డబ్బు అని అన్నారు. అధ్యక్షా, తమకు కూడా జ్ఞాపకం ఉండవచ్చును. ఆ సందర్భంలోనే చాలా complaints వచ్చినాయి. చాలా బలవంతంగా వసూలు చేసినారని 11 కోట్లు దాకా చేయవలసి ఉంటే అందులో 5 కోట్లు రెండు నెలలలోనే చేశారంటే తప్పకుండా బలవంతంగా వసూలు చేయడం జరిగి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఒక ప్రత్యేకమైన సంఘటన విషయమై, 2, 3, పర్యాయాలు ఇక్కడ ప్రశ్నకూడా వచ్చింది. శ్రీకాకుళం జిల్లా లక్ష్మీనరసపేటలో జి. వి. రమణమూర్తి అనే ఆయన భార్యయొక్క పుస్తెలతాడు తీసుకొన్నటువంటి సంఘటన జరిగింది. దాన్ని గురించి అరగంటసేపు చర్చకు అవకాశం ఉంటుందని కూడా అనుకొన్నాము కాని ఏ కారణం చేతనో ఆ విషయం గురించి మంత్రిగారు మరిచిపోయినట్టు ఉంది. మేముకూడా అడగడం మరచిపోయాము. మొత్తానికి ఆ అరగంట చర్చ అవకాశం పోయింది. ఇప్పటి కైనా ఆ పుస్తె అన్నటువంటిది వాపసు చేసినట్లయితే ఎంతో బాగుంటుంది. ఈ మధ్యన ముఖ్యమంత్రిగారు శ్రీకాకుళం వెళ్ళినప్పుడు అక్కడ ఉన్నటువంటి ఒక సత్యాగ్రహి ఆనాటి చనువుచేత ముఖ్యమంత్రిగారితో ఈ విషయం చెప్పాడు. అతను 1930 లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనినటువంటివారు, కనుక ఆ పాత చనువుతో ఈ పుస్తెల తాడు సంగతి ముఖ్యమంత్రిగారితో చెప్పినప్పుడు వారికి కోపము వచ్చింది. ఏదో పెద్ద పదవులలో ఉన్నప్పుడు వారికి కోపము తెచ్చుకోవడం అనేది మామూలే అనుకొంటే, అందువలన ఏదైనా అభ్యర్థనతో వెళ్ళినటువంటివాడు, అది పడవలసిందే, కాని వారు ఏమన్నారంటే— అది కోపముతో అన్నారనుకోండి, నేను మెల్లగా చెప్పుతున్నాను— "విశ్వనాథంగారికి, లచ్చన్నగారికి వ్రాయండి. వారు ప్రశ్నలేస్తె మేము జవాబు చెప్పుతాము" అని కోపముతో అన్నారట. వాళ్ళను చెదరగొట్టటంమాట అలా ఉంచండి. కాని ఈ మోస్తరుగా విశ్వనాథంగారికి, లచ్చన్నగారికి వ్రాయండి అంటె, ప్రజలు ఏమనుకోవాలి. ప్రజలు మాదగ్గరకు రావడానికి భయపడడమో లేక social boycott చేయడం అనేటటువంటిదో జరుగుతుంది. ఈయన దగ్గరకు మనం వెళ్ళినట్లయితే ఈ పని కావచ్చును, వారూ మన జిల్లావాళ్ళే, మనతోటి జైలులో ఉన్నవాళ్ళే, ఇప్పుడు శాసన సభ్యులుగా ఉన్నారు, కనుక వారిదగ్గరకు వెళ్లుదాము అనే ఉద్దేశముతో ఉన్నవాళ్లు ఇటుపైన దూరంగా ఉంటారు రెండవది....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఇక ఆ విషయం వదలిపెట్టి తక్కిన విషయాలు మాట్లాడండి, ఆ విధంగా వ్రాసింది అది authentic అవునాకాదా, మరల దానిమీద వాదన వస్తుంది. కనుక ఇంకొకరి విషయం మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: ఉప్పుసత్యాగ్రహంలో అతను నాతో ఉన్నటువంటివాడు, అందుచేత చెప్పుతున్నాను. కాని అతని మాట అలా ఉండగా, మీకు, legislationsకు శాసన సభ్యులకు, మా హక్కులకూ భంగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దాన్నిగురించి సూచన చేశారు అయిపోయింది. ఇంక దానిమీద చర్చ ఎందుకు?

శ్రీ తెన్నేటి విశ్వనాథం : నా మనవి, దానివలన, ఈ House యొక్క privilege కూడా affect అవుతాయని. ఎక్కడైనా ఎవరైనా దేనిని గురించి అయినా complaint చేసుకొన్నట్లయితే, వలానా legislators తో నీవు చెప్పుకో అని వ్యంగంగా.... (interruption) అందుచేతను ఇటువైన ఆ విధంగా చేయవద్దని నేను మనవి చేస్తున్నాను.

అది అలా ఉంటూ ఉండగా, తరువాత lands విషయమై political sufferers exception చేశామని అన్నారు. చాలా సంతోషము. కాని ఒక కేసు మట్టుకు నేను మనవి చేసుకొంటున్నాను. వడ్డాది సీతారామాంజనేయులని ఒక కవి విశాఖ పట్టణము జిల్లాలోని మొట్టమొదట సత్యాగ్రహి. 1921 సంవత్సరంలోనే వారు సత్యాగ్రహంలో వారుపాల్గొన్నారు.“దండాలు,దండాలు భారతమాతకు మాదండాలు అందు కొని దీవించు...”అని పాటవ్రాసి 18నెలలు ఖైదులోకి వెళ్ళాడు. అతను భూమికొరకు application పెట్టుకొంటే, అది 5 ఏళ్లు, 6 ఏళ్లు, 7 ఏళ్లుగా అదే మోస్తరుగానే ఉండిపోయింది. ఈ మధ్యన నేను ఆ విషయం గురించి స్థానికమైనటువంటి ఉద్యోగస్తులకు ఉత్తరం వ్రాశాను. అయ్యా, ఇతను ప్రథమ సత్యాగ్రహి, అందరికంటె ముందుగా జైలుకు వెళ్ళినటువంటివాడు. ఇతను ఇప్పుడు చాలా కష్టమైన పరిస్థితులలో ఉన్నాడు, ఇతనికి సహాయం చేయాలి అని వారికి వ్రాస్తే దానికి వారు ఏమన్నారంటే, ఇక్కడ ఉన్న కాంగ్రెసు అధ్యక్షులనుంచి certificate తెచ్చుకొమ్మని అన్నారు. ఆయన 40 ఏళ్ళ క్రిందట సత్యాగ్రహంలో పాల్గొన్నటువంటివాడు. ఇప్పుడుఉన్న కాంగ్రెసు అధికారులందరూ కొత్తవాళ్లు; అందువల్ల నేను మనవిచేసేది ఆ rules కొంత సడలించి నావంటివారు, అతడు political sufferer అని చెప్పినప్పుడు, ఆ మాటమీద ఇచ్చే విధంగా కొంత ఆ rulesను సడలించవలసిందని కోరుతున్నాను. ముఖ్యంగా 20వ సంవత్సరంలోనో, 21 వ సంవత్సరంలోనో ఉన్నటువంటి సత్యాగ్రహుల విషయంలో సడలించవలసిందని నేను మనవి చేస్తున్నాను.

తరువాత Revenue Code విషయం గురించి చెప్పారు. మా అందరికి చాలా సంతోషము. దీని విషయం ఎప్పుడో 7,8,10 ఏళ్ళనుంచి కూడా అనుకొంటున్నాము. Law Commission Report కూడా చూశామని చెప్పారు, ఆ Law commission report మా అందరికి కూడా ఇచ్చినట్లయితే మేము ఎంతో సంతోషిస్తాము. ఇదివరకు మరో సందర్భంలో కూడా ఇది వచ్చింది. Law Commission Report అన్నీ ఇవి Departmental Reports వంటివి కావు. House

లో ఇవి అందరికి supply చేయవలసిందని, ఇప్పుడు వారి పరిశీలన కూడా అయిపోయింది. కనుక ఇక మాకు ఇవ్వడానికి ఎవరికేమీ అభ్యంతరం కూడదు. అది ఇచ్చినట్లయితే మేము చాలా సంతోషిస్తాము అని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇక village officers విషయమై ఏదో చెప్పారు. ప్రొద్దున ప్రశ్నోత్తర సందర్భంలో ఇది వచ్చింది. అనంతరామన్ కమిటి అవి ఏవో recommendations చేశారని, తరువాత ఉన్నితన్ కమిటి రిపోర్టు చూశామని నిన్న అంటె, ఆ report ఎప్పుడు వచ్చింది. emergency ఎప్పుడు వచ్చింది? ఈ మధ్య అట్టే కాలేదు. ఏదో interim relief ఇచ్చామని చెప్పారు. కాని మొత్తంమీద emergency అని ఈ విషయాలని ఆలస్యం చేసినట్లయితే మాత్రం చాలా ఇబ్బంది వస్తుంది. వాళ్లు ఉద్యోగస్తులని నేను మనవి చేయ లేదు. ఈ నాడు గ్రామాలలో కేటాయింపులకు పైనా ఇబ్బంది కలిగినట్లయితే. ఇది ఒక క్రొత్త social problem గా ఏర్పడుతుంది. చాలా ముఖ్యమైన కార్యాలన్నీ కూడా వారు నిర్వహిస్తున్నారు కాబట్టి తప్పకుండా ఈ విషయాలన్నీ మినిస్టరుగారు ఆలోచించి వీటిని నెట్టివేయకుండా, వారికి అందజేయవలసినటువంటి relief ఏదో వెంటనే ఇచ్చినట్లయితే వారు, మేము అంతాకూడా సంతోషిస్తాము అని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలోనే రివెన్యూ ఆఫీసర్సు war fund collections చేస్తున్న విషయం వచ్చింది. అసలు ఆంధ్ర దేశంలో దేశభక్తి లేదని నలుగురు అనుకొంటున్నారని, అందుచేత బలవంతం పెట్టారని అనకండి అని చెప్పారు. అయితే ప్రధానమంత్రి గారు దానికి జవాబు చెప్పినప్పుడు వారు మరొక విధంగా చెప్పారు. అది మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను– In a particular reference to the point of criticism, Mr. Nehru in his reply to the debate said– "Much has been said about the Defence Fund Collections. I consider that any pressure is collections in very wrong and highly objectionable". The Prime Minister said that unfortunately some times the State Governments or their officials go beyond their brief to show their competence. కనుక వీరు కూడా ఆ మోస్తరుగా చెప్పినట్లయితే, అక్కడ బలవంతం చాలావరకు తగ్గిపోయి నిజంగా దేశభక్తితో ఇచ్చినటువంటి డబ్బుతో ద్విగుణీకృతంగా, ఇంతకంటె మూడింతలు,నాలుగింతలు అవసరాన్నిబట్టి, మన అవసరాలను సమకూర్చుకొని దేశాన్ని రక్షించుకోవడం జరుగుతుంది. అందుకు అంతమందికూడా త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉంటారని నేను మనవి చేస్తున్నాను.

తరువాత జిల్లాలలో administration విషయమై పున్నయ్యగారు చెప్పినట్లు గానే ఒక్కొక్కప్పుడు ఏ లంచగొండితనం లేనటువంటి స్థలాలుఅన్నీ బాగా ఉంటాయా,

అటువంటిచోట్ల వెళ్ళలేము అనేటటువంటి నిస్పృహ కలిగిందేమో అన్న భావంతో వారు చెప్పారు. కొంతవరకు చాలా నిజము. మంత్రిగారు ఈ విషయమై గట్టిగా ఆలోచించి ప్రజలందరికికూడా ఒక సంతృప్తి కలిగేలాగున Revenue Office కు వెళ్ళినప్పటికీ వాళ్ళయొక్క పని అంతా సవ్యంగా అయ్యే మోస్తరుగా చేస్తారని ఆశిస్తున్నాను. మామూలుగా general administration ఏ విధంగా ఉన్నప్పటికి, జిల్లా administration చాలా ముఖ్యమైనటువంటిది. నూటికి 80మంది పల్లెటూళ్ళ వాళ్లు తాలూకా ఆఫీసు. R. D. O. Office, కలెక్టరు ఆఫీసు, వీటితో సంబంధం ఉన్నటువంటివారు కాబట్టి ఈ revenue administration మాత్రం మిగిలినటువంటి administrations అన్నింటికంటె కూడా ఇది బాగున్నది, మాలిన్యం లేకుండా ఉన్నదనేటటువంటి కీర్తి తేవలెనని నేను ప్రార్థిస్తున్నాను. నమస్కారములు.

శ్రీ పి. మల్లిఖార్జునరావు (ఎల్లవరం): అధ్యక్ష మహాశయా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్స్ బలపరుస్తున్నాను. ఈ డిమాండ్‌లో చూపించబడిన అంకెలలో వివాదగ్రస్థమైన విషయాలు అంతగా లేవు. ఈ నాడు ఉన్న సమస్యలలో ముఖ్యమైంది భూ సంస్కరణల సమస్య, ఇది చాలా కాలం నుండి వస్తున్న సమస్య. స్వాతంత్రం వచ్చిన తర్వాత భూసంస్కరణలలో చాలా మార్పులు వచ్చాయి. హైదరాబాద్ ప్రాంతంలో భూసంస్కరణలలో చాలా విప్లవాత్మకమైన మార్పులొచ్చాయి. స్వాతంత్రం రాకపూర్వం మన దేశం దాదాపు జమిందారీ వ్యవస్థతో కూడుకొన్నది. స్వాతంత్రం వచ్చిన తర్వాత పూర్తిగా యీ వ్యవస్థ తారుమారు అయినది. ఇప్పుడు అన్ని చోట్ల రైత్వారీ గ్రామాలున్నవి. పూర్వము మాదిరి జాగీర్దారీ గ్రామాలు, ఇమిందారీ గ్రామాలు, అగ్రహారాలు ఎక్కడా లేవు. ఇంకా కొన్ని చోట్ల కొన్ని ఇబ్బందులు ఉన్నవి. అవి తొలగించటానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. ఈ శాసన సభలోనే ఇజారా ఎబాలిషన్ బిల్లు ఒకటి ప్రవేశపెట్టారు. ఇజారాలోని ఇరెగ్యులర్ పట్టాస్ కేన్సిల్ చేయటానికి, కన్‌సెషనల్ ఎసెస్‌మెంట్ రద్దు చేయటానికి ఒక బిల్లు ప్రవేశపెట్టారు. చాలా సంతోషకరమైన విషయము. ఈ చర్య తీసుకొన్నందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. అయితే ఇందువల్ల రైతులకు కలిగిన ప్రయోజనము చాలా స్వల్పము. కన్‌సెషనల్ ఎసెస్‌మెంట్ రద్దు కావటం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. ప్రభుత్వం ఇజారాదార్ల రిసోర్సెస్ బాగుచేయడానికి నీటివసతులు విస్తృత పర్చటానికి అవకాశం కలిగింది. అంతవరకు సంతోషమే గాని—రైతుల స్థితి మాత్రం యథాప్రకారం గానే ఉండిపోయింది. రైతు ఏమీ బాగుపడలేదు. అతడు సిక్మీదారుగానే ఉండిపోతాడు గాని, అతనికి పట్టేదారీ హక్కు లభించదు. ఇజారాలో ఉన్న రైతులకు పట్టా హక్కులిస్తూ వారి పేర్లు కాస్రాపహాణీలో 13 వ కాలములో చేర్చవలసిందిగా ఇది వరకు ఆర్డర్ ఇష్యూ చేశారు. తర్వాత 13 వ కాలం నుండి వారిని డిలీట్ చేసి 16 వ కాలంలో చేర్చవలసిందిగా అనగా సాధారణ పాగుదార్లుగా కౌలు

దార్లుగా మాత్రమే వారిని రికగ్నైజ్ చేయవలసిందిగా గ్రామాధికారులకు ఆర్డర్ ఇచ్చినారు. తర్వాత మంత్రిగారి వద్దకు మేమంతా వెళ్ళి చెబితే, వారు సానుభూతితో పరిశీలించి తిరిగి వారిని 13 వ కాలంలో చేర్చవలసిందిగా గ్రామాధికారులకు ఆర్డర్ ఇస్తామని చెప్పినారు. కాని ఇంతవరకు గ్రామాలలో పాణీ రికార్డులలో ఏమీ మార్పు రాలేదు. చాలా వరకు గ్రామాలలో ఇజారా భూములన్నీ ఇజారాదార్లు పేరుమీదనే పట్టాలున్నవి. అక్కడున్న రైతులను కౌలుదార్లుగా మాత్రమే చేర్చినారు, కాబట్టి యీ విషయములో మళ్ళీ గ్రామాధికారులకు తగిన ఆదేశాలు పంపవలసినదిగా నేను మినిస్టర్ గారిని కోరుతున్నాను. ఇజారాకు సంబంధించి మరొక చిక్కు సమస్య ఉన్నది. లాండ్ రెవెన్యూ యాక్టు సెక్షన్ 67 ప్రకారంగా ఇజారాలో ఉన్నటువంటి రైతులందరు షిక్మీదారులుగా ప్రకటించబడ్డారు. అందులో ఏమీ సంశయం లేదు. చాలావరకు షిక్మీదారులు ఇజారాదార్లకు అంతో ఇంతో నష్టపరిహారం ఇచ్చి ఆ భూమికి పట్టాహక్కులు కొనుక్కున్నారు. కాని వారు షిక్మీదారులు గానే నమోదు చేయబడుతున్నారు. లాండ్ రెవెన్యూ యాక్టు సెక్షన్ 67 ప్రకారం ఎవరైన షిక్మీదారు ఆర్. డి. ఒ దగ్గర దరఖాస్తు పెట్టుకొంటే, ఇజారాదారు అనుమతి పైన అతడు పట్టా హక్కు పొందటానికి అవకాశం ఉంది. ప్రభుత్వం చట్టంలో మాత్రం యీ అవకాశం కల్పించ బడిందిగాని, యీ అవకాశాన్ని వినియోగించుకొనే రైతులు చాలా తక్కువ. దానికి కారణం రైతుల అజ్ఞానం కావచ్చును, లేక స్థానిక పరిస్థితులు కావచ్చును, లేక భూస్వాముల వత్తిడి కావచ్చును. రైతులకు తమంతట తాముగా యీ చట్ట ప్రకారం హక్కు వినియోగించుకొనే శక్తి లేదు. కాబట్టి ప్రభుత్వమే శ్రద్ధ తీసికొని, షిక్మీదారులను పట్టాదార్లుగా డిక్లేర్ చేస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. కౌలుదారీ చట్టం లోని 47 వ సెక్షన్ ప్రకారం ప్రభుత్వం ఎలా చేయకుండా క్రియవిక్రయాలు జరిగిన భూముల యొక్క క్రయవిక్రయాలను చట్టబద్ధం చేయాలని మంత్రిగారు ఆతురత పడుచున్నారు. కాని ఇందుకు కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమీషన్ వారు కొన్ని అభ్యంతరాలు చెబుతున్నారంటున్నారు. మంత్రిగారు తిరిగి ప్రయత్నం చేస్తామంటున్నారు. కాని దీంట్లో ఒక చిక్కు వచ్చింది. ఇంత వరకు ఎక్కడా జిల్లాస్థాయిలో పెద్ద ఎత్తున ఎవిక్షన్స్ జరగలేదు ఎవిక్షన్స్ జరపమని రెవెన్యూ డిపార్టుమెంట్ వారు ఏమీ ఆర్డర్స్ ఇవ్వలేదు గాని నిజామాబాద్ కు సంబంధించిన ఒక కేసులో హైకోర్టు వారు ఒక తీర్పు ఇచ్చారు. సెక్షన్ 49 ప్రకారం ప్రభుత్వ అనుమతిలేకుండా జరిగిన భూమి క్రయవిక్రయాలను సక్రమమైన క్రయవిక్రయాలు కావు కాబట్టి హైదరాబాద్ కౌలుదారీ చట్టం 98 సెక్షన్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎవిక్షన్ చేయించవచ్చునని ఒక తీర్పు ఇచ్చారు కాబట్టి ఇది ఒక ప్రమాదకరమైన విషమ సమస్యగా ఉన్నది ఈ విషయంలో కొంత మంది శాసన సభ్యులము వెళ్ళి మంత్రిగారికి మనవి చేశాము. వారు ఆలోచిస్తామన్నారు. వారు యీ విషయంలో సత్వరమే చర్యలు తీసుకొంటే

బాగుంటుందని అభిప్రాయపడుతున్నాము. ఇంత వరకు ఎక్కడా బేదఖలు జరగలేదు గాని, హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత ఆందోళన, అలజడి మాత్రం దేశంలో ఏర్పడింది. దీనిని చాలా ప్రధాన సమస్యగా తీసుకొని మంత్రిగారు సత్వరమే దీని పరిష్కారానికి తగు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ బి. నాగభూషణ రావు (వరంగల్): అధ్యక్షా, భూమిపై అదనపు శిస్తు చట్టం అమలులోకి వచ్చింది. ప్రభుత్వం శిస్తు పెంచింది. గ్రామాలలో మాత్రం రైతులు చాలా బాధలు పడుతున్నారు. సిమెంట్ ఏ మాత్రం రైతుకు దొరకటం లేదు. బస్తా 15 రు.లు. పెట్టి పట్టణాల నుండి కొనుక్కుపోతున్నారు. అమోనియా సల్ఫేట్ కలెక్టర్‌ను అడిగితే దానికి బదులు ఇతర ఎరువులు వాడుకోమని చెబుతున్నారు. అమోనియా సల్ఫేట్ రైతులకు దొరకటం లేదు. నేను నందికొండ గ్రామ వ్యవహారం చెప్పదలచుకొన్నాను. చీఫ్ మినిస్టర్‌కు, రెవెన్యూ మినిస్టర్‌కు టెలిగ్రామ్స్ పంపించటం జరిగింది. అక్కడ పోలీసు జులుం గురించి వారి దృష్టికి తేవటానికి ఇక్కడ కాల్ ఎటెన్షన్ మోషన్ ఇచ్చాము. కాని దానికి చీఫ్ మినిస్టర్ గారు జవాబు చెప్పలేదు. అక్కడి రైతులు జమీందార్ల జాగీర్దార్ల బాధలకు గురి అవుతున్నారు. ఐదెకరాల భూమిలో ఉన్న వరి పంట నేలపాలైంది. ఆ పంట కోసుకోటానికి కూడ అవకాశం ఇవ్వలేదు. అది చాలా విచారకరమైన విషయము. కలెక్టర్‌కు, ఆర్. డి. ఒ కు తహశీల్దార్‌కు ఎన్నోసార్లు చెప్పాము. వాళ్ళు వచ్చి చూచిన తర్వాత, దాదాపు 10, 15 మంది రైతులను పోలీసులు కొట్టి జైళ్ళలో పెట్టటం జరిగింది. రెవెన్యూ మంత్రిగారు వరంగల్ వచ్చినపుడు 11 మంది ఎం. ఎల్. ఏలు, 2 ఎం. పి లు కలసి వారికి మెమోరాండం అందజేయటం జరిగింది. అయినా వారెట్టి శ్రద్ధ తీసుకోలేదు. కోర్టులో కేసులు నడుస్తున్నవి. కాని రైతులు బాధపడటం తప్పలేదు. జిల్లా లెవెల్‌లో అసలు ఎడ్మినిస్ట్రేషన్ ఉన్నదా, లేదా అని అనిపిస్తున్నది. మంత్రిగారు విచారించి, అక్కడి రైతులకు తగు న్యాయం కలుగజేయాలని కోరుతున్నాను. అక్కడ 4 వేల ఎకరాల భూమి రైతుల క్రింద, 25 వేల ఎకరాల భూమి జాగీర్దార్ల క్రింద ఉన్నవి. అక్కడ సర్వే చేసి ఆ 4 వేల ఎకరాల భూమి ఆ రైతులది అని రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు ఇంతవరకు చెప్పిన పాపాన పోలేదు. పరకాల తాలూకా బేగం ఏరియాలో ఇప్పగింజల కంట్రాక్ట్ ఒక కంట్రాక్టర్‌కు ఇవ్వబడింది. అయితే ఒక ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కంట్రాక్టర్ ఇక్కడ గింజలన్నీ వసూలు చేసుకొని పోతుంటే, రెవెన్యూ బోర్డు మెంబరు మొదలుకొని కమీషనర్ గారి వరకు అందరికీ మెమోరాండాల ద్వారా తెలియజేసినప్పటికీ, ఏ మాత్రం ఆ ఎక్సైజ్ కంట్రాక్టర్‌కు సహాయం చేయలేదు. ఈ సంవత్సరం నాలుగైదు వేల రు.లు అతను నష్టపడ్డాడు. ఇంకా ఆ కేసు నడుస్తూనే ఉంది.

4, 5 వేల రూపాయలు అతను ఈ సంవత్సరం నష్ట పడ్డాడు. ఆ కేసు యింకా నడుస్తూనే ఉన్నది. పోలీసుల దగ్గరకు పొమ్మంటారు. Excise Department వారు ఏమి చేస్తున్నారు ? వారికి ఎందుకు సౌకర్యాలు కల్పించరో, వారికి ఎందుకు రక్షణ యివ్వరో అర్థం కావడం లేదు. ఆ విషయంలో కూడ విచారణ చేయమని కోరుకున్నాను Rent control వ్యవహారాలు ఉన్నాయి. నేను వరంగల్ విషయం చెప్పుతున్నాను. ఎన్నో కేసులు pending లో ఉన్నాయి. మూడు సంవత్సరాలు అయింది. ఆ కేసులు విచారణ చేయబడవు. ఇళ్ళల్లో ఉండే వాళ్ళను వెళ్ళగొట్టాలని ప్రయత్నం చేస్తూ ఉంటారు. చిన్న చిన్న వ్యాపారస్థులు యిళ్ళల్లో ఉండే వాళ్ళను వెళ్ళగొట్టాలని ప్రయత్నం చేస్తారు. మంచి మంచి ఆస్తిపరులు కోర్టుకు వెళ్ళి కేసులు పెడుతూ ఉంటారు. మూడు సంవత్సరాలు గడుస్తుంది. ఉద్యోగం వదలుకోనో, వ్యాపారం వదలుకోనో పోవలసి వస్తుంది. ఎంతో యిబ్బంది పడుతున్నారు. Rent control వ్యవహారాలు R. D. O. క్రింద తీసివేసి కోర్టులకు యిచ్చి నట్లయితే తొందరగా ఫైసలా అవుతాయేమో ననుకుంటున్నాను, లేకపోతే expedite చేయడానికి orders pass చేయాలని కోరుతున్నాను. Land acquisition వ్యవహారాలు కూడ రెవిన్యూ officers క్రిందనే ఉన్నాయి. బీదవారి భూములు తీసుకుంటూ ఉంటారు, ధనవంతుల భూములు తీసుకుంటూ ఉంటారు. బీదవారి భూములు acquisition చేసినప్పుడు ఎంత అన్యాయం జరుగుతుందో చెప్పడానికి వీలు లేదు. పోయిన అసెంబ్లీ సమావేశంలో కూడ చెప్పాను. ఎరుకలవారి భూమి రెండు ఎకరాలు తీసుకున్నారు. మొత్తం వారికి యిచ్చిన compensation 600, 700 రూపాయలు. వారికి డబ్బు లేదు, బీదవారు కోర్టుకు పోలేరు. అదే ధనికుల భూమి acquisition చేసినట్లయితే, High Court, Supreme Court దాకా వెళ్ళి ఎక్కువ ధరను వసూలు చేస్తున్నారు ప్రభుత్వం దగ్గర కాబట్టి land acquistion విషయంలో జాగ్రత్తగా ఆలోచించి కలెక్టర్లు గాని, R. D. O. లు గాని ఒక policy ఏర్పాటు చేసి యింత ఖరీదు యివ్వాలని నిర్ణయం చేయాలి Land acquisition proceedings పూర్తి కాకపోవడం వల్ల ఆ bridge యింతవరకు కట్టలేదు. ఇంతలోకి emergency వచ్చింది. అది ఏమి అవుతుందో తెలియదు. రెండు సంవత్సరములనుంచి జరుగుతున్న ఈ కేసు పూర్తి అయి నట్లయితే యిప్పటికి bridge మొదలు పెట్టే వారు. మాకు ఎంతో సౌకర్యం ఉండేది. ఇది వరకు అసెంబ్లీలో కూడ చెప్పాను. 40 వేల మంది ప్రజానీకం పట్టణానికి రావాలంటే దోవ లేదు. రోజుకు 30, 40 సార్లు ఆ railway gate వేస్తూ ఉంటారు. ఎంతో యిబ్బంది కలుగుతూ ఉన్నది. కాబట్టి land aquisition వ్యవహారాలు expedite చేయడానికి ఒక ప్రత్యేకమైన R. D. O. ను ఏర్పాటు చేయడమో

లేక పోతే అది కోర్టు ద్వారా చేయడమో జరగాలి. పట్టణాలలో ఉన్న భూములు అమ్ముకొనే టప్పుడు ఎంతో ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. Co-operative Societies కు గాని, బీదవాళ్ళకు గాని చౌక ధరలకు దొరకడం లేదు. రేవిన్యూ శాఖా మాత్యులు గారు పట్టణాలలో ఖాళీగా ఉన్న భూముల పైన కొంత శిస్తు చెల్లించాలి. అన్నారు దానితో పాటు surcharge కూడ వసూలు చేయాలి. 20,30 రూపాయలకు ధనికులు అమ్ముకుంటున్నారు land acquisition చేసినప్పుడు మూడు, నాలుగు సంవత్సరాల క్రిందట ధరలు ఎట్లా ఉన్నాయో చూసి యిస్తు ఉంటారు. అట్లాగే అమ్ముకున్న ధరల మీద కూడ registration చేసే టప్పుడు surcharge వసూలు చేసినట్లయితే ఎక్కువ ధరలకు బీద ప్రజానికానికి అమ్ముడు పోకుండా చౌకలో దొరుకుతుందని మనవి చేసుకుంటున్నాను గ్రామాధి కారుల విషయంలో విశ్వనాథం గారు చెప్పారు. వాళ్ళకు వంశ పారం పర్యంగా వచ్చే అధికారాన్ని మనం లాక్కొంటున్నాము, L.D.C. కి గాని లేక మాధ్యమిక తరగతులకు చెప్పే ఉపాధ్యాయుడికి యిచ్చే జీతం కూడ యివ్వడం లేదు. వాళ్ళకు ఉండే రక్షణలన్ని లాగేసుకున్నాము. వాళ్ళకు pension scheme ఉండదు. provident fund scheme ఉండదు. దాదాపు వాళ్ళతో వెట్టి చాకిరి తీసు కుంటున్నాము, పేరు మాత్రం గ్రామాధికారులు అని పెట్టినాము. ఆ పేరు తీసి వేసినా బాగుంటుంది. వారు ప్రభుత్వాధికారులా లేకపోతే వెట్టిచాకిరి చేసే వాళ్లా అనేది మనం తేల్చుకోవాలి, నిజంగా ప్రభుత్వాధికారులు అయినట్లయితే రాజకీయ ముఠాతత్వాలలో వాళ్లుపడుతున్న బాధలు యింతంత అని చెప్పడానికి వీలులేదు. అటు వంటి వాళ్ళకు సౌకర్యం ఏమిటి ? గవర్నమెంటు చపరాసి మీద అన్యాయం జరిగితే ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. గ్రామాధికారి పైన అన్యాయం జరిగితే అతనికి protection ఏమి లేదు, అన్యాయం చేసిన వ్యక్తి మీద చర్య తీసుకొనేదానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అతను ప్రభుత్వ ఉద్యోగియా లేక యింకెవరు అనే సంగతి తేల్చుకొని వారికి protection యివ్వాలి. వారిని సరైన పద్ధతులలో treat చేసి నట్లయితేనే గ్రామ పరిపాలన బాగు అవుతుందని మీ ద్వారా మనవి చేసు కుంటున్నాను. Political sufferers విషయంలో మేము పోయిన సారి అసెం బ్లీలో చెప్పుకున్నాము. వరంగల్‌లో 600 మంది political sufferers ఉన్నారు. District level లో చూసినట్లయితే యింకా హెచ్చుగా ఉన్నారు. వీళ్ళందరికి భూములు కేటాయింపు విషయంలో రెవిన్యూ మంత్రిగారికి ఒక సారి చెప్పుకున్నాము. మెమోరాండముల ద్వారా, కలెక్టరు గారి ద్వారా కూడ తెలియపరిచాము, ఎక్కడ భూములు ఉంటే అక్కడ వాళ్ళకు యిచ్చి నట్లయితే బాగా ఉంటుంది. ఇంతవరకు మా జిల్లాలో మొత్తం యిచ్చిన వారి సంఖ్య 20 కూడ లేదని మనవి చేసుకుంటున్నాను. ములుగు తాలూకాలో మానుకోట తాలూకాలో కొన్ని భూములు ఉన్నాయని నేను మొన్న ఒక deputation వెళ్ళినపుడు కలెక్టరు గారు చెప్పారు. వరంగల్‌లో స్వర్ణ

కారులలో 40 మంది political sufferers వున్నారు. స్వర్ణ కారుల విషయం మనం యిక్కడ debate చేశాము. వాళ్ళకు ఈ భూములు యిచ్చి నట్లయితే భూమి దున్నుకొని బ్రతకడానికి అవకాశం ఉంటుంది. వరంగల్ జిల్లాలో political sufferers కు ప్రత్యేకమైన policy ఏర్పాటు చేసి, ఒక నిర్ణయం కలెక్టరు గారికి అందచేస్తారని నేను ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు : (హుజూర్‌నగర్) అధ్యక్షా మహాశయా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టిన demand ను బలపరుస్తున్నాను. గత అసెంబ్లీ సమా వేశాలలో అదనపు శిస్తు బిల్లు వచ్చినప్పుడు చాల ఉద్రేకంతో కూడుకున్న చర్చలు జరిగిన తరువాత ప్రభుత్వం పునః పరిశీలన చేసినందువల్ల కొంత సౌకర్యం కలిగినమాట వాస్తవము. మంత్రిగారు యిచ్చిన note లో అదనపు శిస్తును అమలు పరిచే విధా నంలో యింకా యిటువంటి complaints వస్తే వాటిని సానుభూతితో పరిశీలిస్తాము అన్నారు, అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, పోయినసారి అసెం బ్లీలో కూడ మనవి చేశాము. జమీందారీ abolition తరువాత Estates లో survey resettlement జరిగింది. పూర్వపు రేట్ల కంటె హెచ్చు రేట్లు వేశారు. Additional assessment ఈ పద్ధతిలో పెంచినట్లయితే ప్రక్కన ఉండే ప్రాంతాల కంటె భూమిశిస్తు హెచ్చు అయిపోయి చాల భారం పడుతుందని మనవి చేశాము. Specific case అని కాకుండా general గా Estates abolition తరువాత survey settlement ఎక్కడ జరిగిందో అక్కడ rates ఎలా ఉన్నాయి Additional assessment వల్ల ప్రక్కనున్న రైత్వారీ ప్రాంతాల కంటె అదనంగా ఉన్నాయా లేవా అని పరిశీలన చేసి అదనంగా ఉన్నట్లయితే వాటిని సరిచేసేందుకు ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం ఉంటుందని మనవి చేస్తున్నాను. బకాయిల వసూళ్ళ విషయంలో ప్రభుత్వ అవసరానికి తగ్గట్టుగా వ్యవహరించి చాల గణ నీయమైన కృషి చేసిన మాట వాస్తవం. మంత్రి గారి note లో మళ్ళీ ఈ సంవత్సరం కూడ కట్టుదిట్టంగా బకాయిలు వసూలు చేసేదానికి instructions యిచ్చాము అన్నారు. ఈ సందర్భంలో ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. ఈ సంవత్సరం రైతు పైన అనేక భారాలు పడినాయి. Additional assessment ఒక్కటే కాదు. 3, 4 సంవత్సరాల నుంచి పేరుకొని ఉన్నటువంటి surcharge బకాయి వసూళ్ళు, దేశం ముందు ఈ రోజు ఉన్న అత్యవసర పరిస్థితిని దృక్పథంలో పెట్టుకొని రైతు సాహసోపేతంగా ముందుకు వచ్చి ప్రభుత్వంతో సహకరించిన పద్ధతి, యివన్నీ దృష్టియందు పెట్టుకొని యిచ్చేటటువంటి తాహత్తు రైతుకు ఉన్నదా లేదా అని పరి శీలించి బకాయిల వసూళ్ళకు తలపెట్టుకోవాలి గాని పోయినసారి మాదిరిగా గట్టిగా చర్య తీసుకొని వసూలు చేసే పద్ధతి కోనసాగిస్తే చాల కష్టమైపోతుంది. ఈ సంవత్సరం పంటలు పోయినాయి. పంటలు సంతృప్తికరంగా ఉన్నాయనే మాట యదార్థం కాదు.

రైతు ఈనాడు చాల యిబ్బందిలో ఉన్నాడు. పండిన కొద్ది పంటకు కూడ ఈ కోరిన ధరలు లేవు ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరకు కూడ మార్కెట్టులో రైతు దగ్గర ధాన్యం కొనుక్కునే వారు లేక రైతులు చాల బాధ పడుతున్నారు కాబట్టి బకాయిల వసూళ్ళలో, నిధానంగా తీర్చుకొనే అవకాశం వాళ్ళకు యిచ్చి, ఇబ్బందిగా ఉన్న వాళ్ళకై దరఖాస్తు పెట్టుకున్న మీదట ఆ విధమైన సౌకర్యం కలుగ జేయడానికి ప్రభుత్వం పూనుకోవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. పట్టాదారులకు pass books యిచ్చే పద్ధతి ప్రవేశ పెట్టినందుకు అభినందించవలసి యున్నది. 1960 సంవత్సరంలో ఈ G. O. బైటికి వచ్చినప్పటికి ఈ రోజు వరకు అటువంటి సౌకర్యం కలుగుతుందనే పరిస్థితి లేదు. గ్రామాలలో యింతవరకు దీనిని గురించిన ఆలోచన గాని, అటువంటి records తయారు చేయడం గాని, pass books తయారు చేసే వ్యవహారం గాని ఈ రోజు వరకు జరగలేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కూడా యీ విషయములో శ్రద్ధ తీసుకుని కలెక్టర్ను దీనిని అమలు జరుప వచ్చునని చెప్పడం చాలా సంతోషకరమైన విషయం.

ఇంక ప్రభుత్వ భూముల గూర్చి రెండు మాటలు చెప్పాలి. ప్రభుత్వం అంగీకరించినా, అంగీకరించక పోయినా యీ నాడు దేశంలో ఒక యదార్థమైన పరిస్థితి వున్నది. అనేక మంది ప్రభుత్వం యొక్క అనుమతి లేకుండా భూములను స్వాధీనం చేసుకుంటున్నారు. అక్కడక్కడ పెనాలిటీ వేయడం జరుగుతున్నది గాని, ఎక్కువ చోట్ల మాత్రం అది జరగడం లేదనే చెప్పవలసి వస్తుంది. ఇటువంటి వాటిని ప్రభుత్వం వెంటనే గమనించి వాటిపై పేదవారికి పట్టాలు యిచ్చి యీ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను. ఈ విధంగా దీనిని పరిష్కరించే సందర్భంలో ప్రాజెక్టు కమాండ్ ఏరియాలనే అడ్డు రాకుండా కూడ చూడవలసిందిగా కోరుతున్నాను మా తాలూకాలోని వేములూరు ప్రాజెక్టుకు సంబంధించి గత సమావేశంలో చెప్పడం జరిగింది. నాలుగేండ్లయింది. ఇంతవరకు ఆ ప్రాజెక్టు క్రింద మునిగిపోయే ప్రాంతాల వారికి కంపెన్సేషన్ యివ్వలేదు, గత సంవత్సరమే ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసరు వద్ద వ్యవహార మంతా పూర్తయి రెవిన్యూ బోర్డు వారి అప్రూవల్ కొరకు వేచి వుంది. ఈ మధ్య ప్రశ్నోత్తరాలలో యీ విషయం వచ్చింది. వచ్చే ఏడాది నుండి యివ్వాలనే విషయం పై ప్రభుత్వం యింత వరకు ఒక నిర్ణయం తీసుకో లేక పోయింది. ఇప్పటికి పదెనిమిది సంవత్సరాలు అయిపోయింది. వడ్డీ ఎప్పటి నుండి యివ్వాలనే విషయం తరువాత నిర్ణయించ వచ్చును, ముందు ఈ ఆర్థిక సంవత్సరము ముగిసేలోపల అసలు అయినా యివ్వడానికి ప్రయత్నించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే లింగగిరిపురం జమీందారీ వ్యవహారమున్నది. గత సమావేశములో మంత్రిగారు కొద్ది పాటి సవరణాలు తీసుకురావలసిన అవసర మున్నదన్నారు. ఆ సవరణను త్వరగా తీసుకు వచ్చి ఆ కొద్ది పాటి జమీందారికి కంపెన్సేషన్ యిచ్చేస్తే అది సెటల్ అయి

పోతుందని, లేకపోతే వడ్డీ విపరీతంగా పెరిగి పోయే ప్రమాద మున్నదని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇటువంటి వాటిని ఒక పద్ధతి ద్వారా వెనువెంటనే పరిష్కరించడానికి గట్టిచర్యలు తీసుకో వలసిందిగా కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక, సర్వే సెటిల్ మెంటు విషయమున్నది. గ్రామాలలో యీ సర్వేసెటిల్మెంటు పూర్తి చేసి ఆ రికార్డు బుక్కును రైతులకు అందుబాటులోనికి తీసుకు వచ్చే పద్ధతిని అమలు పరచడానికి ప్రభుత్వం అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. నాగార్జున సాగర్ కమాండింగ్ ఏరియాలో సర్వే సెటల్మెంటు పూర్తయింది. ఇంకా సర్వే చేయ వలసిన ప్రాంతాలలో అవనిపు శిస్తు విధానాన్ని దృష్టిలో వుంచుకుని కొత్త పద్ధతిలో దీనిని అమలు జరిపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

కొత్త సర్వే పద్ధతి అమలు జరిపే విషయంలో ప్రత్యేక శ్రద్ధ గైకొనవలసినదిగా మరొకసారి రెవెన్యూ మంత్రిగారికి మనవి జేస్తున్నాను.

గ్రామాధికారులకు సంబంధించి ఒక మాట చెప్పవలసి ఉంది. ప్రభుత్వమనే యీ మహాభవనము క్రింద అట్టడుగున పడివున్న వారు వీరు. దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) వుంది కాబట్టి అంటూ వీరి విషయమై తమ నోట్ లో మంత్రిగారు తెలియ జేశారు. 'అత్యవసర పరిస్థితి' వుంది కాబట్టే యీ సమయంలో వీరి పరిస్థితి మరింత మెరుగు చేయువలసిన అవసరం ఎంతయినా వున్నది. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని సానుభూతితో ఆలోచించి గ్రామాధికారులకు సరియైన న్యాయం కలుగ జెయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

జిల్లా పరిపాలనకు సంబంధించి ఒక్క విషయం చెప్పి నా వుపన్యాసం ముగిస్తాను. ప్రభుత్వం ఎంత ముఖ్యమైన చట్టం చేసినా దానిని అమలు జరపడానికి తగు కట్టుదిట్టాలు చేయకపోతే ప్రభుత్వ ఆశయమే విఫలమవుతుందని మనవి చేస్తున్నాను. బకాయీల వసూళ్ళకు స్పెషల్ డ్రైవ్ తీసుకోవలసి వచ్చింది. ప్రభుత్వ యంత్రాంగంలో అలసత్వం చాలా ఎక్కువగా ఉన్నది. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ మోస్ట్ ఆఫీసరును, గట్టివారిని నియమించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ సంజీవరెడ్డిగారు ఒకసారి చెప్పారు. ఈ విధంగా రాడికల్ గా ఆలోచించి కొన్ని చర్యలు తీసుకుంటేనే తప్ప యీ విధానంలో మార్పు రాదని మనవి జేస్తున్నాను. స్పెషల్ డ్రైవ్ తీసుకున్నప్పుడు ఏ హీట్ తో అయితే పనులు జరుగుతున్నాయో అదే హీట్ తో యితర సమయాలలో

కూడా జరిగేట్లు చూడవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఏ చట్టాలుచేసిన ప్పటికి వాటిని సక్రమంగా అమలు జరగడానికి తగు కట్టుదిట్టాలు చేయకపోతేమాత్రం మన ఆశయమే వమ్ము అవుతుందని, ప్రజలకు యిబ్బది కలుగుతుందని మరొకసారి మనవి చేస్తున్నాను. అలా జరగనప్పుడు ప్రజలు పరిపాలకులను ప్రశంసించలేరు. సెక్రటేరియట్ లోకి వెడితే పని ఎంతవరకు వచ్చిందో తెలుస్తుంది. మేము వెళ్ళిన దానికి కొంతవరకైనా రెస్పాన్స్ వుంటుంది. కాని, తాలూకా హెడ్ క్వార్టర్సులో ఆ విధంగా వుండడంలేదు. దీనికే సమాచారం దొరికే పరిస్థితి లేదు. నేనీవిధంగా చెబుతున్నందుకు మరొక విధంగా భావించవద్దని మనవిజేస్తున్నాను. చాలా నిర్లక్ష్యభావం క్రింద పరిపాలనా విధానము వున్నది. తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యంగాను, ఎప్పుడూ యింకొకరిపై తమ బాధ్యతలను shift చేసే పద్ధతిలో పరిపాలన జరుగుతున్నది. దీనిని బాగొట్టి చురుకుగా పరిపాలన సాగేందుకు వెనువెంటనే అవసరమైన చర్యలు గైకొన వలసినదిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి (గుత్తి): అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు యిచ్చిన రిపోర్టు పూర్తిగా చదివిన తరువాత ఈయన దాడి ప్రధానంగా శివాయి జమాదార్లపై పడినట్లు కనబడుతుంది. అది ఆశ్చర్యకరం కాదు. పన్నుల విధానంలో గాని, యితర విష యాలలో గాని యిదే పద్ధతిలో వ్యవహారాలు జరుగుతున్నాయి. దేశంలోని 'అత్యవసర పరిస్థితి' ని ఆధారంగా చేసుకుని పేద ప్రజలపై మరింత భారాన్ని పెంచడానికి ప్రయ త్నిస్తున్నారా అనిపిస్తున్నది. ఈ రోజున అనంతపురం జిల్లాలో లక్షా డెబ్బయి అయిదు వేల ఎకరాల బంజరుభూమి వుంది. గత నాలుగేళ్ళలో పట్టాలకొరకు దరఖాస్తులు పెట్టు కున్నవారి సంఖ్య వేలలో వుంది. ఒక్క కళ్యాణదుర్గం తాలూకాలోని సబ్-డివిజన్‌లో రెండువేల అయిదు వందల దరఖాస్తులున్నాయి. ఇప్పుడు యుద్ధంనుండి తిరిగివచ్చే సైనికులకు అని చెబుతున్నారు. వారికే కేటాయించిన భూమి పోగా మిగతాదానిలో నైనా అయిదారేళ్ళనుండి సాగుచేసుకుంటున్న బీదవారికి పట్టాలు యిచ్చి ఆ భూము లపై వారు సాగుచేసుకోవచ్చుననే నమ్మకాన్ని కలగజేయ వలసిందిగా కోరుతున్నాను. అదేవిషయంగా జమీందారీలకు నష్టపరిహారం యిచ్చే విషయం కూడా వున్నది. దేశరక్షణ అంటే బీదవారు మరింత భారాన్ని మోయడం, పెద్దవారు తప్పించుకొనడం అనే నిర్వ చనం యిస్తే దానితో నేను ఏకీభవించలేనని మనవి జేస్తున్నాను. ప్రజలు దేశరక్షణను యీ విధంగా అర్థంచేసుకునే విదంగా చేయవద్దనిమాత్రం కోరుతున్నాను.

రెండవ విషయం. ఈనాడు అనంతపురం మొదలైన జిల్లాలలో ఈనాం గ్రామా లున్నాయి. అక్కడ ఏడెనిమిది ఏళ్ళయినా యింతవరకు సర్వే సెటిల్మెంటు జరగలేదు. అందువలన తక్కావీ అప్పులు మొదలైన సౌకర్యాలేవీ వారు పొందలేకపోతున్నారు. రైతులు చాలా యిబ్బంది పడుతున్నారు. సకాలంలో సర్వే సెటిల్మెంటు కార్యక్రమం

అక్కడ పూర్తి చేయలేకపోయినట్లయితే రైతులు మరింత నష్టపడడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

8, 10 ఏండ్లనుంచి రాయలసీమలో కరువు వస్తోంది. అది chronic famine areas గా వున్నాయి. Pilot scheme అన్నారు కాని అది వచ్చే పరిస్థితులు లేవు. మంత్రిగారు రాయలసీమ కరువు ప్రాంతం బాగుందన్నారు. దీనినిబట్టి అక్కడ కరువు వచ్చిన సంవత్సరానికీ, కరువు లేని సంవత్సరానికీ పెద్ద తేడా వుండదని తెలుస్తోంది. 8-2-1962 వ తేదీ హిందులో బ్రహ్మానందరెడ్డిగారు అక్కడ ఎంత పండిన సంవత్సరమైనా ఆ కుటుంబాలు బ్రతకడానికి అవసరమైనంత వుంటుంది గాని, అంతకంటె ఎక్కువ వుండదని వ్యాసం వ్రాసినారు. అనంతపురం జిల్లాలోని అనేక ప్రాంతాలలో 6, 9 నెలలకు సరిపడు ధాన్యమే పండినాయి. కాని అంతకంటె ఎక్కువ లేదు. దానిని కరువు అనలేరు. ఉరవకొండ, గుత్తి తాలూకాలలో ఎల్లప్పుడూ కరువే వుంటోంది. Permanent relief యివ్వడానికి అంతులేకుండా ఆలోచనలే సాగుతున్నాయిగాని నిర్ణయాలు రావడం లేదు. ఈ విషయం బాధతో మరొకసారి చెప్పక తప్పదు. పార్లమెంటు సభ్యులు పైలట్ స్కీము గురించి కేంద్రప్రభుత్వము దగ్గరకు రాయబారం వెళ్ళినప్పుడు నందాగారు ఒక సమాధానం యిచ్చారు."Pilot scheme కని ప్రత్యేకంగా యివ్వలేము, plan లో యిచ్చే కేటాయింపులు కాకుండా అదనంగా యిచ్చే కేటాయింపులనుంచి కరువు ప్రాంతాలకు కేటాయించుకోవచ్చు." అని చెప్పారు. Plan లో వున్న డబ్బుతప్ప అదనంగా యీ pilot scheme కు కేంద్రం యివ్వదలచుకోలేదు. కేంద్రప్రభుత్వం ఏమైనా యిస్తె చేస్తాం, లేకపోతే మేము చేయగలిగిందేమీ లేదు అని మన ప్రభుత్వం అంటోంది. ఈ స్కీములన్నీ నిత్యం గాలిలోనే వుంటున్నాయి. 5, 6 ఏండ్ల కాలంలో వచ్చిన కరువు ఫలితంగా 20 ఎకరాలున్న కుటుంబాలు కూడ ఆర్థికంగా చితికిపోయాయి. వారు రైతులనిపించుకొంటున్నారు గాని ఆ స్థాయి వారికి లేదు. ఒక కమిటీ వేసి వారి పరిస్థితులు తెలుసుకొంటే ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోడానికి వీలవుతుంది. లేకపోతే యీ కరువు ప్రాంతాలకు permanent relief ఏమీ రాదని తేలిపోయింది. కాస్తోకూస్తో పండే ప్రాంతాలకు, 3 సంవత్సరాల కొకసారి పండే ప్రాంతాలకు పన్నులభారం సమానంగా వేస్తున్నారు. ఈనాడు chronic famine areas లో చాల అధ్వాన్న స్థితి ఏర్పడిందని మీ దృష్టికి తెస్తున్నాను. చెన్నారెడ్డిగారు కరువు ప్రాంతాలకు ప్రయారిటీ యిస్తున్నాం కదా. ఎగువ కాలవ యిస్తున్నాం కదా, రోడ్స్ యిస్తున్నాం కదా అన్నారు. ఎగువ కాల్వ కూడ ఒక ప్రయారిటీ క్రింద వచ్చిందంటే మేము చాల భయపడవలసి వుంటుంది. దీనిని బట్టి యీ కరువు ప్రాంతాలకు ఎటువంటి మోక్షంకూడ లేదని తేలుతోంది. ఏ విధమైన పద్దులకు కేటాయింపులు చేస్తున్నారు. బ్రహ్మానందరెడ్డిగారు తమ వ్యాసంలో అది స్పష్టంగా చెప్పారు. Priority యివ్వలేక పోతున్నందుకు విచారిస్తున్నాము. యీ నాడున్న ఆర్థిక పరిస్థి

తిలో ఏమీ చేయలేకపోతున్నాము అనిచెప్పారు. కేంద్రం అవసరంగా grant యివ్వటం, మేము యచ్చిన దాంట్లోంచే కరువు ప్రాంతాలకు పంచండి అంటుంది, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వుంది కనుక ప్రయారిటీస్ ప్రత్యేకంగా యివ్వలేమనే ధోరణి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తోంది. కరువు ప్రాంతాలలో పన్నులకోసం దాడి సాగుతోంది. గ్రామాలలో పెద్ద పెద్ద రెడ్లు తప్ప మిగతావారంతా కూలీలుగా వుంటున్నారు. గత 4 సంవత్సరాలుగా తాడిపత్రి, పెనుకొండ మున్నగు తాలూకాలలో శిస్తులు వాయిదా వేస్తూ వచ్చారు. రెమిషనుకు యివ్వలేదు. ఈ సంవత్సరం అదనపు పన్నులతోబాటు యిదివరకు వాయిదావేసిన పన్నులు, సెస్సులు, తక్కావీలు రెండుమూడు కంతులైనా చెల్లిస్తారా లేదా అనే దాడి ప్రారంభమైంది. ఇదివరకు చెల్లించలేరనే అభిప్రాయంతోనే వాయిదా వేశారు. ఇప్పుడు అది రద్దు చేయకపోతే యీనాడు పండిన కొద్దిపంట పండకపోయినా బాగుండేదని రైతులు బాధపడుతున్నారు. కొద్దిపంట పండడంవల్ల బకాయిలు చెల్లించవలసి వస్తోంది. అప్పుదార్లు వచ్చి నెత్తిన పడుతున్నారు. రైతు యిక మానవుడుగా బ్రతకడానికి వీలులేక అల్లాడిపోవలసి వస్తోంది. అచ్చటి రైతుల స్థితి బ్రహ్మానందరెడ్డిగారు వారి వ్యాసంలో బాగా వివరించారు. కరువు నివారణకు ఒక స్పష్టమైన ప్లాను లేదు కేంద్రం నిరాకరిస్తోంది, రాష్ట్ర ప్రభుత్వం చేతకాదంటోంది పన్నులు మాత్రం వేస్తున్నారు. పన్నులు బకాయిలు తగ్గించాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ టి. పాపారావు (నాగర్ కటకం); అధ్యక్షా ! రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును పూర్తిగా బలపరుస్తూ నేను కొన్ని విషయాలు మనవి చేస్తాను, రెవిన్యూశాఖామాత్యులు ఎంతో శ్రద్ధతో, ఆసక్తితో, ఉత్సాహంతో రాష్ట్రంలో ఏమూల నుంచి ఎటువంటి ఫిర్యాదులొచ్చినా అతివేగంగా న్యాయం కలుగజేద్దామని, వెతుకుదామని తాపత్రయంతో administration చక్కగా నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. గౌరవ సభ్యులు, నాకు గురుతుల్యులునగు విశ్వనాథంగారు మాట్లాడుతూ జి. వి. రమణమూర్తిగారు ఒక పిటిషన్ పట్టుకొనివస్తే విశ్వనాథంగారి వద్దకు వెళ్లు, లచ్చన్నగారి వద్దకు వెళ్లు అని మంత్రిగారు చెపారని ఉపన్యాసంలో చెప్పారు. ఆ పిటిషన్ ఇచ్చినపుడు బంగాళాలో నేను కూడా ఉన్నాను. అలాంటిదేమీ జరుగలేదు. పిటిషన్ తీసుకొని enquiry చేయిస్తానని అన్నారేకాని గౌరవ సభ్యులు విశ్వనాథంగారి ఊసుకాని లచ్చన్నగారి ఊసుకాని రాలేదని మనవి చేస్తున్నాను. Abolished estates కు సంబంధించి గ్రామోద్యోగులు తాలూకా ఆఫీసులో కొంతమంది ఏకమై embezzlement చేస్తున్నారని ఇప్పటికి ఈనాందారులకు R. R. కలక్షను డబ్బు ముట్టలేదని చెప్పగా దానిపై కలె

క్తరుగా ఉన్న అన్సారి గారు తహసిల్దారులను ఫోర్జరీ చేయగా రికార్డు floods లో కొట్టుకుపోయిందని చెప్పారు. రెండు మాసాల లోపల settle చేసి తిరిగి తమవద్దకు రాకుండా చేయవలసిందని లేకపోతే తగు action తీసుకుంటామని చెప్పారు. దానిపై రెవిన్యూ బోర్డులో పిటిషన్ పెట్టాను. 23 వేల రూపాయలు embezzle చేసినట్లు day books కాని chalan books కాని లేనట్లు తెలిసినది. ఇప్పటికి దానిపై action తీసుకోలేదు. దానికి కారణం 13 సంవత్సరాల కాలంలోని కొంతమంది తహసిల్దారులు, రెవెన్యూ ఇనస్పెక్టర్లు దానికి గురి అవుతారు కాబట్టి అలా మూత పెట్టి ఉంచుతున్నారు. దీనిని రెవిన్యూ శాఖామాత్యుల దృష్టికి తెస్తున్నాను. అబాలిష్ అయిన గ్రామాలలోను taken over అయినచోట శిస్తుల కలెక్షన్లు చేస్తున్నారు కాని చెరువులు మరమ్మతు కావాలంటే మాత్రం ఎంతమాత్రం వీలులేదని taken over కాలేదని technical objection పెడుతున్నారు. శిస్తుల వసూలుకు మాత్రం అటువంటి objection లేదు. జప్తులు చేయించి శిస్తులు వసూలు చేస్తున్నారు. Taken over అయినా కాకపోయినా ఏవిధంగా శిస్తులను వసూలు చేస్తున్నారో అదేవిధంగా చెరువులకు మరమ్మతులు కావించి రైతులకు కావలసిన facilities కలిగించవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అందుకు ఏదైనా objection ఉంటే తొందరగా take over చేయించి పనులు పూర్తిచేయాలని నా ప్రార్థన. కరువు కాటకాలు వచ్చిన పది జిల్లాలలో పైలటు స్కీములు పెడుతున్నామని ఆర్థిక శాఖామాత్యులు సెలవిచ్చారు. చాలా సంతోషం. అభినందించవలసిన విషయం. కాని వారు జిల్లాల పేర్లు చెప్పినపుడు, చాలాసార్లు కరువు కాటకాలకు గురి అయిన శ్రీకాకుళం జిల్లా పేరు announce చేసిన పది పేర్లలో లేనందుకు విచారిస్తున్నాను. సాధ్యమైనంతవరకు శ్రీకాకుళం జిల్లాను కూడా పైలట్ స్కీములో include చేయవలసిందిగా ప్రార్థన. శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి వగైరా నదులు ముంపుడువల్ల నష్టపోయిన కొన్ని ప్రాంతాలలో flood banks విషయమై ఏర్పాట్లు చేసారు. దూసికలవరం మళ్ళ diversion మారుతున్నట్లు కనిపిస్తున్నది. అందుకు సంబంధించి అనేక విధాల పిటిషన్లు ప్రజలు ఇచ్చుకున్నారు. ఎస్టిమేట్లు కూడా తయారైనాయి. కాని ప్రస్తుత అహాంతర పరిస్థితుల దృష్ట్యా ఆపినట్లున్నది. వెంటనే శ్రద్ధ తీసుకొని దానిని చేర్పించేటట్లు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను. శిస్తుల పెంపకంపై క్రొత్తగా వచ్చిన అమెండు మెంటువల్ల చాలా వరకు శ్రీకాకుళం జిల్లాకు ఉపయోగకరమైనమాట వాస్తవమే. అమలులోనికి వచ్చుసరికి tail end లోని కొన్ని ప్రాంతాలలో రెండవ పంట క్రిందకు convert చేసి అధిక శిస్తును వసూలు చేస్తున్నారు. అలాంటిది జరుగకుండా న్యాయాన్ని పరిశీలించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు) : అధ్యక్షా! రెవిన్యూ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన ఈ డిమాండుపై కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. అదనపు భూమి శిస్తు కారణంగా రైతులలో ఎంతో అసంతృప్తి, ఆందోళన కలిగిన విషయం తమకు తెలుసును. కాని దేశంలో అత్యవసర విపరీత పరిస్థితులు ఏర్పడిన కారణంగా వారు ఆందోళనను మానుకున్నారు. ఈ సందర్భంలో ఆంధ్రులందరు దేశభక్తులని నిరూపించుకొన్నారని నేను చెప్పవలసిన అవసరం లేదు. ఈ పరిస్థితులలో ఆర్థిక పరిస్థితులను చక్కగా గమనించి ప్రభుత్వం వారు ప్రవర్తించాలని మాత్రమే నేను కోరుతున్నాను. పోయిన అగస్టులో చిత్తూరులో ఉపఎన్నిక జరిగిన సందర్భంలో రాజకీయ బాధ్యత కలవారందరు వచ్చి చిత్తూరు జిల్లాకు అదనపు భూమి శిస్తు చట్టం వర్తించదని చెప్పడం వల్ల రైతులు గాఢంగా నమ్మారు. నేను కూడా కొంత నమ్మాను. కాని అక్కడ పన్నులు మూడింతలు పెరిగాయి. అనేక విధాలుగా ఎన్నో ప్రాంతాలలో పన్నులు ఎక్కువగా విధించడం జరుగుతోంది. కొన్ని ప్రాంతాలలో regulated water supply చేయకుండానే చేసినట్లుగా భావించి ఊహించుకొని అదనపు పన్నులు వేయడం దారుణమని అనుకొంటున్నాను. తొమ్మిది మాసాల క్రితమే నేను ఒక ప్రశ్న వేశాను—చిగకాల, కట్టమంచి చెరువుల రిపేర్సు విషయంలో. ఆ విషయంలో మంత్రి గారు హామీ కూడా ఇచ్చారు. కాని నేటి వరకు ఎటువంటి ప్రయత్నం జరుగలేదు. కాని రెండు చెరువుల క్రింద అదనపు పన్నును విధించడం జరుగుతోంది. ఇది అన్యాయమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. 1952-53 లలో ఇచ్చిన తక్కావీ అప్పులు, కరువు అప్పులు ఈనాడు నిర్బంధంగా వసూలు చేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. ఈ విధంగా బాధ పడుతూంటే Gold Control Order వచ్చిన తరువాత రైతులు భయపడి తాకట్టుపెట్టిన బంగారం విడిపించుకోడానికి ఎంతో రుణం చేసి బాధపడ్డారు. అంతేకాక అందరితోబాటు దేశ రక్షణ నిధికి ధారాళంగా హృదయపూర్వకంగా ఎంతో విరాళాలు ఇచ్చారు. అదనపు పన్నును వసూలు చేసేటప్పుడు instalment పద్ధతిలో వసూలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలోని వాయిల్పాడు, మదనపల్లి తాలూకాలకు పైలటు స్కీము రావడం చాలా సంతోషకరమైన విషయం, వెనుకబడిన జిల్లాలోని ఈ రెండు తాలూకాలను ముందుకు తేవడానికి కృషి చేయాలని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో ఎస్టేట్సు, ఈనామ్సు కమీషన్‌కు సంబంధించి సర్వే సెటిల్‌మెంట్ తగాదాలు తీర్చడం లేదు. చాలా కష్టంగా ఉంటున్నది. అప్పీలు చేసుకోవడానికి ఒక అవకాశం ఇచ్చినా తీర్మానం కావడం లేదు. కాబట్టి oral evidence ద్వారా on the spot enquiry చేయించి తీర్మానం చేస్తేనే ఇది సాధ్యం అవుతుంది. ఆ విధంగా చేయించి త్వరలో పరిష్కారం చేయించాలని కోరుతున్నాను. Land assignments విషయంలో ఇప్పటికే ఎంతో మంది దరఖాస్తులు పెట్టుకొని ఉన్నారు. అనేక విధాలుగా భూములను అభివృద్ధి చేసిన

వారున్నారు వారందరికి పట్టాలు ఇప్పించి తరువాత మన మందరము ఏకీభావంతో జాతీయ రక్షణకు త్యాగం చేస్తున్న జవానులకు వారి కుటుంబాలకు భూములు ఇప్పించ డంలో కృషి చేద్దాము ఇప్పటికే దరఖాస్తులు పెట్టుకొన్న పేదరైతులకు పట్టాలు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రాజకీయ బాధితులకు భూమి యివ్వవలసినదని నేనూ ఏకీభవిస్తున్నాను. కాని రాజకీయ బాధితులు ఎవరు ? రాజకీయాల వల్ల పార్లమెంటు మెంబర్లుగా అనేక పద వులలో ఉండి అనేక విధాలుగా ఆర్థికంగా బాగా ఉండేవారు రాజకీయ బాధితులు కారు. అటువంటి వారికి ఈ భూములను ఏనాడైనా పట్టా యిచ్చి ఉంటే వారి పరిస్థితు లను చక్కగా గమనించి సమృద్ధిగా ఉన్నవారి పట్టా రద్దుచేసి నిజంగా కష్టపడేవారికి యిప్పించాలని కోరుతున్నాను. జిల్లా పరిపాలనలో రెవిన్యూ శాఖలో ఆలస్యంగా పనులు జరుగుతున్నాయి. ఉత్సాహవంతులైన మంత్రిగారు ఆలస్యం పోగొట్టడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. !రైతులకు ప్రజలకు సిమెంటు సప్లయి విషయంలో అన్యాయం జరుగుతున్నది. సిమెంటు సరిగా దొరకడంలేదని వింటున్నాం. సిమెంటు కావాలని అప్లికేషను పెట్టుకొంటే కోర్టు ఫీజు స్టాంపు ఒక రూపాయి అంటించాలని ఉంది. సిమెంటు కొనుక్కోడానికి అర్జీ పెట్టుకోడానికి సుంకం పెట్టడం మంచిది కాదు. రూపాయి పేదవారిమీద తగ్గించాలని కోరుతున్నాను. జమీందారులకు నష్టపరిహారం చట్ట రీత్యా యివ్వవలసిన దానిని అత్యవసర పరిస్థితుల దృష్ట్యా, జమీందారులు చక్కగా జరుపుకోగలిగిన వారు, శక్తి సామర్థ్యాలు గలవారు కాబట్టి నష్టపరిహారాన్ని డిఫెన్సు బాండుల రూపంలో ఇప్పించి రెండు మూడు సంవత్సరాలు వాయిదా వేస్తే బాగుం టుందని అనుకుంటున్నాను. జిల్లా పరిపాలన విషయంలో కలెక్టరు రెవిన్యూ విషయాలు జిల్లా పరిషత్తు స్టాండింగు కమిటీలు అన్నిటిలోను ఉండడం వల్ల అటు రెవిన్యూ శాఖ పని సరిగా జరగటంలేదు. ఇటు జిల్లా పరిషత్తు పని సరిగా జరగడంలేదు. కాబట్టి జిల్లా కలెక్టరును రెవిన్యూ డిపార్టుమెంటుకు వదలి జిల్లా పరిషత్తు వ్యవహారాలకు ఉత్సాహ పూరితులైన అధికారులను వేయాలి. రెవెన్యూ డిపార్టుమెంటుకి బ్లాకు సమితులకు పోటీ జరుగుతోంది. సామాన్యంగా ప్రజానీకంలో రెవిన్యూ డిపార్టుమెంటుకి అర్జీ పెట్టు కోవాలో సమితికి పెట్టుకోవాలో తెల్సుకోనడం కష్టంగా ఉంది. కాబట్టి రెవిన్యూ డిపార్టుమెంటుకు బ్లాకు సమితులకు ప్రత్యేకించి వారి వారి వ్యవహారాలను ప్రత్యేకంగా ఉంచాలో మనవిచేస్తూ తమకు కృతజ్ఞతను తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు) : అధ్యక్ష మహాశయా, రెవెన్యూ డిపార్టు మెంటు చాల పురాతనమైన డిపార్టుమెంటని చెప్పడంలో సందేహం లేదు. అయితే [illegible] మాట్లాడిన సభ్యులలో చాల మంది [illegible] చేయడంలో [illegible] ఎక్కు [illegible]

వగా ఉన్నాయని అన్నారు. జబర్దస్తీ చేసినా యిప్పటికి 8 కోట్ల రూపాయలు నిలువ ఉన్నాయి land revenue క్రింద, loans క్రింద, జబర్దస్తీ లేకపోతే అసలు కట్టరని నా ఉద్దేశ్యము. ఎందుకంటే శిస్తు సీజను ఒకటి ఉంది. ప్రతి సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలు శిస్తు సీజను అని ప్రతి రైతుకు తెలుసును కదా. దాని ప్రకారం ఎందుకు కట్టకూడదు? పదే పదే అడిగినా కట్టరు. కరెంటు చార్జీలు కట్టకపోతే ఎలక్ట్రిసిటీ ఆపు చేస్తారు. కనుక భయపడి M. O. కడతారు. అదే మాదిరి దున్నే వానిని ఆక్షేపన చేయడానికి ప్రభుత్వానికి వీలు లేకుండా పోవడంచేత revenue recovery చట్టాలు ఉండటం చేత వాటి ప్రకారం రైతుల వద్దనుంచి శిస్తులు వసూలు చేస్తున్నారు. కాబట్టి అంత ప్రమాదముగా దాని గురించి ప్రతిపక్షం వారు విశదీకరించడం అవసరం లేదని నా ఉద్దేశ్యము. శిస్తు రశీదులు యివ్వడంలో, కొన్ని ముఖ్యమైన సూచనలు చేయదలచుకొన్నాను. శిస్తు రశీదులు ఇస్తున్నారు. రైతులకు అనుకూలంగా ఉండాలని పట్టా నంబరు, సర్వే నంబరు, extent, నీటి తీరువ, ఫసలిజాస్తి ఉండాలనే ఉద్దేశ్యంతో వాటికి specific column అచ్చు వేయించి రశీదులు యిస్తే, విలేజి ఆఫీసర్సు అన్ని particulars యివ్వడం లేదు. Particulars రైతులకు యిస్తే వారి దగ్గరకు రావలసిన అవసరముండదు. Particulars యివ్వవలసిన అవసరం లేదని గ్రామ కరణం గ్రామ మునసబు వివరాలు యివ్వకుండా రైతులకు యిబ్బంది కలుగ జేస్తున్నారు. తక్కావీ లోనులు అడగడంలో, భూములను అమ్మడంలో particulars కావలసి వచ్చినప్పుడు కరణం దగ్గరకు వెళ్ళవలసిన యిబ్బంది లేకుండా పాస్ పుస్తకం సిస్టం ప్రవేశ పెట్టినారని అంటున్నారు. వాటిలో నైనా ప్రతి రైతుకి ఎంత extent ఉన్నది, సదరు పట్టా నంబరులో అన్ని వివరాలు యివ్వవలసినదిగా రివిన్యూ డిపార్టుమెంటు వారికి ఆదేశం యివ్వవలసినదిగా నేను మనవి చేసుకుంటున్నాను. Non-Agricultural urban land పైన శిస్తు విధిస్తామంటున్నారు. దానికి చాల అభినందనలు. Assignment policy లో District Welfare Officers హరిజనులకు ఇండ్ల స్థలాలను acquire చేసి డిస్ట్రిబ్యూషను తహసీల్దారుకి యిస్తున్నారు. కాబట్టి తహసీల్దారు యీ విషయంలో జాప్యం చేస్తున్నారు. తహసీల్దార్సుకి యీ అధికారం లేకుండా ఎవరైతే acquire చేస్తున్నారో వారే distribute చేయడానికి అధికారాలు యివ్వవలసినదిగా మనవి చేస్తున్నాను. Land assignment policy మనం అనుకున్నంత తేలికగా లేదు. ఆచరణలో ఇబ్బందులున్నాయి. పంచాయతీ ఏరియాలో అయితే పంచాయతీ రిజల్యూషను కావాలి. మ్యునిసిపలు ఏరియాలో ఉంటే వారి consent కావాలి. కంటోన్మెంటు ఏరియాలో అయితే కమాండరు కన్సెంట్సు కావాలి, రైల్వే వారి ఆదేశంలో ఉంటే వారి అంగీకారం కావాలి. అంగీకారాన్ని తీసుకోనడానికి ఆరు నెలలు, సంవత్సరం అవుతోంది. ఇబ్బందులున్నాయి. తహసీల్దార్లకు రైతులు అనవసరంగా చాల objec-

tions పెడుతున్నారు. పేదవారు దరఖాస్తు పెడితే అది partane land అనో, burial ground అనో కళ్ళం పొరంబోకు అనో ఏదో లేనిపోని కుంటి సాకులు వేసుకుని తకరారులు కలుగజేస్తున్నారు. వారి ఆక్షేపనల వల్ల delay కాకుండా అట్లా డిపార్టుమెంటు consent అవసరం లేకుండానే ఆఫీసరుకు ఏది న్యాయం అని తోచితే దానిని discretion ఉపయోగించి త్వరగా assignment చేయడానికి కావలసిన instructions జారీచేయవలసినదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. రైతులు చాల మంది తమ భూమి ఎండిపోయింది కమిషను ఇవ్వడం లేదు; భూములు న్నాయి, కాలువ లేదు, చెరువులలో నీరుందో లేదో చూడడం లేదు. accounts సరిగా తయారు చేయడం లేదు. మొదలగు complaints ను చూడాలి. తహశీల్దార్లు, కలెక్టర్లు టూరింగు ఆఫీసర్లు. అక్కడక్కడ గ్రామాలలో camp చేసి చూసి కష్టాలను తెలుసుకొని లెక్కలకు సరిగా తయారు చేయించే ఆఫీసర్లు. అలాంటి టూరింగు ఆఫీసర్లకు జుడిషియల్ పవర్సుఇచ్చి ఆఫీసులో కూర్చోమంటే ఫైల్స్ వ్రాయమంటే వ్రాయలేక పోతున్నారు. Tenancy Act క్రింద, తహశీల్దారుకు అధికారాన్నిచ్చినాము, Rent Control Act క్రింద R. D. O. కు అధికారాలు ఇచ్చినాము. Assistant Settlement Officers కు ఎస్టేట్ అబాలిషన్ అక్టు క్రింద Section II A క్రింద అధికారాలు ఇచ్చి ఉన్నాము. ఇప్పుడు C. P. C. Cr. P. C. చదువుకొని cases disposals చేయడంలో యిబ్బంది పడుతున్నారు. కాబట్టి మునసబు కోర్టులో ఫైల్సు లేవని ఇబ్బంది పడుతున్నారు. టూరింగు ఆఫీసర్సుకు ఇలాంటి జుడిషియల్ అధికారాలు పూర్తిగా తీసి పారేసి వాటిని కోర్టులకు యిచ్చి త్వరగా case dispose చేసేటట్లుగా చట్టం చేయాలని ప్రభుత్వానికి మనవి చేసుకొంటున్నాను. చాల మంది వకీళ్ళు జిల్లాల నుంచి ఎక్కువగా complaints చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వారు చాల యోచించవలసి ఉంది. Estates Abolition Act, Tenancy Act, Rent Control Act లలో తహసిల్దారు, R. D. O., Assistant Settlement Officers కు బదులుగా District Munsiff ను include చేస్తూ amendment తీసుకు వస్తే చాలని నా ఉద్దేశ్యం.

ఈనాముల abolition గురించి దీనిలో ఒక వాక్యమువుంది. Andhra Inams Abolition Act has been implemented almost in all districts. కాని మా చిత్తూరు జిల్లా సత్యవేడు తాలూకాలో 5,8 ఈనాము గ్రామాలు అట్లాగే నిలిచివున్నవి. అవి ఈనాము గ్రామాలుగా నిలిచివున్నంత కాలము ఎలాంటి సౌకర్యాలు చేయడానికి వీలులేదు. 10,15 సంవత్సరాల క్రితము గండ్లు తెగిన చెరువులకు సంబంధించి ఎలాంటి చర్య తీసుకోలేదు, అది

private property క్రిందకు వస్తుంది. కాబట్టి ఎలాంటి రివేర్పు చేయడానికి వీలు లేక పోతున్నది. ఈ ఈనాములను తీసుకొనడములో ఎలాంటి ఆక్షేపణలేదని land holders అర్జీలు పెట్టుకొంటున్నారు. దానికి సంబంధించిన కాగితాలు సెక్రటేరియేట్ లో పెండింగులో వున్నవి. "ఈ భూళ్ళో వుండేదా ఎక్కడికయినా పోయేదా" అని రైతులు అంటున్నారు. దానిని గురించి చర్యతీసుకొని త్వరగా ఉత్తర్వులు జారీ చేయవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Village Officers పురాతనముగా వస్తున్నారు. గ్రామాలలో వీరు కొందరికి మేలు, కొందరికి అపకారము చేస్తారు. వంశ పారంపర్యపు హక్కు తీసివేసి అర్హులకు ఇవ్వడమే మంచిది. వారికి మంచి జీతాలనుకూడ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. Decentralisation వల్ల ప్రతి డిపార్టుమెంటువారు గ్రామ కరణమువద్దకు వెళ్ళవలసి వుంటుంది, కాబట్టి hereditary right ని రద్దుచేసి వారికి మంచి జీతాలను ఇవ్వాలని మనవి చేస్తున్నాను. దీనిలో రాబీ, ఖరీఫ్, అబీ అనే పదాలను వాడారు. చిత్తూరు జిల్లాలోని ప్రజలకు తెలియక ఇబ్బంది పడుతున్నారు. కనుక సంబావు, తువాసి, నవిరి అను పదాలను ఉపయోగించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి : (సుల్తానాబాదు) : అధ్యక్షా, రెవెన్యూ వసూళ్ళ గురించి ప్రశ్నోత్తరాల సమయములో మంత్రిగారి దృష్టికి తెచ్చాను. ఇక గ్రామోద్యోగుల జీతాలు చాలతక్కువగా వుండుటచేత సాదరబేరిజు లంచాలు వసూలు చేస్తున్నారు. అది నిరూపించినట్లయితే action తీసుకొంటాము అని మంత్రిగారు అన్నారు. కాని తెలంగాణాలో సాదర పేర పశులు. పట్వారీలు రైతులను భయపెట్టి లేక వారి పలుకుబడిని ఉపయోగించి వసూలు చేస్తున్నారు. కనుక ఆ feudal system పోవాలని మనవి చేస్తున్నాను. ఈ సాదరు పోవాలంటే వారికి జీతాలు హెచ్చుచేయవలసి వుంటుంది. రైతులు శిస్తులు చెల్లించడానికి 3 కిస్తీలు పర్చాటు చేశారు. మొదటి కిస్తీ ఫిబ్రవరి 10వ తేదీ వరకు చెల్లించవచ్చును అనడముచేత రైతులు చాల సంతోషించారు. పంటలు వచ్చిన వెంటనే సరియైన ధరలు ఉండవు కాని జనవరి 21వ తేది లోగా చెల్లించవలసి వుంటుందని అంటున్నారు. ఇది నిజమాకాదా అనేది మంత్రిగారు స్పష్టపరచాలి. Land revenue చాల హెచ్చుగా పెరుగుతున్నదని అనేక మంది చెప్పారు. ఖర్చులుకూడ విపరీతముగా కనపడుతున్నవి. Services మీద ఎక్కువ ఖర్చుపెట్టబడుతున్నది R.D.O. Post అనవసరమనుకొంటాము. కలెక్టరు, జాయింటు కలెక్టరు, తాలూకాలలో తహశీల్దార్లు, డిప్యూటీ తహశీలుదార్లు వుండగా ఈ R. D. O. పదవిని ఎందుకు వుంచుతున్నారో అర్థము కావడములేదు. కరీంనగర్ జిల్లాలో నాలాలు, షర్షినలాల విషయములో రైతులకు చాల ఇబ్బందిగా వుంది. ఈ hardships తొలగించడానికి

ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తాము అని మంత్రిగారు చెప్పారు. మంచిది ఒక వైపున పరిశీలన చేస్తాము అవి చెపుతూ రెండవ వైపున అధిక పన్నులను వసూలు చేస్తున్నారు. కాబట్టి ఈ నాలాలు నద్దినాలాలు గురించి నిర్ణయమయ్యే వరకు వాటికి సంబంధించిన collectionsను ఆపుచేయాలని ఉత్తర్వులు జారీచేయాలని కోరుతున్నాను. మెట్ట భూములను మాగాణి భూములుగా మార్చినపుడు ఏమి చేయబోతున్నారో తెలియడము లేదు. ఇంతవరకు తెలంగాణాలో మెట్టకువేరు, మాగాణికివేరు శిస్తు వసూలు చేస్తున్నారు. ఇది చాల అన్యాయము ఒకవైపున dry landకి, శిస్తు చెల్లించడమంటే మోయలేని భారము రైతుపైన పడుతున్నది ఇదికూడ సవరించాలని మనవిచేస్తున్నాను. జిల్లాలలోని పరిపాలన రైతులు వారి సమస్యలను సంబంధించి ఆర్జీలు పెట్టుకొంటే దాని పరిణామము ఏమయినదీ తెలియకుండా వుంది. Directగా తహశీలుదారు దగ్గరకు పోయి అడిగేస్థితిలో రైతులు లేరు.

ఇక సిబ్బంది లంచాలు తీసుకోకుండా జవాబుచెప్పరు. వారికి మోతముగా మేము M.L.A. లము కన్పిస్తూ వుంటాము మేముపోయి తహశీలుదారుని హెచ్చరిస్తే దైనందిన సమస్యలతో సంబంధము ఏమిటి మీరు పోవలసిన పనిలేదని తహశీలుదార్లు, మంత్రులు అంటారు. రైతులదిక్కు ఏమిటి అని అడుగుతున్నాను. కనుక ముఖ్యమంత్రి దగ్గరయినా, కలెక్టరు దగ్గరయినా పరిపాలనకు సంబంధించి ఒక Advisory Committeeని వేయాలని చెప్పాను ఈ కమిటీలో M. L. A లకు కూడ స్థానము వుండాలి. ఈ కమిటీ వేయకపోతే పరిపాలనలో జరుగుతున్న ఈ ఆలస్యాన్ని, అవకతవకలను తొలగించడానికి పద్ధతి ఏమిటి అనేది ఆలోచనచేసి మంత్రిగారు సమాధానము చెప్పాలని మనవి చేస్తున్నాను.

ఇప్పటివరకు జరుగుతున్న పరిపాలన సక్రమంగానే జరుగుతున్నది కనుక శాసన సభ్యులను ఊరుకోమంటే ఊరుకొంటాము. ఈ పద్ధతే బాగుందంటే మేము చేసేది ఏమిలేదు. అయిన ఒక ఎడ్వైజరి కమిటీని ఏర్పాటు చేయటానికి రెవెన్యూ మినిష్టర్ గారు గట్టిగా ప్రయత్నించాలని మనవిచేస్తూ సెలవుతీసికొంటున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం): అధ్యక్షా, తమరు వ్యవధి ఇచ్చారు. అందుకు ఒకటి రెండు ముఖ్య విషయములు తెల్పి సెలవు తీసికొంటాను. మంత్రిగారు రైతు బిడ్డగా పుట్టటం, రైతు ప్రతినిధిగా ప్రజాసేవలో ఇన్నేళ్ళుగా గడుపుతూ అనుభవంతో దేశాన్ని జాగ్రత్తగా నడిపించాలనే ఆకాంక్షతో ఈనాడు వారిక్కడ ఈ పద్దులు ప్రవేశ పెట్టటంతో వీరి పరిపాలనాదక్షత, ప్రజా హృదయం కనబడుతున్నది. అందుకు వారు అభినందనీయులు. వీరు మొట్టమొదట రెవెన్యూ శాఖను నిర్వహిస్తారనగానే [illegible] రావుగారు [illegible] ప్రఖ్యాతుల నిర్వహించిన శాఖకు వీరు, [illegible]

వారు ఎంతవరకు నిర్వహిస్తారనుకొని పొరపాటుపడిన వారిలో నేను ఒకడిని. కాని సమస్యలను అర్థం చేసుకొనటంలో వారు చూపించిన శ్రద్ధ, సహృదయంతో వాటిని పరిశీలించటానికి వారుచేసిన కృషిని అభినందించకుండా వుండలేను. నిన్న వారు సమర్పించిన noteలో చివరి భాగానికి సంబంధించి ఒకటి రెండు విషయాలను తెల్పి నేను సెలవు తీసికొంటాను.

రెవెన్యూలో గ్రామోద్యోగుల పాత్ర ఇంతింతని చెప్పలేము. వారి ప్రాముఖ్యత గురించి ఎవరికి ఎట్టి సంశయంలేదు. మన రెవెన్యూ సిస్టమ్‌కు వారు పునాదిరాళ్ళు అని చెప్పక తప్పదు. అయితే ఇటీవల సుప్రీకోర్టులో వీరికి వంశపారం పర్యాహక్కు తొలగిస్తూ ఇచ్చిన తీర్పు దృష్ట్యా దేశంలో ఏర్పడిన పరిస్థితి గురించి కొంతవరకు చెప్పారు. ఆ పరిస్థితులను ఎదుర్కొనే నిమిత్తం, వారికి ప్రత్యామ్నాయంగా ఏదైనా సహాయంచేయాలనే అభిప్రాయంలో వేసిన కమిటీ యిచ్చిన సిఫార్సు పరిశీలనలో వున్నాయని చెప్పారు. ఆ సిఫార్సులేకాకుండా తాత్కాలికంగా కొంత సహాయం చేయాలనే అభిప్రాయంతో 82 లక్షలిచ్చినట్లు కూడ noteలో చెప్పబడింది. అయితే కొన్ని విషయాలు తమ దృష్టికి తీసుకు వస్తాను. ఆర్థిక పరిస్థితియొక్క ప్రభావం సామాన్య మానవునిమీద ఎంతవరకు వుంటుందనే విషయములో వాదోపవాదాలు చేయవలసిన పనిలేదు. అయినా వారు మానసికంగా దిగజారిపోయి, నైతికంగా దిగజారిపోయి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వారు embezzlement చేయటం, misappropriation చేయటం అనే cases గవర్నమెంటు దృష్టికి వచ్చినవి చాలా తక్కువ. కాని ప్రజాకంలో రైతాంగంలో కలవరపెడుతున్న సమస్యలు హెచ్చు. గ్రామోద్యోగిని ఈనాడు సుప్రింకోర్టు తీర్పు ఫలితంగా వంశపారంపర్యా ఈ హక్కు నాకు వుంటుంది, నా ఇంట్లోనే ఈ దస్త్రం వుంటుంది అనేభావం, నిబ్బరం పోయాయి.

అందుచేత పొద్దుండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలనే మనస్తత్వం వారిలో ఏర్పడింది. ఇంతవరకు రైతులు అతన్ని మర్యాదగల ఒక అధికారిగా చూసేవారు. ఒక స్నేహితుడుగా, అన్ని విషయాలలో సలహాదారుగా, గ్రామంలో ఒక మర్యాద ఉన్నత స్థాయిలో అతను ఉంటూ ఉన్నాడు. ఇక నీవు కాకపోతే మరొకరు వస్తారు అనే భావం రైతాంగంలో వచ్చింది. అందువల్ల వారి జీవితం కొద్ది జీతంతో నడవటం కష్టంగా వుంది. ప్రతినెలా తాలూకా office కు వెళ్ళటానికి అతని జీతం చాలదు అనే విషయం అందరకూ తెలిసిందే. అందువల్ల ఆర్థిక దుస్థితికి లోబడి దారిద్ర్య బాధ భరించలేక వారు కొంచెం కొంచెం దిగజారి అవినీతికి పాల్పడటం జరుగుతూ వుంది. నేను ఒక స్నేహితుడిని అడిగాను. మీరు పెద్దవారు కదా. ప్రభుత్వం సొమ్మును తినవచ్చునా. అది న్యాయమా అని, వారు చెప్పింది—human being గా ఆలోచిస్తే ఏ పరిస్థితులలో గవర్నమెంటు డబ్బు మొదటిసారి 8 రూపాయలు ఎలా వాడుకొన్నారో విన్నాక

నాకు బాధ కల్గింది. బిడ్డకు జబ్బు చేసింది. మందుకు కూడా డబ్బు లేదు. 8 రూపాయలు తరువాత ఎలాగైనా సర్దకపోతానా అని తీశాడు. అదే చివరకు అవినీతికి దారితీసి ఎన్నో కష్టాలుపడ్డాడు. వీరినిగురించి మనం గట్టిగా ఆలోచించాలి. వారిది కేవలం ఉద్యోగమే అయితే వంశ పారంపర్య హక్కు లేదనిచెప్పండి. లేదా అది గౌరవప్రదమైనఉద్యోగం అంటారా. వారిని గురించి ఆలోచించండి. Administration Report లో ఒక విషయం వ్రాస్తూ 9 కోట్ల రూపాయలు land revenue వుంటే దానిలో దాదాపు 3 కోట్లు ఖర్చయిందంటే అదంతా సిబ్బందికే అనుకోకండి. Land revenue collection కేనని అనుకోకండి. వారు ఇతర duties కూడా చేస్తున్నారని తెల్పారు. అది సంతోషమైన విషయం. కాని గ్రామోద్యోగుల పరిస్థితి గురించే మనం ఎక్కువ శ్రద్ధ తీసుకొని వారి సమస్యలను తొందరగా పరిష్కరించటానికి పూనుకోవాలి.

ఇక రెవిన్యూ గురించి ఆలోచించినప్పుడు వ్యవసాయాన్ని గురించి ఆలోచించకుండా వుండలేము. ఆ రెంటికి చాలా సన్నిహిత సంబంధం వుంది. వ్యవసాయం అనేది గాలిలో దీపం వంటిది, gambling in the monsoon అని చిన్నప్పుడు చదువుకొన్నాక దేశం మొత్తం మీద 87% భూమి కేవలం ఋతుపవనాల మీద ఆధారపడి వున్నప్పుడు గాలిలో దీపం మాదిరిగానే వ్యవసాయం వుంటుంది. ఆస్తులు విభాగం చేసుకొన్నప్పుడు స్థిరాస్థి, చరాస్థి అని చెబుతారు. Land immovable property అనవచ్చు. కాని వారికి వచ్చే ఆదాయానికి ఎలాంటి స్థిరత్వమూ లేదు. వరదలు ఎప్పుడు వస్తాయో చెప్పలేము. పశ్చిమ గోదావరిజిల్లాకు దాదాపు రు. 2 లక్షలు ఇచ్చామన్నారు. నేను పుట్టిననాటినుండి ఈనాటి వరకూ ఆ పార్టి, ఈ పార్టి అనకుండా ఎర్రకాలువ గురించి చెప్పనివారు లేరు. అనేకసార్లు చెప్పాము. మనకు స్వరాజ్యం రాక ముందు కూడ దాని గురించి వ్రాయటంలో stream of sorrow—కన్నీటి కాలువ—అని వ్రాశారు. అది కొంతమందిని పాడుచేయటం, కొంతమందికి ఎక్కువ పంట పండకుండా చేయటం—ఇలా ఒక రకమైన సమస్యగా తయారైనది.

దీనికి క్రిందట గవర్నమెంటువారు ఏదో శంఖుస్థాపన చేశారు. ఆ కార్యక్రమం ఎంతవరకు కొనసాగుతూ ఉందో ఈ బడ్జెట్‌లో నాకేమీ తెలియడం లేదని మనవి చేస్తున్నాను. కాని రైతాంగానికి సహాయం చేసే విషయంలో వారికి ఒడుదుడుకులు లేకుండా చేయడానికి ఈ వరద బాధ నివారించడానికి ఏదైనా శాశ్వతమైన పథకము ఆలోచించారా అని మనవి చేస్తున్నాను. అలాగే వ్యవసాయానికి సంబంధించినంతవరకు పంటల నుంచి నష్టాన్ని తగ్గించడానికి crop insurance కొరకు ఏదైనా land revenue తోపాటు కలిసి వసూలు చేసుకొని అటువంటి ఏర్పాటు చేసినట్లయితే రైతులకు ఎంతో సహాయం చేసినట్లు అవుతుంది. అది కూడా ఆలోచించవలసిందిగా మంత్రివర్గాన్ని సవినయంగా మనవి చేసుకొంటున్నాను. తరువాత Tenancy Act

క్రింద ఉండే పని అంతా civil courts కు ఇవ్వాలన్నారు. అది మంచిది కాదు అది మన ఉద్దేశం కానేకాదు శాసనం చేసేటప్పుడే civil court లకు jurisdiction తీసివేయడమే కాకుండా సత్వరంగా ఈ కార్యక్రమాలు జరగాలని, రైతుకు tenant కు ఉండేటటువంటి సుహృద్భావ వాతావరణం చెడిపోకుండా ఉండాలని, వ్యవసాయోత్పత్తి దెబ్బతినకుండా ఉండాలనే భావంతో ఇటువంటి summary procedure ఒక దానిని land tenancy విధానంలో రూపొందించింది ఈ తహసిల్దారుకు అధికారం ఇవ్వడం జరిగింది. అందువేత civil court కు మార్చండి అని చెప్పడం మాత్రం న్యాయం కాదు, అది వాంఛనీయం కాదు కనుక ఆ విషయం కూడ దృష్టిలో పెట్టుకోవలసిందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి) : అధ్యక్షా ! మనకు ఉన్నటువంటి demands అన్నింటిపైకి revenue demand చాలా ముఖ్యమైనటువంటిది. ముఖ్యంగా Revenue department ద్వారానే మన ప్రభుత్వము యొక్క ప్రభావము ప్రజల మీద పడుతుంది అనేటటువంటి విషయం ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు చెప్పారు. ప్రతివారు చెప్పటంలో, తాలూకా ఆఫీసులో, జిల్లాకలెక్టరు ఆఫీసులో అనేకచోట్ల లంచాలు తీసుకొంటున్నారు. పనులు సక్రమంగా జరగడం లేదని చెప్పారు. కాని నిజంగా చూచినట్లయితే తాలూకా ఆఫీసులో ఒక గుమాస్తా చేసే పని ముగ్గురు చేస్తే కూడా తరగదు అనే విషయం మన సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను. మనము ఎప్పుడో British time లో ఉండేటటువంటి system నే అనుసరిస్తున్నాము. అది బాగుండ లేదు. పాత కారునే repair చేస్తూ ఉంటే అది ఎంత కాలము వస్తుంది. మనకు అనుకూలమైనటువంటి పద్ధతిలో తాలూకాఫీసు కానివ్వండి, కలెక్టరు ఆఫీసు కానివ్వండి, మార్చకపోయినట్లయితే అక్కడ పని చురుకుగా, సక్రమంగా జరగడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. తాలూకా ఆఫీసులో పని ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆ విధంగా పని ఎక్కువగా ఉన్నదని report చేయడానికి తాశీల్దార్లు జంకుతున్నారు. ఎందుకంటె ఆ విధంగా report చేస్తే అంతకు ముందు ఉన్న తాశీల్దార్లు అదే staff తోనే చేయగలిగినప్పుడు ఇతను మాత్రమే ఎందుకు staff చాలదని అంటున్నాడు. ఇతడు inefficient కాబట్టి ఈ విధంగా staff చాలదని అంటున్నాడు అని పై అధికారులు అంటారనే భయముతో ఉన్న వాస్తవాన్ని మరుగుపరచి పైవారికి తెలియకుండా చేస్తున్నారు. ఇప్పుడైనా వాస్తవాన్ని గురించి ముందు అక్కడ ఉన్నటువంటి staff ను ఎక్కువ చేయాలని రెవిన్యూ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. Revenue మంత్రిగారు బడ్జెటును ప్రవేశపెట్టిన సమయంలో 11.3 కోట్ల రూపాయల arrears ఉన్నాయని, అందులో రెండు మాసాలలో 5.39 కోట్లు collect అయిందని చెప్పి ఉన్నారు. ఇలా arrears ఉండడానికి కారణం ఏమిటని ఆలోచించి

నట్లయితే, జమాబంది జరిగినట్లయితే ఈ arrears ఉండడానికి అవకాశం లేదని చెప్ప వలసి యుంటుంది. ఇప్పుడు తాలూకాలలో జరుగుతున్నటువంటి జమాబందికి గ్రామాల నుంచి గ్రామాధికారులుగాని, గ్రామ నౌకర్లుగాని, రైతులుగాని తాలూకా head-quarters కు రావాలంటే చాలా ఇబ్బంది కలుగుతుంది. అంతేకాకుండా, జమాబంది ఫలానప్పుడు జరుగుతుందని గ్రామాలలో tom tom వేయడం గాని, పేపర్లు పంచి పెట్టడం గాని జరగడం లేదు. తరువాత మాకు ఈ విధంగా అన్యాయం జరిగిందని గ్రామాధికారులకు చెప్పుకొంటె ఇప్పుడేమి చేస్తాము, అయిపోయింది. జమాబందిలో చెప్పుకోవలసి యుండెను అని చెప్పుతారు. అందువల్ల ఈ తాలూకా headquarter లో జమాబంది జరిగే దానికి బదులుగా firkas లో పెట్టినట్లయితే intensive గా జమాబంది జరగడానికి అవకాశం ఉన్నది Land revenue arrears ఎక్కువగా ఉన్నట్లయితే జమాబంది ఆఫీసరు కూడా ఎవరైతే ఎక్కువ బాకి ఉన్నారో వారిని పిలిపించి వసూలు చేయడానికి కూడా అవకాశం ఉంటుంది. అందువల్ల ఈ జమాబందిని ఫిర్కాలలో ఏర్పాటు చేయడానికి ఆలోచించవలెనని మన రెవిన్యూ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. తరువాత శిస్తుల విషయం మనవి చేయదలచుకొన్నాను. ఈ సంవత్సరం వరదలు ఎక్కువగా వచ్చాయి. అందువల్ల పంటలు ఎక్కువగా నష్టపడిపోయినాయి. అంతే గాక ఈ సంవత్సరమే additional assessment కూడా వసూలు చేయవలసి వచ్చింది. అలాంటి పరిస్థితులలో మంత్రిగారు ఈ వరదల క్రింద చెప్పినటువంటి జిల్లాలలో మా గుంటూరు జిల్లా లేకపోవడం చాల విచారకరము. ఎందుకంటె మా గుంటూరు జిల్లాలో 4 లక్షల ఎకరాలు ఈ వరదల వల్ల నష్టం అయిపోయినాయని మన Local Administration మంత్రిగారు కూడా పత్రికలలో ప్రకటించారు. తరువాత బలరామరెడ్డిగారు కూడా అక్కడికి వచ్చి చూచారు. Revenue Board member, Sri M.T. Raju గారు కూడా చూచారు. దానియొక్క ఫలితంగానే అక్కడి భట్టిప్రోలు drain, రేపల్లె drain మురుగుకాలువలకు, ఒకదానికేమో 1 లక్ష 40 వేలు, ఇంకోదానికి 20 లక్షలు sanction చేసి పని కూడా ప్రారంభించారు. అందువలన అక్కడ పండిన పంట 10 percent మాత్రమేనని మనవి చేస్తున్నాను. ఇలాంటి పరిస్థితులలో ఈ సంవత్సరానికి రావలసినటువంటి Land revenue రెండు, మూడు సంవత్సరాలలో తీర్చుకొనేటట్లుగా orders ఇస్తే రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. తరువాత బంజర్ల వ్యవహారం చాలా శోచనీయంగా ఉన్నది. మన కాంగ్రెసు ప్రభుత్వంలో పేదవాళ్ళకు పొలాలు ఇస్తామని చెప్పారు. కాని ఈ బంజరు భూములను సాగులోకి తీసుకొని రావాలంటే ఎన్ని కష్ట నష్టాలు పడవలెనో మనందరికి తెలుసును. అంత కష్టపడి, ఆ భూములను సాగులోకి తీసుకువచ్చిన పిమ్మట వారిని ఆ భూముల నుంచి తొలగించి, వాటిని రాజకీయ బాధితులకు ఇచ్చారు. ఏదో వారు దేశ స్వాతంత్ర్యం కొరకు పోరాడాయ

కాబట్టి వారికి ఇవ్వడంలో ఎవరికి ఏమీ ఆక్షేపణ లేదు. అయితే ఆ భూమిని వారికి ఇచ్చినప్పుడు, వారు వంశపారంపర్యంగా తామే దానిని అనుభవించడానికి జనులు వాటిని అమ్ముకోవచ్చునని కూడా వారికి అధికారం ఇచ్చారు. అందువల్ల ఆ పొలాలన్నీ వారు అమ్ముకొన్నారు. వాటిని ఎవరు కొన్నారంటే భాగ్యవంతులే కొన్నారు ఆవిధంగా పేదవాళ్ళ నుంచి తీసిఇచ్చిన భూములు భాగ్యవంతులకే పోయినాయి. పేదవాళ్ళకు చాలా నష్టం కలిగింది. మిగిలిన పొలాలైనా వారికి దక్కుతాయని అనుకొంటే క్రిష్ణా బ్యారేజి క్రింద ఉన్నటువంటివి అన్నీ వేలము వేస్తామని అన్నారు. తరువాత ఇప్పుడు వేలము వేయడం లేదు. శివాయి జమాదార్లకే పట్టాలు ఇస్తామని చెప్పారు. చాల సంతోషము. రేపల్లి తాలూకాలో ఎక్కువ బంజరు భూమి ఉన్నది. ఆ భూమిని పేదవాళ్లు ఆక్రమించుకొని ఉన్నారు. అయితే వారు లంచాలు ఇవ్వలేదని వారికి డి. ఫారం వ్రాయడం లేదు. ఇప్పుడు మన రెవెన్యూ మినిష్టరుగారు పెట్టినటువంటి assignment conditions లో ఈ సంవత్సరం ఆక్రమించుకొన్నటువంటి వారిని evict చేయాలని చెప్పారు. అదివరకు ఎన్నో సంవత్సరాల నుంచి ఆ భూములు ఆక్రమణలో ఉన్నప్పటికీ లంచాలు ఇవ్వలేదనే కారణంచేత వారిపేర్లు డి.ఫారంలో వ్రాయకుండా ఈరోజు వారిని తొలగించడం చాలా అన్యాయం. అందువలన వారు అదివరకు ఆ భూములను ఆక్రమించుకొని వాటిని బాగుచేసుకొని సాగులోకి తీసుకువచ్చారా లేదా అనే విషయం చుట్టు ప్రక్కల ఉన్నటువంట రైతులను విచారించి, వాళ్లు అంతకు ముందు ఆక్రమించుకోలేదని తెలిస్తేనే వెళ్ళగొట్టాలి గాని లేకుంటేలేదని మనవి చేస్తున్నాను కాబట్టి ఈ సంవత్సరం వారిపేర్లు డి. ఫారంలో లేవన్నంత మాత్రాన వాళ్ళను వెళ్ళగొట్టినట్లయితే వారికి చాలా అన్యాయం జరుగుతుందనే విషయం రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. తరువాత పట్టాల విషయంలో ఇప్పుడు joint పట్టాలే ఎక్కువగా ఉన్నాయి. Single పట్టాలు లేని కారణంచేత రైతులకు తక్కావి loans ఇవ్వకపోవడం చాలా అన్యాయం. Single పట్టాలు ఉంటేనే మేము అప్పులు ఇస్తాము. Joint పట్టాల మీద ఇవ్వము అని చెప్పుతున్నారు. చాల మంది పేదవాళ్ళకు joint పట్టాలే ఉండడం మూలాన వారికి ఈ అప్పులు దొరకకుండా ఉన్నాయి. అందువలన వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి పేదవారికి joint పట్టాలో వారికి భూమి ఉన్నట్లయితే అవి joint పట్టాలు అయినప్పటికి వారికి ఈ తక్కావి అప్పులు ఇచ్చే విధంగా ఉత్తరువులు ఇవ్వాలని మనవి చేస్తూ అధ్యక్షుల వారు ఈ అవకాశం ఇచ్చినందుకు నా కృతజ్ఞతాభివందనములు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

ప్రకారం రైతులకు ఇవ్వబడే లోన్ మొత్తముకంటె అందుకు వారికయ్యే ఖర్చు ఎక్కువగా ఉందని మనవి చేస్తున్నాను. ఎద్దుల కొరకు ఇచ్చే షార్ట్ టరమ్ లోన్సుకు రైతులు పట్వారీ వద్దనుండి ఎంకంబరెన్స్ సర్టిఫికేట్స్ వగైరా తేవలసి ఉన్నది. ఎద్దులు కొనుక్కోటానికి రైతులకు 200 రు. లోన్ ఇస్తే — ఆ లోన్ సంపాదించటానికే వారికి సగం డబ్బు ఖర్చవుతున్నది. కోర్టులలో ఎవరైనా షావుకారు దావా వేస్తే అతడు రూపాయి రూపాయిన్నర కంటె ఎక్కువ వడ్డీ ఇస్తే చెల్లదని మేజస్ట్రేట్ ఆ దావా కొట్టేస్తూ ఉంటారు. కాని రైతులు ప్రభుత్వం నుండి తీసుకొనే మొత్తం లోన్‌లో సగం డబ్బు ముందే చెల్లించుకోవలసి వస్తున్నది. కాబట్టి యీ ప్రొసీజర్ మారాలి. రైతులకు చిన్న చిన్న అప్పులిచ్చే విషయంలో ఎంకంబరెన్స్ సర్టిఫికేట్ ఉండాలనేది తీసివేసి, తహశీల్ దార్ డిస్క్రెషన్‌మీద వారికి లోన్స్ ఇచ్చే పద్ధతి ప్రవేశ పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. షార్ట్ టరమ్ లోన్స్ క్రింద ఫర్టిలైజర్స్ కొరకు 50 రు. రైతులకు ఇవ్వటానికి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు ఎంకంబరెన్స్ సర్టిఫికెట్ అవసరం లేదు గాని, ఆ లోన్ కొరకు తక్కిన పైరవీలన్నీ చేయవలసి ఉంటుంది. ఈ పైరవీ వ్యవహారం ఇప్పుడు తప్పే పరిస్థితి లేదు. 50 రు. లు కాకుండా కనీసం 100 రు. వరకైనా యీ షార్ట్ టరమ్‌లోన్స్ ఇచ్చే పద్ధతి ప్రవేశ పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. లాండ్ ఎక్విజిషన్ విషయంలో ఆర్. డి. ఓ.లే చాలా అవస్థలు పడుతున్నారు. హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వటానికి గాని, ఎప్రోచ్ డు రోడ్సు వేయటానికి గాని. లాండ్ ఎక్వయిర్ చేయాలంటే, అందుకు చాలా ప్రొసీజర్ ఉన్నది, మీరు ప్రయత్నం చేసి ఆ పద్ధతి మార్పించటానికి ఎందుకు కృషి చేయకూడదు ? అని ఆర్.డి.ఓ. గారే మమ్మల్ని అడుగుతున్నారు. ఆ ప్రొసీజర్ ఎంతలావు ఉన్నది ఎంత పొడవు ఉన్నది ? ఆ ప్రొసీజర్ కు ఆర్.డి.ఓ.యే భయపడుతుంటే యీ లాండ్ ఎక్విజిషన్ కార్యక్రమం ఎలా సాగుతుంది ? మనం కోట్ల రూపాయలు ప్లానింగ్ కు ఖర్చు పెడుతున్నాము. ఐదు మైళ్లు, ఆరు మైళ్ళు రోడ్ వేయగానే మధ్య ఏ రైతు పొలమో వచ్చి, ఆ రైతు మనసబు కోర్టులో పిటిషన్ పడేస్తే — ఆ రోడ్స్ అక్కడితో ఆగిపోతున్నవి. ఆ లాండ్ ఎక్వయిర్ కాకుండా ఆ రోడ్స్ ఏళ్ళతరబడి అట్లాగే పడి ఉంటున్న పరిస్థితి ఉన్నది. కాబట్టి లాండ్ ఎక్వయిర్ చేయటానికి ఉన్న ప్రొసీజర్ సులభసాధ్యం చేయటానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను ఈ సంవత్సరం పంటలు బాగా పండాయని మంత్రిగారు సెలవిచ్చారు. డిశంబరువరకు పడిన అధిక వర్షాలవల్ల బాగా దెబ్బ తిన్నది. మంత్రిగారు మహబూబ్‌నగర్ జిల్లా పర్యటించినపుడు అక్కడపంట పాడైపోయిన పరిస్థితిచూచి చాలా బాధపడ్డారు. నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ తాలూకాలలో పశుగ్రాసంకూడలేక రైతులు బాధ పడవలసి వచ్చింది. కొండకు పోయి, 3 రు. లు పెట్టి కొంత గడ్డి తెచ్చి పశువులను మేప వలసిన దుస్థితి ఏర్పడింది. ఫిబ్రియల్ నుంచి పశువులకు గాని, మానవులకు గాని నీళ్ళ

కోరికే పరిస్థితి లేదు. ఇటువంటి దుస్థితి ఉన్నప్పటికీ, మహబూబ్‌నగర్ జిల్లాకు కేటాయించిన రక్షణనిధి కంటెకూడ ఎక్కువగా అక్కడి ప్రజలు రక్షణనిధికి ఇచ్చారు. కొల్లాపూర్ తాలూకా మిగతా తాలూకాలకంటె హెచ్చుగా రక్షణనిధి చెల్లించిన సంగతి మంత్రిగారికి కూడ తెలుసు. అగ్ని ప్రమాదాలు ఏర్పడి కొంపలు తగలబడినప్పుడు, ఒక్కొక్క యింటికి 30 రు. ఇస్తూండేవారు. ఇప్పుడు 50 రు. ల వరకు పెంచామని సెలవిచ్చారు. 30 ఇచ్చినా, 50 ఇచ్చినా, ఆ డబ్బు సకాలంలో ఆ బాధితులకు అందటం లేదని మనవి చేస్తున్నాను. ఆ విషయం తెలియగానే వెంటనే వారికి సహాయం చేయాలని రెవిన్యూ మంత్రిగారు కలెక్టర్‌కు తహశీల్‌దార్లకు ఆర్డర్ ఇచ్చారు. మాజీ రెవిన్యూ మంత్రి కె. వి. రంగారెడ్డిగారు అగ్ని ప్రమాదం జరిగినట్లు సమాచారం అందజేసిన మూడు రోజులలోగా ఆ డబ్బు సహాయం చేయాలని సర్క్యులర్స్ జారీ చేశారు. కాని దురదృష్టవశాత్తు అవి అమలు మాత్రం జరగకుండా ఉన్నవి. మంత్రుల నుండి స్ట్రిక్ట్ ఆర్డర్స్ పోయినపుడు క్రింది ఉద్యోగస్థులు అలక్ష్యం చేసి, రైతులకు ప్రభుత్వము మీద ఒక విధమైనవిసుగు జనింపజేసే విధానాన్ని తొలగించటానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు ఆంధ్రప్రాంతంలో 190 తెలంగాణా ప్రాంతాలలో 43 మాత్రమే ఉన్నవని చెప్పారు. తెలంగాణాలో చాలా తక్కువ ఉండటం వల్ల రైతులు బాధపడవలసి వస్తోంది. ఎంతో దూరం నుండి రైతులు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చి ముడుపులు చెల్లించుకొంటేగాని పనులు జరగని సంగతి ప్రభుత్వదృష్టికి రానటువంటి విషయం కాదు. అవి ఆంధ్ర, తెలంగాణాలలో 2:1 లో లేకపోగా, వాటి మధ్య తేడా ఐదింతలు ఉన్నది. కాబట్టి ఇప్పుడున్న వాటికి రెట్టింపు అయినా యీ సంవత్సరం తెలంగాణాలో సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులను నెలకొల్పాలి. అందుకు యీ సంవత్సరం బడ్జెట్‌లో డబ్బు కేటాయించాలి. ఎవరైనా బీదవారు ఖుష్కి తరి చేసుకొంటేనో, వాగులు చెరువుల నీరు ఉపయోగించుకొంటేనో 10 రు. నీటి తీరువా అక్కడ ఉంటే, దానికి పది రెట్లు 100 రు. లు తావాన్లు విధిస్తున్నారు. రైతులు ఆ తావాన్లు పంట నుండి తీర్చుకోలేక, ఎడ్లు అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అన్ని విషయాలలో ప్రభుత్వానికి తోడుగా ఉంటున్న పేద రైతు మీద ప్రభుత్వం కనికరం చూపవలెనని ప్రార్థిస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి): అధ్యక్షా! లాండ్ రెవిన్యూ ఎడిషనల్ ఎసెస్‌మెంట్ చట్టం ప్రభుత్వం ఆచరణలోకి తీసుకువచ్చింది. ఇందులో ఎన్నో సాధక బాధకాలు ఉన్నవి. దానిని అమలు జరపటంలో ఉన్న సాధకబాధకాలు పరిష్కరించటానికి రాష్ట్రలెవల్‌లో ఒక కమిటీ వేస్తామన్నారు. జిల్లా లెవెల్‌లో కూడ ఒక కమిటీ వేయవలసిన అవసరము ఉన్నది. ఈ సాధక బాధకాలు రైతులకు వ్యక్తిగతమైనవి ఉంటాయి. ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క రకమైన సాధక బాధకాలు

ఉన్నవి. ఉదాహరణకు రికార్డులలో ఒక చెరువు క్రింద రిజిష్టర్డ్ ఆయకట్టు 50 ఎకరాల పైన ఉంటే, అందులో వాస్తవంగా సాగవుతున్న భూమి చాల తక్కువ ఉంటుంది. ఎందుకంటే ఆ చెరువు చాలవరకు పూడిపోయి ఉంటుంది, అది రిపేర్ చేయని పరిస్థితి ఉంటుంది. అటువంటి పరిస్థితిలో వాటిని పరిశీలించటానికి జిల్లా లెవెల్‌లో వ్యక్తిగతంగా ఉన్న సమస్యలు తీసుకోవలసిన అవసరం ఉంది, కాబట్టి జిల్లా లెవెల్‌లో కూడ ఇటువంటి కమిటీలు వేయాలని మనవి చేస్తున్నాను. రైతులకు పట్టాదార్ల పాస్ బుక్ ఇవ్వాలని 2-7-61 న ప్రభుత్వం వారు ఉత్తరువు జారీ చేసినప్పటికీ యీ దినం వరకు అది అమలు జరగనందుకు విచారపడవలసి ఉన్నది. జిల్లా కలెక్టర్‌కు ఇటువంటి పుస్తకాలు అచ్చు వేయటానికి అధికారం ఇచ్చామని మంత్రిగారు తెలియజేశారు. కాని ఇంతవరకు ఏ జిల్లా కలెక్టర్ కూడ అచ్చు వేయించలేదని నేను అనుకొంటున్నాను. చిత్తూరు జిల్లా కలెక్టర్ ఇంకా అచ్చు వేయించలేదని తెలుస్తున్నది.

పట్టాదారులకు pass books అచ్చు వేయించకుండా ఉన్నందున ఇప్పుడు ఎంత అధికంగా పన్ను పడుతోందో రైతులకు తెలియడం చాల కష్టమై పోతున్నది. ఆ పాస్ పుస్తకంలో ఎంత పన్ను పడుతూ ఉండేది వ్రాసి అతనికి యిస్తే అతను సంతోషంగానో, లేకుంటే కష్టపడో కట్టేదానికి ముందుకు వస్తాడు. లేకపోతే 20 రూపాయలు కట్టవలసిన సందర్భంలో ఎంత హెచ్చుగా పడిందో అతనికి తెలియనందున 30 రూపాయలు రెడ్లు కరణాలు వసూలు చేసినప్పటికీ కూడ అంతు లేకుండా పోతోంది. వెంటనే pass books అచ్చు వేయించి వాటిని సరఫరా చేయించ వలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని మనవి చేస్తున్నాను. రెండు సంవత్సరాల నుంచి ఈ ఉత్తరువులు జారీ అయినప్పటి నుంచి ఈ పుస్తకాలను అచ్చు వేయించ లేదంటే అధికారులు ఏ వైఖరిని అవలంభిస్తున్నారో దీని వల్ల మనకు బోధ పడుతుంది. Seasonal conditions రాయలసీమలో చాల adverse గా ఉన్నాయని గత సంవత్సరం ముఖ్యంగా చిత్తూరు, అనంతపురం జిల్లాలలో చాల ఘోరంగా ఉన్నాయని మన కందరకు తెలుసు. మంత్రిగారు తమ report లో ఆ విషయాన్ని కూడ ప్రస్తావించారు. చిత్తూరు జిల్లాకు కొన్ని వేల రూపాయలు relief works క్రింద sanction చేసినట్లు కూడ తెలియజేశారు. మదనపల్లి, వాయల్పాడు, పుంగనూరు తాలూకాలలో వానలు సకాలంలో పడలేదు. విత్తనాలు వేసేటప్పుడు పడలేదు. పంట కోతకు వచ్చే సందర్భంలో పెద్దగా వానలు వచ్చాయి. దాని ఫలితంగా సజ్జ, రాగి కంకుల లోనే మొలకలెత్తి పోయినాయి. వేరుసెనగ నీళ్ళతో నిండి పోయింది. బుడ్డలంతా నీటి బుడ్డలై పోయినాయి. గింజలు పెరగడలేదు. అందువల్ల రైతులకు చాల నష్టం కలిగిందని గుర్తించాలనే

కంగా వానలు పడిన దాని వల్ల తరి పంటలు లాభ పడలేదు. మెట్ట పంటలు నష్ట పట్టాయి. రాయలసీమలో రైతుల యొక్క ఆదాయం దెబ్బ తిన్నది. ఈ పరిస్థితుల లో వారి దగ్గర తక్కావి అప్పులను, land revenue అప్పులను జప్తులతో వసూలు చేయాలనే వైఖరిని రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో జిల్లా కలెక్టరు తీసు కుంటూ ఉంటే యిది చాల ఘోరంగా పరిణమిస్తుందని మనవి చేస్తున్నాను. కనీసం చిత్తూరు, అనంతపురం జిల్లాలో అప్పులను ఈ సంవత్సరానికి వాయిదా వేయాలని ప్రభు త్వానికి, రెవెన్యూ మంత్రిగారికి మనవి చేస్తున్నాను. రాయలసీమలోని కొన్ని తాలూ కాలలో కరువు నివారణ కొరకై pilot project scheme పెడుతున్నామని యిది వరకు మంత్రులు ప్రకటన చేశారు. ఆ ప్రకటన వచ్చి 2 సంవత్సరాలు అయింది. ఇంత వరకు అది అమలు జరుపబడలేదు అంటే చాల విచారకరంగా ఉన్నది. కేంద్రా నికి, రాష్ట్రానికి మధ్య 2 సంవత్సరాల నుంచి ఈ సమస్య తిరుగుతూ, నలుగుతూ. మూలు గుతూ ఉన్నదని భావించ వలసిన అవసరం ఉన్నది. దీనిని వెంటనే పరిష్కారం చేసే దాని కొరకై ఏదో రీతిగా తగు సహాయాన్ని తీసుకువచ్చి ప్రజలను ఆదుకొనేందుకు ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. మదనపల్లి తాలూకాలో మంత్రులు tour చేసినప్పుడు రోడ్డు ప్రక్కన ఉన్న కొండలు గుట్టలు చూస్తూ ఉంటే అర్థమవుతుంది. ఈ తాలూకాలలో ప్రాజెక్టులు లేవు. నదులు లేవు కనుక ప్రాజెక్టులు కట్టలేదు. ఉన్న ఒక్క బాహుదా నదికి ప్రాజెక్టు కట్టాలంటే ఎన్నో ఆటంకాలు వచ్చాయి. గ్రామాలలో ప్రజలంతా భూమిపైనే ఆధారపడి జీవించాలి. కొండలు, గుట్టలు దున్ని సేద్యం చేసి జీవిస్తున్నారంటే ఎంత ఘోరంగా జీవించే దాని కొరకై వారు పోరాటం చేస్తున్నారో అర్థం చేసుకోండి అని మనవి చేస్తున్నాను. తోపు పోరంబోకులు. ఏటి పోరంబోకులు, objection లేనటువంటి వాటిని సాగుచేస్తూ ఉంటే వాటిపైన రెవెన్యూ అధికారులు అధికంగా పెనాల్టీలు వేస్తున్నారు, వీటిని తగ్గించమని. యిక్కడ ఉన్నటువంటి పెనాల్టీల యొక్క అప్పులను పేరుకొని ఉంటే వాటిని రద్దు చేయించాలని, వచ్చే సంవత్సరం కూడ వాటిని పడనీయకుండా చేయాలని మనవి చేస్తున్నాను. అధికోత్పత్తి చేయాలనే దృష్టితో చెప్పడం లేదు. ప్రజలు జీవించేదానికి అవసరమైన పరిస్థితులు కల్పించండి అనే వైఖరితో నేను చెపుతున్నాను. బంజరు భూములు పట్టాలకు యిచ్చే విషయంలో ఒక సంవత్సరానికి permission యిస్తాము అంటున్నారు. అటువంటి permission యివ్వాలంటే చాల కష్టమైన పని. Sketches కావాలి. కరణాలంటే పని చేయాలి. వారికి ఎంత లంచాలు యివ్వాలి. ఇటువంటి కష్టాలతో కూడుకొని ఉన్నది కాబట్టి 4 సంవత్సరాలు lease యిస్తే ఆ 4 సంవత్సరాలు అతను చేసుకోవచ్చు. అందులో ఒక condition పెట్టవచ్చు. ఎప్పుడు అవసరం అయితే అప్పుడు తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందని .షరతు పెడితే చాల బాగుంటుంది. ప్రతి సంవత్సరం కష్ట పడవలసిన పని ఉండదు అందుచేత ఆ విధంగా చేయాలని మనవి చేస్తున్నాను. కాళహస్తి తాలూకాలో కొండూరు అనే గ్రామం ఉన్నదని అంటారు

తెలుసు. ఆ గ్రామంలో హరిజనులు 60 ఎకరాల భూమిని సేద్యం చేసుకుంటున్నారు. ఆ భూమిని ప్రభుత్వం వారు, జిల్లా కలెక్టరు, క్రింది అధికారులు 4 సంవత్సరములు lease పట్టా యిస్తే, ఆ పట్టాను అనుసరించి వారు సేద్యం చేసుకుంటున్నారు. 1962 వ సంవత్సరం డిసెంబరు నెలలో R. D. O. తక్కువ రెవెన్యూ అధికారులు, Circle Inspector of Police అందరువెళ్ళి ఆ పంటనంతా జప్తుచేయించి కూలీలను తీసుకు వచ్చి పంట కోయించి 400 బస్తాల ధాన్యం రావలసి ఉంటే 150 బస్తాలు మాత్రమే జమకట్టి, అది కూడ తక్కువ వెలకు వేలంవేసి ఆ విధంగా ఎంతో నష్టాన్ని కలుగజే శారని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. హరిజనులు సాగుచేస్తున్న ఈ భూమి విషయంలో సానుభూతితో కొంత వరకు సహాయ పడవలెనని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వి. రమణారెడ్డి (దర్సి) : అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టిన demand ను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ మధ్య వేసిన additional tax మెట్ట తాలూకాలో ఉండే వాళ్ళకు చాల ప్రమాదకరమైనదిగా తటస్థించింది. ఇంత పెద్దగా శిస్తులు పెంచుతున్నా మెట్ట తాలుకాలకు ఎలాటి సౌకర్యం కలిగించడం లేదు. విద్యుచ్ఛక్తి విషయంలో నేమి, నీటి పారుదల విషయంలో నేమి యితర సౌకర్యాలేమి. అటు సమితులుగాని, యిటు రెవెన్యూ వారు తలపెట్టి చేసే పనులు గాని ఏమీ కనబడనందున వారియొక్క స్థితి మహా అధ్వాన్నంగా ఉంది, వారు పండించిన పంటలో శిస్తునే చెల్లించే స్థితిలో లేనటువంటి దౌర్భాగ్యం దాపురించింది. ఎక్కువగా పండించి దేశాన్ని సంరక్షించ వలసిందని, స్వయం సమృద్ధిగా మనకు పండేటటువంటి పంటలతోనే యితరత్రా తెచ్చుకోకుండా సరిపోయేటట్లు ఉండాలని మనం అందరం చెప్పుకుంటున్నాము. ఇట్లాంటి స్థితిలో దేశానికి యింత అన్నం పెట్టేవాడు రైతు అని అనుకున్నప్పుడు, వాళ్ళకు కావలసిన కనీస అవసరాలు, పన్నులు వేసే దానికి తోడుగా ఏఏ ప్రాంతాలలో మరీ హీనస్థితిలో ఉన్నవో అవి ప్రభుత్వం గుర్తించి చేయవలసిన పనులు పూర్తిగా చేయుట కనబడుటలేదు. ఇక రెవెన్యూ డిపార్టుమెంటు యొక్క జిల్లా administration గురించి రెవెన్యూ డివిజనల్ ఆఫీసు, కలెక్టరాఫీసు విషయం అట్లా ఉంచండి తాలూకా ఆఫీసు వరకు ఆలోచించినట్లయితే మిత్రులందరు చెప్పారు. లంచగొండితనం విపరీతమైపోయి సామాన్యుడికి information రావడంలేదని చెప్పుతున్నారు. సామాన్యుడు కాదు. బ్రహ్మాండంగా లక్ష మంది ఓటర్ల చేత ఎన్నుకోబడిన M.L.A. పోయి చేసుకురాలేనటువంటి పనిని ఎందుకు పనికిమాలిన వాళ్ళు 10 రూపాయలు యిచ్చి చేసుకొనివచ్చి M.L.A. ను ఎగతాళిచేసే స్థితికూడ ఏర్పడ్డదని చెప్పడం అతిశయోక్తి కాదని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో రిజిస్ట్రేషన్, డిపార్టుమెంటు మరీ అంధ్వేషేసిన చేయి. ఏ రిజిస్ట్రాఫీసుకు పోయినప్పటికి document register చేసినప్పుడు ప్రభుత్వానికి ఎంత యిస్తారో అంత యివ్వనిదే రిజిస్ట్రేషన్

కావడానికే లేదు. అలాంటి పరిస్థితి ఉన్నది. ఎంతోమంది ఈ సభావేదిక మీద లంచాలు తీసుకొంటున్నారని చెప్పినప్పుడు ప్రభుత్వం specific cases తీసుకు వచ్చినట్లయితే మేము విచారిస్తాము అని జవాబు చెప్పుతున్నది. అది అన్యాయమైన పని. లంచం ఇచ్చే వాడిని శిక్షిస్తాము. పుచ్చుకొనే వాడిని శిక్షిస్తాము అంటున్నారు. మధ్యలో ఉండేవాడు దీనిని తీసుకువచ్చి చెప్పడం అనేది సామాన్యమైన విషయం కాదు. ప్రభుత్వమే యిటు వంటి వానిని అరికట్టడానికి మార్గం కనిపెట్టి C.I.D. ని వేసో లేక యింకోవిధంగానో యింత ప్రజా ఆందోళన కనబడుతున్నటువంటి విషయాలలో చర్య తీసుకొని అటు వంటిది లేకుండా చేసి ఈ డిపార్టుమెంటులు చక్కగా పని చేస్తున్నాయనే మాట తీసుకు రావలసిందిగా రెవెన్యూ మినిస్టర్ గారిని సవినయంగా ప్రార్థిస్తున్నాను.

పట్టాదార్లకు వారి భూములకు సంబంధించిన వివరాలు తెలిపే Pass books యిస్తామని చెప్పారు. ఆ లేని కారణం వలన వారుచాలా యిబ్బంది పడుతున్నారు. వెంటనే యీ విషయంలో తగుచర్యలు తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నారు.

గ్రామాధికారుల గూర్చి సమగ్రంగా మిత్రుడు రాఘవులుగారు చెప్పారు. వీరిపై ఎన్నో పనులు పెట్టారు. Part time servantగా వారిని treat చేస్తున్నప్పటికి, రోజంతా పనిచేసినా తీరని పరిస్థితి యినాడున్నది. అత్యవసర పరిస్థితి వుంది కాబట్టి యీ విషయం యిప్పుడు ఆలోచించడానికి వీలులేదన్నట్లుగా మంత్రిగారు చెప్పారు. అత్యవసరపరిస్థితి అంటే యివాళ వచ్చింది. యింతకుముందు యీ విషయమై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? ఉన్నితన్ కమిటీ నియమించారు. ఇప్పటికీ వారు, యీ విషయం ఆలోచించకపోవడం శోచనీయంవల్ల డబ్బు హరిస్తున్నారు అన్నారు. అది కొంతవరకు సత్యమే. కాని వారేమి చేస్తారింక? ఊపిరి తిరగని పరిస్థితిలో వారిని పెట్టేశారు. జీవనోపాధి జరగక వారు ఆలోచిస్తే చేస్తువుండవచ్చు. కనుక గ్రామాధి కారుల సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా కోరుతూ, యీ అవకాశం యిచ్చి నందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ యింతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. గంగిశెట్టి (అల్లవరం): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన రెవిన్యూ డిమాండును బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను. పన్నుల భారంతోను, భూములపై పట్టాలులేక రైతులు బాధపడుతున్నారు. ప్రభుత్వం యీ విషయాలను సీరియస్‌గా ఆలోచించ వలసివుంది. మా తూర్పుగోదావరి జిల్లాలోని సెంట్రల్ డెల్టా ఎక్కువగా లంకభూము లున్న ప్రాంతం. అక్కడి మూడు తాలూకాలలోను 4,200 ఆ పెక్సు సొసైటీలు వుంటున్నవి. ఈ సొసైటీలకు లంకభూములు యివ్వడం, వారు సేద్యం చేసుకుంటూ ప్రభుత్వానికి సక్రమంగా శిస్తులు చెల్లించడం జరుగుతూవుండేది. ఈ సొసైటీలు సేద

వారితో కూడినవి. రెండు సంవత్సరాలకు పూర్వం 'ఆల్ కాస్ట్స్ సొసైటీ' అని మరొక సంస్థ ధనికులతో ఏర్పాటు కావడం జరిగింది. తమ డబ్బుతోను, పలుకుబడిని వారు వుపయోగించి యీ లంక భూములన్నీ వారే సంపాదించి, యీ అపెక్సు సొసైటీలకు అనేక కష్టాలు కలిపిస్తున్నట్లు మా దృష్టికి వస్తున్నది. ప్రభుత్వం యీ నిరుపేదల కష్టాలను గమనించి సానుభూతితో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ అపెక్సు సొసైటీలకు అవసరం లేదని తెలినప్పుడే యితర సొసైటీలకు ఏవి కావలసినా యిచ్చే పద్ధతిని అమలు జరపవలసినదిగా కోరుతున్నాను. మంత్రిగారు తమ noteలో విశాఖపట్నం, పశ్చిమ గోదావరి జిల్లాలలో అతివృష్టివలన పంటలు పాడైనట్లు మంత్రిగారు తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లాలోకూడా పంటలు పోయినవి. రక్షణనిధి వసూళ్లలో తూర్పు గోదావరి జిల్లా మొదట వుండడంవలన బహుశా ప్రభుత్వం అక్కడ నష్టమేమీ జరగలేదని అనుకున్నదేమో తెలియదు. వరదలు వచ్చినవి మా జిల్లాకు గానికి సంబంధించిన చట్టంక్రింద నాలుగువేల రూపాయలు యిచ్చినట్లుగా తెలియజేశారు. అందుకు నా సంతోషాన్ని ప్రకటిస్తున్నాను. గ్రామాధికారులగూర్చి చాలామంది సభ్యులు చెప్పారు. వారుచేసే పనికి తగిన విధంగా వారి వేతనాలు ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. సానుభూతితో యీ విషయం యోచించి వారికితగు వేతనాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

అమలాపురం తాలూకాలో కొన్నివేల ఎకరాల బంజరు భూమి వున్నది. యుద్ధం నుండి తిరిగివచ్చిన సైనికులకు యీ బంజరు భూమిని యివ్వవలయునని ప్రభుత్వం చెబుతున్నది. దానినెవరూ కాదనరు. ఈలోపల ఆయా సొసైటీలకు ఆ భూములను ఏక్‌సాల్ కౌలుకుయిచ్చినట్లయితే బాగుంటుంది. వారురాంగానే వెంటనేసొసైటీలనుండి తీసుకుని వారికి యివ్వవచ్చును. ఈలోపల భూమిని సొసైటీలు సాగుకూ లాయికీగా చేయడానికి వీలవుతుంది. తర్వారా మనమాశించే అధికోత్పత్తికూడా సాధ్యమవుతుందని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్‌స్పీకర్ : తిరిగి రేపు ఉదయం 8–30 గం.లకు సమావేశ మవుదాము.

1-30 P.M. (The House then adjourned till Half-past Eight of the Clock on Wednesday, the 6th March 1963).